

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

శుక్రవారం | 6 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 224
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


**అనుగ్రహం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ అష్టమి రా.12.44, పుబ్బ తె.3.52 వర్జ్యం ఉ.11.02 నుంచి 12.43 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.55 వరకు తిరిగి రా.10.51 నుంచి 11.35 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- రేపు రేపో రేటుపై ప్రకటన చేయనున్న రిజర్వ్ బ్యాంకు
- సెన్సెక్స్ 443 పాయింట్లు ప్లస్.. నిఫ్టీ కూడా లాభాల్లోనే
- పెట్టుబడిదారుల్లో రెపో రేటు తగ్గింపుపై ఆశలు.. సూచీల పరుగులు

## కొలంబియా యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేస్తా


6 లో

- ఇప్పటికే హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ ప్రభుత్వం కొరడా
- యూదులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ మరో వర్సిటీకి వార్నింగ్

# మొక్కలు నాటిన ప్రధాని మోడీ



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ గురువారం తన నివాసంలో సిందూర మొక్కను నాటారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మహిళా శౌర్యం, ప్రేరణకు బలమైన చిహ్నంగా సిందూర మొక్క నిలుస్తుందని మోడీ పేర్కొన్నారు.

- ఏక్ పేడ్ మా కే నామ్ చొరవను బలోపేతం చేస్తాం
- ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ కింద అడవులను పెంచాలని సంకల్పించాం
- భగవాన్ మహవీర్ వనస్థలి పార్క్‌లో మొక్క నాటిన ప్రధాని
- మహిళా శౌర్యం, ప్రేరణకు బలమైన చిహ్నాంగా సిందూర మొక్క



6 లో

# రష్యాకే మా మద్దతు

- ఎలాంటి షరతులుండవన్న ఉత్తర కొరియా అధినేత కిమ్
- రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు భేటీ
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై తమ వైఖరి సుస్పష్టమని ప్రకటన


6 లో

ఉక్రెయిన్తో యుద్ధం నేపథ్యంలో ఉత్తరకొరియా నుంచి రష్యాకు తిరుగులేని మద్దతు అందింది. బుధవారం పాంగ్యాంగ్లో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తో రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు భేటీ అయ్యారు. ఈసందర్భంగా కీవ్తో యుద్ధానికి రష్యా కు తాము భేషరతుగా మద్దతిస్తున్నట్లు కిమ్ వ్యాఖ్యానించారు.

## ఈనెల చివరన
# స్థానిక సంస్థల ఎన్నికలు

- స్థానిక సంస్థల ఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన తెలంగాణ సర్కార్
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- మహిళా సంఘాల బీమా నిధులు విడుదల చేయాలని నిర్ణయం
- విద్యుత్ శాఖలో 300 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్
- ములుగులో పామ్ ఆయిల్ పరిశ్రమకు 12 ఎకరాల భూమి కేటాయింపు
- ఎర్త్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు


3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## త్వరలోనే బాలికా
# రక్షక టీం
### మంత్రి సీతక్క



3 లో

మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని మంత్రి సీతక్క చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు.

# పిల్లలను ప్రోత్సహించాలి


వివరాలు-2లో

- ప్రభుత్వం రూపొందించినా ప్రజల సహకారం కావాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్న తమ పిల్లలను ప్రాథమిక ,ఉన్నత, సాంకేతిక విద్యా అందుకునే విధంగా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ లో దేశంలోనే నెంబర్ వన్ ఉండే విధంగా ప్రభుత్వం చేస్తున్న చర్యలకు తల్లిదండ్రులు సహకరించాలి.

# గ్రామ గ్రామాన విత్తన పంపిణీ
### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమం విజవంతంగా ముగిసిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.


వివరాలు-3లో

## పర్యావరణాన్ని
# పరిరక్షిద్దాం

- భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం
- ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం
- పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ

ఎర్యావరణాన్ని పరిరక్షిచుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.


3 లో

## అంతా ఇంతే!




ఆపరేషన్ కగార్ మొక్కను ఎప్పుడు నాటుతారు సార్

## దేశవ్యాప్త కులగణనకు అంత
# టైం ఎందుకు?

- 2027 కాదు, 2025లో ప్రారంభించి 2026లోనే కులగనన పూర్తి చేయాలి
- దేశవ్యాప్త కులగణన కోసం కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలి
- సమగ్ర కులగణన కోసం రెండో వారంలో హైదరాబాదులో మేధావుల సమావేశం నిర్వహిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు వెల్లడి


3 లో

## పహల్గాం దోషులను ఇంకా పట్టుకోలేదు



- నేడు కశ్మీర్‌కు వెళ్లనున్న ప్రధాని నరేంద్ర మోడీ
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్నారని జైరామ్ రమేశ్ వ్యాఖ్య
- 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టిన కాంగ్రెస్ సీనియర్ నేత

వివరాలు-6లో

# చెట్టు తల్లి లాంటిది

- ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఉదయం 10:00 గంటలకు జంతర్ మంతర్-1 లోని లాన్లో ఒక మొక్కను నాటారు.


3 లో

## తెలంగాణలో హ్యుందాయ్ భారీ పెట్టుబడి

- రాష్ట్రంలో 675 ఎకరాల్లో రూ.8,528 కోట్లతో ప్రాజెక్టు
- సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు
- ఈ నెలలోనే రాష్ట్రానికి కంపెనీ ప్రతినిధుల రాక

## మావోలకు మరో
# ఎదురుదెబ్బ



- ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి
- మృతులలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం

వివరాలు-6లో



# కేసీఆర్ పిలుపు కోసం కవిత ఎదురుచూపులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన కుమార్తె కవితపై సీరియస్గా ఉన్నారు. ఆమె లేఖ లీక్ వ్యవహారం జరిగి పది రోజులు దాటినా కేసీఆర్ ఇంత వరకు కవితను పిలిచి మాట్లాడలేదు. మరోవైపు కవిత కార్యక్రమాలకు బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్ దూరంగా ఉన్నారు. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్పై బీఆర్ఎస్లో ఉత్కంఠ కొనసాగుతోంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపు కోసం కవిత ఎదురుచూస్తున్నారు. ఆమె లేఖ లీక్ వ్యవహారం జరిగి పది రోజులు దాటినా కేసీఆర్ ఇంతవరకు కవితను పిలిచి మాట్లాడలేదు సమయం కూడా ఇవ్వలేదు. పార్టీలో అంతర్గత అంశాలు, కేటీఆర్పై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో తండ్రి కేసీఆర్ కుమార్తెపై సీరియస్గా ఉన్నారు. మరోవైపు కవిత కార్యక్రమాలకు బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్ దూరంగా ఉన్నారు. జాగృతి ఆధ్వర్యంలోనే కవిత తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కేసీఆరే తన నాయకుడు అంటున్నప్పటికీ బీఆర్ఎస్ కార్యకర్తలు దూరంగా ఉంటున్నారు. కవిత లేఖ వ్యవహారం తర్వాత బీఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో పడింది. మరోవైపు మే 26న లండన్.. అటు నుంచి అమెరికా వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూకేలో పర్యటించి.. అమెరికా డల్లాస్లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొన్నారు. మరో నాలుగు రోజుల పాటు అమెరికాలోనే ఉండనున్నారు. ఈనెల 10న అమెరికా నుంచి కేటీఆర్ హైదరాబాద్ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేసీఆర్ 11న కాళేశ్వరం కమిషన్ విచారణకు వెళ్లనున్నారు. దీంతో 10న హైదరాబాద్కు వచ్చేలా కేటీఆర్ ప్రణాళికలు చేసుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్లో హాట్ టాపిక్గా కవిత ఎపిసోడ్ కొనసాగుతోంది.

కేటీఆర్ అమెరికాలో ఉండగా.. అన్నపై కవిత తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కవిత చేసిన కామెంట్స్పై కేటీఆర్ స్పందిస్తారా.. లేదా అనే దానిపై బీఆర్ఎస్లో చర్చ జరుగుతోంది. కవిత తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి ప్రస్తుతానికి తెలంగాణ జాగృతి ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయంతోనే ఉన్నారని సమాచారం. తండ్రి నుంచి పిలుపు వచ్చినా, రాకున్నా.. తన పని తాను జాగృతి ద్వారా చేసుకుపోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తన కార్యక్రమాల్లో జాగృతి జెండాలు, బ్యానర్లు తప్ప.. బీఆర్ఎస్కు సంబంధించినవి ఎక్కడా లేకుండా చూసుకుంటున్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం

● ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం

● పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యావరణాన్ని పరిరక్షిచుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు. మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబి బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పిసిబి ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఉద్దేశించి విద్యార్థులు పలు అవగాహన సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతం చేయడం, అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. ఈ రోజు మన రాష్ట్రం, దేశమే కాకుండా యావత్ ప్రపంచమంతా ప్లాస్టిక్ సమస్యను పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నదన్నారు. అందుచేత, ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలన వైపు మనమంతా దృష్టిసారించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్లాస్టిక్ అనేది సులభంగా కుళ్ళిపోయే పదార్థం కాదని మన అందరికీ తెలిసిందే అని... అది వందల, వేల సంవత్సరాల పాటు మన మట్టి, నదులు, సముద్రాలలో ఉండిపోతూ తీవ్ర నష్టం చేస్తున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. భూమి మీద ఉన్న వనరుల్లోకి విష పదార్థాలను విడుదల చేస్తూ సమస్త జీవరాశులకు పెను ముప్పుగా మారుతోందని వాపోయారు. 1960, 1970ల నుంచి సముద్రాల్లోకి ప్లాస్టిక్ పెద్ద ఎత్తున పేరుకుపోతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నీటిలో జీవ వైవిధ్యానికి, ఆహార భద్రతకు ఈ ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతున్నదన్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 12.65 కోట్ల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోందని నివేదికలు చెబుతున్నాయన్నారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 లక్షల సింగిల్-యూస్ ప్లాస్టిక్ సంచులు పంపిణీ అవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలు అవుతున్నాయని, 2026 నాటికి ఈ సంఖ్య 50 కోట్లకు పైగా ఉంటుందని మన పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం 80 లక్షల నుంచి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతోందని... ఇది ప్రపంచ జీవ ప్రాణాలను అనేక వ్యర్థాలతో కప్పేసింత ప్రమాదం ఉందన్నారు. 91% ప్లాస్టిక్ వ్యర్థాలు రీసైకిల్ కావడం లేదని... 1950ల నుంచి ఇప్పటివరకు 830 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందన్నారు. అందులో సుమారు 500 కోట్ల టన్నులు పర్యావరణ కాలుష్యంగా మారాయన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి ఈ సంఖ్య 1200 కోట్ల టన్నులకు చేరవచ్చన్నారు. అయితే, గణాంకాలు మనల్ని హెచ్చరిస్తున్నది ఏమిటంటే ప్లాస్టిక్ నిర్మూలనకి వెంటనే, కఠిన చర్యలు తీసుకోవాలని నొక్కి చెబుతున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నదని గుర్తు చేశారు. గత ఏడాది 20.2 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంటే. 19.04 కోట్ల మొక్కలను నాటినమని... అంటే 95 శాతం టార్గెట్ రీచ్ అవడం చాలా గొప్ప విషయం అని చెప్పుకొచ్చారు. ఇందుకు ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, సిబ్బందిని తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు చెప్పారు. ఈ సంవత్సరం కూడా వనమహోత్సవంను భారీ స్థాయిలో చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. పర్యావరణ మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎకో టూరిజం, పార్కుల్లో కీలక మార్పులు చేపడుతున్నమని వివరించారు. సహజ వనరులు మన సమిష్టి వారసత్వమని... వీటిని జాగ్రత్తగా, న్యాయంగా వినియోగించి భావితరాలకు అందించడం మన బాధ్యత అని మంత్రి సురేఖ నొక్కి చెప్పారు. పాలసీ రూపకర్తలుగా, నిర్వాహకులుగా, పౌరులుగా మనం రాజ్యాంగబద్ధంగా ప్లాస్టిక్ నిర్మూలించేందుకు పని చేయాలని అన్నారు. సింగిల్-యూస్ ప్లాస్టిక్లను తొలగించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. బాధ్యతాయుతమైన రీసైక్లింగ్, పునర్వినియోగం కోసం మౌలిక సదుపాయాలను నిర్మించాలని అన్నారు. అందుకోసం తమ ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా, ప్రతి పౌరుడికి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేయాల్సిన అనివార్యత ఉందన్నారు. తద్వారా భావి తరాల కోసం మనం పర్యావరణాన్నీ కాపాడగలుగుతామన్నారు.1972లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 150కి పైగా దేశాలు ఒకే వేదిక పైకి తీసుకువచ్చి, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కృషిచేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం, ప్లాస్టిక్ కాలుష్యం అనే కీలక సమస్యపై దృష్టిని సారించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందన్నారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా... ఈ రోజు కొన్ని మంచి నిర్ణయాలతో ప్లాస్టిక్ నివారణలో ముందంజలో ఉంటామని మరోసారి ప్రతిజ్ఞ చేస్తున్నామని మంత్రి సురేఖ చెప్పారు. కాగా, 2018లో, భారతదేశం 2022 నాటికి సింగిల్-యూస్ ప్లాస్టిక్లను తొలగించాలని ప్రతిజ్ఞ చేసిందని మంత్రి వెల్లడించారు. ఈ చర్యే దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సంచులు, కట్లరీలపై నిషేధానికి ప్రేరణగా నిలిచిందన్నారు. తెలంగాణ ఈ నిర్ణయం, విధానాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు–2025లో జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి యావత్ ప్రపంచమంతా కీలక చర్యలు జరపనున్నారన్నారు. తెలంగాణ ఈ లక్ష్యాలకు సంఘీభావంగా ఉంటుందని వెల్లడించారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఆతిథ్యం ఇస్తున్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ప్లాస్టిక్లను మరింత వేగంగా నిలువరించేందుకు వ్యూహాలు రచించనున్నదన్నారు. అయితే, మనం 5లనురిఫ్యూజ్ (తిరస్కరించాలి ), రిడ్యూస్ (తగ్గించాలి), రీయూస్ (పునర్వినియోగించాలి, రీసైకిల్ (పునఃచక్రీకరణ), రీథింక్ (పునరాలోచన)పాటించాలన్నారు. తెలంగాణలో ప్లాస్టిక్ రహిత ప్యాకేజింగ్లు వినియోగిస్తున్న చేస్తున్న స్టార్టప్స్, పరిశ్రమలను తమ ప్రజా ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు. మొక్కల ఆధారిత ప్లాస్టిక్కు, పునర్వినియోగ కంటైనర్లు ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. పాఠశాలలు, యువత, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలను ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన తరాన్ని తయారు చేస్తున్నామన్నారు. తెలంగాణలోని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల నుంచి వచ్చే వ్యర్థాలను నిర్వహించేందుకు విస్తరిత ఉత్పాదక బాధ్యతను స్వీకరించాలని..... ఆ శాఖ మంత్రిగా కోరుతున్నట్లు సురేఖ చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి () చేసే ఈ అవగాహన ప్రచారం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంను ప్రారంభిస్తున్నందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రచారం మన రాష్ట్రంలో అవగాహన కల్పించి, చర్యలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువతతో పాటు సమాజానికి కూడా ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. మన దేశ యువత మనకి కేవలం వారసులు మాత్రమే కాదని, పర్యావరణ పరిరక్షణ వైపు మనల్ని నడిపించే శక్తులన్నారు. మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా రోజుల్లో కేవలం తీసుకోవాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు అందరూ కలిసి ఆదర్శవంతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించాలని మంత్రి సురేఖ కోరారు.

## తెలంగాణ సర్కార్కు

# హెచ్ఆర్సీ నోటీసులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం, డీజీపీకి ఎన్హెచ్ఆర్సీ నోటీసులు జారీ చేసింది. రాజేంద్రనగర్లో యువకుడి మృతికి సంబంధించి సమాధానం చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్హెచ్ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్హెచ్ఆర్సీ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది. కాగా నగరంలోని టోలీచౌకికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (35) ఆటో డ్రైవర్గా జీవనం సాగిస్తున్నాడు. అతడికి ఇద్దరు భార్యలు. ఈ క్రమంలో అతడు మరో మహిళతో సన్నిహితంగా ఉండటంతో.. విషయం తెలుసుకున్న రెండో భార్య నిలదీసింది. ఈ విషయంపై భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. అలాగే మే 13న కూడా పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా అది ఎంతకీ తెగకపోవడంతో ఇరు వర్గాలు రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్ను ఆశ్రయించారు. ఈ క్రమంలో భర్తపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్తను లోపలికి తీసుకెళ్లిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఆ తరువాత కొద్దిసేపటికే ఇర్ఫాన్ కుప్పకూలిపడిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. అయితే పోలీసులు కొట్టడం వల్లే అతడు మరణించాడంటూ ఇర్ఫాన్ సోదరుడు ఆరోపించాడు. ఇర్ఫాన్ను తాము కొట్టలేదని పోలీసులు తెలిపారు. పోలీసుల టార్చర్ వల్లే యువకుడు మృతిచెందాడంటూ మీడియాలో కథనాలు రావడంతో ఈ ఘటనను ఎన్హెచ్ఆర్సీ సుమోటోగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వానికి, డీజీపీకి నోటీసులు జారీ చేసింది.

# పిల్లలను ప్రోత్సహించాలి




● ప్రభుత్వం రూపొందించినా ప్రజల సహకారం కావాలి ● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్న తమ పిల్లలను ప్రాథమిక ,ఉన్నత, సాంకేతిక విద్యా అందుకునే విధంగా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ లో దేశంలోనే నెంబర్ వన్ ఉండే విధంగా ప్రభుత్వం చేస్తున్న చర్యలకు తల్లిదండ్రులు సహకరించాలి. ప్రభుత్వం రూపొందిన ప్రజల సహకారం కావాలి. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి చదువుకొని ఎదిగితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విప్లవం వచ్చింది. ప్రజలకు సౌకర్యాలు పెరిగాయి సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చింది.ప్రపంచ స్థాయి కాంపిటీటివ్ స్కిల్స్ ఉండే ఎడ్యుకేషన్ వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొచ్చాం.తెలంగాణ ప్రభుత్వం టీచర్ల నియామకాలు ,బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చింది ఇంటిగ్రేటెడ్ గురుకులాలు తెచ్చింది.. హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాం.ఎడ్యుకేషన్ కు మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది.

తెలంగాణ యావత్ ప్రజలకు విజ్ఞప్తి..స్కూల్ డ్రాప్ ఔట్స్ లేకుండా సామాజిక బాధ్యతగా అందరు చదువు అందుకునే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలబడండి తల్లిదండ్రుల విద్యను అందించేందుకు బాధ్యత గా వ్యవహరించాలి. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరూ పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి .. కాలుష్యాన్ని నియంత్రణ చేయడానికి మొక్కలు నాటాలి.పర్యావరణం కాపాడడానికి ప్రతి తెలంగాణ బిడ్డ మొక్కలు నాటడం తో పాటు దానిని కాపాడడానికి విధిగా దినచర్య గా తీసుకోవాలి రాబోయే కాలానికి సమాజానికి మనం అందిస్తున్న భవిషత్ ఆస్తిగా గమనించాలి..లేదంటే భవిషత్ సమాజం క్షమించదుఆక్సిజన్ పెట్టుకొని పోయే పరిస్థితి వస్తుందిఢిల్లీ మహా నగరంలో నివసించే పరిస్థితి లేదు.. హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో కాలుష్యం పెరుగుతుంది..మొక్కలు నాటడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందిమొక్కలు నాటడానికి హైదరాబాద్ లో 30 లక్షల పైగా మొక్కలు నాటాలని ప్లాన్ చేస్తున్నాంమొక్కలు అందుబాటులో ఉన్నాయి... ఎక్కడ ఇబ్బంది లేదు.జహీరాబాద్ ప్రజా ప్రతినిధులు కోరితే వారం రోజుల్లో ఏసీ బస్సు వేస్తాం..ప్రయాణికులు ఉపయించుకోవాలి.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంనర అవుతుంది..అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం..మహిళా సంఘాలతో బస్సులు కొనుగులో చేశాం.. ఎలక్ట్రిక్ బస్సులు తెచ్చాం ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు ఏరియల్స్ అందించాం..పెండింగ్ లు బాండ్లు ఇచ్చాం .ఆర్టీసీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన సంస్థ..గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైంది. మా ప్రభుత్వంలో నూతన బస్సులు,నూతన డిపోలు,బస్ స్టేషన్ ల అభివృద్ధి,నూతన నియామకాలు చేపట్టాం ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లో నడుస్తుంది..ప్రతి గ్రామానికి ఆర్టీసీ చేరేలా మా కార్యక్రమం కొనసాగుతుంది హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి పీఎం ఈ డ్రైవ్ కింద హైదరాబాద్ నగరానికి 2800 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న 2500 డీజిల్ బస్సులు బయట నడిపిస్తాం లక్షలాది మంది ప్రజలు ఆర్టీసీ ఉపయించుకుంటున్నారు. తెలంగాణ లో పేదోడికి ఆర్టీసీ లైఫ్ లైన్ ఇది విజయవంతంగా నడవడానికి మా డ్రైవర్ లు,మా కండక్టర్ లు అధికారులు అహర్నిశలు కష్టపడుతున్నారు.

## మాదిగలకు అవకాశం కల్పించండి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంత్రివర్గంలో తప్పనిసరిగా తమకు స్థానం కల్పించాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ను కోరామని మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు తెలిపారు. తమ సామాజిక వర్గం నేతలకు మంత్రివర్గంలో స్థానం పట్ల అధిష్టాన పెద్దలు సానుకూలంగా స్పందించారని తెలిపారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ త్వరలో జరుగుతుందన్న వార్తల నేపథ్యంలో ఆశావాహులు అప్రమత్తమయ్యారు. తమకు మంత్రి పదవులు ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్కు వినతులు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మాదిగ సామాజికవర్గానికి చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ను కలిశారు. వీరిలో అడ్లూరి లక్ష్మణ్, మందుల సామేల్, కాలే యాదయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ ఉన్నారు. గత నెల రోజులుగా కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలు, పీసీసీ, సీఎం, రాష్ట్ర ఇన్చార్జ్ను కలిసి మంత్రివర్గంలో తమ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని విజ్ఞాపనలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నలుగురు ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో తప్పనిసరిగా తమకు స్థానం కల్పించాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ను కోరామన్నారు. తమ సామాజిక వర్గం నేతలకు మంత్రివర్గంలో స్థానం పట్ల అధిష్ఠాన పెద్దలు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు జరిగిన తమ సామాజికవర్గానికి ప్రాతినిధ్యం ఉంటుందని భావిస్తున్నామని అన్నారు. ఇది మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన ఆరుగురు ఎమ్మెల్యేల అంశం కాదని.. యావత్ మాదిగ ప్రజలకు సంబంధించిన అంశమని తెలిపారు. 200 శాతం న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సైతం లేఖ రాశామన్నారు. అపాయింట్మెంట్ దొరికితే రాహుల్ గాంధీని కలిసి డిమాండ్లు తెలియజేస్తామన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని మాదిగ సామాజికవర్గీయులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ రాజకీయంగా కీలక పదవుల్లో ప్రాతినిధ్యం లేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్లో ఉన్న ఆరుగురు మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలలో అధిష్ఠానం ఎవరికి మంత్రి పదవి ఇచ్చినా అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. మంత్రివర్గంలో ఉన్న కొందరు తమ సామాజికవర్గం పేరు చెప్పుకుంటున్నారని తెలంగాణ మంత్రివర్గంలో ఇప్పటివరకూ ఎటువంటి మాదిగలు లేరన్నారు. నిజమైన మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతున్నామని నలుగురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి




● ప్లాస్టిక్ పై యుద్ధం చేద్దాం రండి ● ప్రపంచ పర్యావరణ సంస్థ (డబ్ల్యూఈవో ) అధ్యక్షులు డాక్టర్ భద్ర పిలుపు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవడంలో భాగస్వామ్యం అవ్వాలని ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షులు డా సీ హెచ్ భద్ర పిలువునిచ్చారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర, కన్వీనర్ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ బి.ఎస్ భార్గవ్ కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ బృందం, పర్యావరణ ప్రేమికులు, కార్యకర్తలు పాల్గొని ఆయా ప్రదేశాలలో మొక్కలు నాటడం హర్షణీయమని భద్ర కొనియాడారు. 2025-26 వరకు భూగోళం నుంచి ప్లాసిక్ కు విముక్తి కల్పించేలా మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్లాస్టిక్ వాడకంతో కాలుష్యం పెరిగిపోయి భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. దీనివలం అనేక రకాల కొత్త కొత్త వ్యాధులు, సమస్యలు ఉత్పన్నం అ వుతున్నాయన్నారు చెప్పారు. రసాయనిక ఎరువులతో రైతు పండించే పంటలు నుంచి ప్రతిరోజూ మానవుడు తీసుకునే ఆహార పదార్థాలలో 2 నుంచి 4 గ్రాముల మైక్రో ప్లాస్టిక్ కలుస్తుందని భద్ర తెలిపారు. తాగే మంచినీటి బాటిళ్లు, ఆహార పదార్థాలను ప్యాక్ చేయడానికి ఉపయోగించే మైక్రో ప్లాస్టిక్ లోపల వేడికి కరిగిపోయి ఆహారం కలుషితం అవుతుందని వివరించారు. ఈ ఆహారం తీసుకోవడం వలన దేశంలోని యువత, చిన్న పిల్లలు, మహిళలు ప్రతి ఒక్కరు క్యాన్సర్ భారిన పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైన భూమి మీద ఉన్న ప్లాస్టిక్ ను రీసైకిలింగ్ చేయడానికి ముందుకు రావాలన్నారు. ఇప్పటికే పర్యావరణ సంస్థ బృందం పాఠశాలలు, దేవాలయాలు అన్ని పబ్లిక్ ప్రదేశాలలో ప్లాస్టిక్ పైన ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. దానిలో పౌరులు బాధ్యతగా పాలుపంచుకోవాలని పిలువునిచ్చారు. అలాగే ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని భద్ర విజ్ఞప్తి చేశారు. మరొక ఐదు లక్షల సంవత్సరాలకు కావలసిన ప్లాస్టిక్ వ్యర్థాలను, పదార్థాలను గత రెండు దశాబ్దాల కాలంలో అన్ని దేశాలు పరిధికి మించి విచ్చలవిడిగా వాడి పారేశారు. దీని మూలంగా సముద్ర జలాలలో జీవ వైవిధ్యం పూర్తిగా నాశనమైపోయింది. ప్లాస్టిక్ మూలంగా భూమి కలుషితం అయ్యి నేలపై జీవజాతి అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే జరగాల్సిన నష్టం చేయి జారిపోయింది. ప్రతి ఒక్కరం బాధ్యతా యుతంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి నిరంతరం అన్ని వేదికలు, వేదుకల మీద ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. లేకపోతే మనమందరం ఈ విపత్తులో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అని సంస్థ అధ్యక్షుడు భద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి, సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఇండియా బోర్డు మెంబర్ ఎండి రిజ్వాన్, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ మిట్టపల్లి రామకృష్ణ రాయలసీమ విభాగం అధ్యక్షులు, సునీల్ రెడ్డి ప్రముఖ యువ కవి రచయిత ఎంఎస్ ఆర్ ప్రపంచ పర్యావరణ సంస్థ పిఆర్ఓ చందు, సోషల్ మీడియా విభాగం తేజ వివిధ ప్రాంతాలలో పెద్ద ఎత్తున పర్యావరణ ప్రేమికులు, ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతామని ప్లాస్టిక్ రహిత భూగోళాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరికి బాధ్యత

### పర్యావరణ రక్షణకు కేర్ హాస్పిటల్స్ ప్రతిజ్ఞ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశంలోని ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్, ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ను ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు అనే థీమ్తో జరుపుకుంది. పర్యావరణాన్ని కాపాడాలని, బాధ్యతతో ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని సంస్థవ్యాప్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి ప్రారంభించగా, ఆయనతో పాటు చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ డాక్టర్ అమిత్ సింగ్, క్వాలిటీ అండ్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ చౌరే, సిటివో వినోద్ రామన్, నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్ – వైస్ ప్రెసిడెంట్ విన్సీ అశోక్ త్రిబువన్, ప్రాజెక్ట్స్ ఇంజినీరింగ్ – వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనిట్లలో డాక్టర్లు, ఆసుపత్రుల చీఫ్లు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ కలసి పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ కేర్ హాస్పిటల్స్ కు ఉన్న పర్యావరణపరమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై ఆడిట్, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాల అవలంబన, ప్రసంగ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, గ్రీన్ డెస్క్ డెకరేషన్లు, ప్లాంట్ ఎ మెమరీ కార్యక్రమంలో మొక్కలు నాటటం వంటివి నిర్వహించారు. ఉద్యోగులు తమ ఆవిష్కరణాత్మక ఆలోచనలు, ప్లాస్టిక్ వ్యర్థాల హానికర ఫలితాలపై విజువల్స్ను పంచుకున్నారు. ఈ సందర్భంగా విశాల్ మహేశ్వరి మాట్లాడుతూ భవిష్యత్ తరం కోసం స్థిరమైన అభివృద్ధి అవసరం. అది కేవలం లాభాల గురించి కాదు. ప్రకృతి, సమాజం కోసం మనం చేసే పని అంతకంటే ముఖ్యమైనది. కేర్ హాస్పిటల్స్ అన్ని కార్యకలాపాల్లో పర్యావరణ బాధ్యతను కలిపి చేస్తోంది అని అన్నారు. రాజీవ్ చౌరే మాట్లాడుతూ, నాణ్యమైన ఆరోగ్య సేవలలో పర్యావరణం కూడా భాగం. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ అనుకూల పనులను మా బృందం స్వీకరించింది. ఇది రోగులకు మంచిగా ఉండటంతో పాటు సమాజానికి కూడా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్, పర్యావరణం పట్ల తాము కట్టుబడి ఉన్నామని మరోసారి చెప్పింది. ప్రతి రోజు సుస్థిర అభివృద్ధిని పాటిస్తూ ముందుకు సాగుతోంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

# ఆరోగ్యం విషమం

### ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. మాగంటి గోపీనాథ్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వార్తలు వస్తున్నాయి. వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్కు ప్రస్తుతం ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# ఆపరేషన్ కగార్ను ఆపేందుకు రాష్ట్రపతి, సుప్రీంకోర్టు స్పందించాలి

● హింసకు హింస సమాధానం కాదు ● మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

● రౌండ్ టేబుల్ సమావేశంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ, పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమానవీయంగా మావోయిస్టులను హత మార్చడం దారుణమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కోరుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఈ రోజు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో మధుయాష్కీ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింసకు హింస సమాధానం కాదని, ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులతో పాటు అమాయక గిరిజనులను కూడా కాల్చి చంపుతున్నారని, వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను ఆపాలని, మావోయిస్టులతో చర్చ జరపాలని తమలాంటి వారు కోరితే అర్బన్ నక్సలైట్స్ అంటూ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆలోచనలు, భావాలు వేరువేరుగా ఉన్నా మావోయిస్టులు కూడా భారత పౌరులేనని.. ప్రజాస్వామ్య బద్ధంగా వారితో శాంతి చర్చలు నిర్వహించేందుకు మోడీ, అమిత్ షాలు స్పందించకపోవడం వెనుక వేరే ఉద్దేశాలు ఉన్నాయన్నారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాలపై ఆధిపత్యం సాధించి వనరులను ఆదానీ, అంబానీ లాంటి వారికి కట్టబెట్టేందుకే ఈ మారణ హోమం కొనసాగిస్తున్నారని విమర్శించారు. దేశంలో అత్యంత సంపన్న పార్టీ బిజెపి అని, 8వేల కోట్లకు పైగా నిధులను ఆదాని, అంబానీ లాంటి పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థల నుంచి ఎలక్ట్రోరల్ బ్రాండ్ల రూపంలో తీసుకున్నారన్నారు. అలాంటి వారికి లబ్ధి చేకూర్చడం కోసమే ఈ ఆపరేషన్ కగార్ అని పేర్కొన్నారు. ఈ మారణ హోమాన్ని ఆపేందుకు గిరిజన బిడ్డ అయిన గౌరవ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము స్పందించాలన్నారు. గౌరవ సుప్రీంకోర్టు అయినా సుమోటోగా స్వీకరించి ఆపరేషన్ను నిలిపి వేయించాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా రాజ్యం రాదని తమ కాంగ్రెస్ పార్టీ నమ్ముతుందని పేర్కొన్నారు. గద్దర్ గారు కూడా ఆయుధాలు చేతబట్టి.. ఆ తరువాత జనజీవన స్రవంతిలో ప్రజా ఉద్యమాల వైపు నడిచారని గుర్తు చేశారు. అట్టడుగు, పేద వర్గాలకు సమాన హక్కులు, వనరులు దక్కాలని మావోయిస్టులు కోరుకుంటున్నారని, వారేమీ తీవ్రవాదులు కాదన్నారు. పాకిస్తాన్ వాళ్లతో చర్చలు జరిపే మోడీ ప్రభుత్వం.. సమ సమాజం కోరుకునే భారత పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ఎందుకు అభ్యంతరం అని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ ను ఆపాలని డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ పార్టీలు, పౌరులు, మేధావులు, బ్యూరోక్రాట్లు ముందుకు రావాలని కోరారు. సినీ నటులు ఆర్ నారాయణ మూర్తి , తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ తదితరులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

# గ్రామ గ్రామాన విత్తన పంపిణీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమం విజవంతంగా ముగిసిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జూన్ రెండో తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ఎంపిక చేయబడిన అభ్యుదయ రైతులకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఆయా జిల్లాల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మరియు అధికారుల చేతుల మీదుగా విత్తన పాకెట్లను లాంచనంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు సుమారు 2500 క్వింటాళ్ల నాణ్యమైన మూల విత్తనాన్ని రాష్ట్రంలోని అన్ని రెవిన్యూ గ్రామాల్లో ఎంపిక చేయబడిన 35,000 మంది అభ్యుదయ రైతులకు పంపిణీ చేయడం జరిగిందని మంత్రిగారు తెలపారు. వరిలో 20,000, జొన్నలో 1,522, కందిలో 4,568, పెసరలో 8,910 విత్తన కిట్లను రైతాంగానికి అందించడం జరిగిందని, నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 2,192 కిట్లను, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లాలో అత్యల్పంగా 379 విత్తన కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఈ నాణ్యమైన విత్తనాన్ని అందుకున్న రైతులు, సరైన యాజమాన్య పద్ధతులు పాటించి వచ్చిన దిగుబడిని గ్రామంలోని ఇతర రైతులకు పంపిణీ చేయడం ద్వారా రానున్న రెండు, మూడు సంవత్సరాలలో ప్రతీ గ్రామం విత్తన స్వయం సమృఎద్ధి సాధించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతాంగానికి నాణ్యమైన విత్తనం అందించాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి రైతు ప్రయోజనకరమైన వినూత్న కార్యక్రమాలను వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు మరిన్ని చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతితో పాటు విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి అభినందించారు.

## దేశంలోనే తొలి రాష్ట్ర డిజిటల్ వాలెట్

### టీ వాలెట్‌కు 8 ఏళ్లు, 16 లక్షల మంది వినియోగదారులు!




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలోనే తొలి రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ వాలెట్గా ప్రవేశపెట్టిన టీ వాలెట్, 2017లో ప్రారంభమైన 8 ఏళ్ల వ్యవధిలో 16 లక్షల మంది వినియోగదారులను చేరుకుని, 4 కోట్లకు పైగా లావాదేవీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలంగాణ ఐటీ అండ్ ఈ–సర్వీసెస్ డిపార్ట్మెంట్ (ఐటీఈ అండ్ సీ) ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్డీ) విభాగం గురువారం ప్రకటించింది. 2016 డీమానిటైజేషన్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ వాలెట్, రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తోంది. టీ వాలెట్ ద్వారా ఐఎంపీఎస్ ఆధారిత రియల్–టైమ్ బ్యాంక్ ట్రాన్స్ఫర్లు, యూటిలిటీ బిల్లుల చెల్లింపు, సేవా రుసుములు, వ్యాపార చెల్లింపులు వంటి వివిధ సేవలు అందుబాటులో ఉన్నాయి. మీసేవా యొక్క 4,500+ కేంద్రాలు, 11,000+ రేషన్ షాపులతో (ఎఫ్పీఎస్) ఇది అనుసంధానమై ఉండి, గ్రామీణ, దూర ప్రాంతాల్లోనూ సేవలను అందుబాటులోకి తెస్తోంది. మొబైల్ యాప్, వెబ్ ద్వారా లేదా మొబైల్ లేని వారికి సహాయక సేవల ద్వారా పౌరులు ఈ వాలెట్ను వినియోగించుకోవచ్చు. 2017 జూన్ 1న ప్రారంభమైన టీ వాలెట్, 2016 డీమానిటైజేషన్ సమయంలో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు ఒక నూతన ప్రయత్నంగా రూపొందింది. దీని ప్రధాన ఫీచర్ అయిన ఇమీడియేట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలకు డబ్బు బదిలీ చేయవచ్చు. ఇది సాంప్రదాయ వాలెట్లతో పోలిస్తే పీర్–టు–పీర్ లావాదేవీలు లేదా యూపీఐపై ఆధారపడకుండా, 24/7 అందుబాటులో ఉంటూ బ్యాంకింగ్ సమన్వయాన్ని సులభతరం చేస్తుంది. ఈ 8 ఏళ్లలో టీ వాలెట్ ప్రగతి, ముఖ్యంగా సేవలు అందని ప్రాంతాల్లో ఆర్థిక చేరికను పెంచడంలో దాని పాత్రను నొక్కి చెబుతోందని ఐటీఈ అండ్ సీ డిపార్ట్మెంట్ తెలిపింది. తెలంగాణ పౌరుల కోసం రాష్ట్రం నడిపే డిజిటల్ చెల్లింపు పరిష్కారంగా దీని ప్రాముఖ్యతను ఈ విజయం హైలైట్ చేస్తుందని అధికారులు వెల్లడించారు.

## ఈనెల చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు

- స్థానిక సంస్థల ఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన తెలంగాణ సర్కార్
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- మహిళా సంఘాల బీమా నిధులు విడుదల చేయాలని నిర్ణయం
- విద్యుత్ శాఖలో 300 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్
- ములుగులో పామ్ ఆయిల్ పరిశ్రమకు 12 ఎకరాల భూమి కేటాయింపు
- ఎర్త్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంతడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంతడ్డి చర్చించారు. ఈనెల చివరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్ , 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్పై మంత్రుల అభిప్రాయాలను సీఎం తెలుసుకున్నారు. ఈనెల చివరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్ , 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్పై పవర్ పాయింట్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. రిపోర్ట్పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంతడ్డి తెలుసుకున్నారు. మరో గంట నుంచి రెండు గంటలు కేబినెట్ సమావేశం కొనసాగుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. నాలుగున్నర గంటలుగా సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. కేబినెట్లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై చర్చించారు. ఎన్నికల నిర్వాహణపై మాట్లాడారు. ఏపీలో పరిశ్రామికాభివృఎద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను టీజీఐసీసీ కి బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించమన్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరగనుంది. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృఎతజ్ఞతలు తెలిపారు.

## చెట్టు తల్లి లాంటిది

- ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఉదయం 10:00 గంటలకు జంతర్ మంతర్–1 లోని లాన్లో ఒక మొక్కను నాటారు. ఇది పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించేందుకు . ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు, సిబ్బంది హాజరై, ప్రకృఎతిని రక్షించాలనే తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ వాతావరణ మార్పులపై పోరాటం, జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు వ్యక్తిగత సామూహిక బాధ్యత ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, మంత్రివర్యులు తన కార్యాలయంలోని ప్రతి ఉద్యోగి తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిందిగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఏక్ పేడ్ మా కే నామ్ అనే భావోద్వేగ పూరిత ప్రచారంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. కుటుంబ సభ్యులు భాగస్వామ్యం కావాలని, మొక్కల ఫోటోలు వివరాలు కార్యాలయానికి పంపాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని మంత్రివర్యుల నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. తల్లుల అనురాగం, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ తరహా చిన్నచిన్న చర్యలు, సామూహిక అవగాహనను పెంచి, స్థిరమైన భవిష్యత్తు వైపు నడిపిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రభాకర్ రావు విచారణపై సస్పెన్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు గత 14 నెలలుగా ప్రభాకర్ రావు అమెరికాలోనే తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఆయన ఇండియాకు వస్తున్నారు. దీంతో సిట్ అధికారులు ఆయనను విచారించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృఎష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణపై సస్పెన్స్ కొనసాగుతోంది. గురువారం ఆయన సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే దీన్నిపై సింగిల్ ఎంట్రీ పర్మిట్ ఇంకా తీసుకోలేదని దర్యాప్తు అధికారులు అంటున్నారు. సింగిల్ ఎంట్రీ పర్మిట్ తీసుకుంటే మూడు రోజులలోపు ప్రభాకర్ రావు విచారణకు హాజరు కావాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయి.

**14 నెలలుగా అమెరికాలోనే.. :** కాగా గత 14 నెలలుగా ప్రభాకర్ రావు అమెరికాలోనే తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఆయన ఇండియాకు వస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడుగా ప్రభాకర్ రావు ఉన్న విషయం విధితమే. అమెరికా నుంచి బుధవారం రాత్ర ఆయన హైదరాబాద్ చేరుకోవచ్చని సమాచారం ఉంది. ఒక వేళ ఆయన రాక ఆలస్యమైతే మరుసటి రోజున న్యాయవాదులతో కలిసి సిట్ విచారణకు హాజరవుతారని తెలుస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్రభాకర్రావు భార్య హైదరాబాద్ చేరుకున్నట్లు సమాచారం. కాగా ఎట్టకేలకు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావును విచారణ చేయడానికి సెట్ అధికారులకు లైన్ క్లియర్ అయింది.

ప్రభాకర్ రావు వ్యవహారం, ఎన్నో మలువుల మీద మలువులు తిరిగింది. ఎట్టకేలకు ఆయన విచారణ కోసం హైదరాబాద్ వస్తున్నారు. కాగా ఆయన చేసుకున్న ముందస్తు బెయిలును హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన సుప్రీం కోర్టుకు వెళ్లారు.. అక్కడ ఊరట లభించింది. తాము చెప్పే వరకూ ప్రభాకర్ రావును అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం తీర్పు ఇస్తూ.. అధికారుల విచారణకు హాజరు కావాలని చెప్పడంతో ప్రభాకర్ రావు హైదరాబాద్కు వస్తున్నారు.

## ప్రజల్లోకి సమర్థవంతంగా సంక్షేమ పథకాలు

### సమీక్ష సమావేశంలో టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, పథకాల ప్రభావం క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తుందని టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. గాంధీభవన్లో మహబూబ్నగర్ పార్లమెంట్ సమీక్ష సమావేశం జరిగింది. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నాయకులు హాజరయ్యారు. మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని రాబోయే ఎన్నికల్లో అనుకూలతగా మలచుకోవాలన్నారు. పార్టీ నేతలంతా సమన్వయంతో పనిచేయాలి. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు సూటిగా వివరించాలన్నారు. సీనియర్లు – జూనియర్లు సమన్వయంతో ముందుకెళ్లాలి. స్థానిక సమస్యల పరిష్కారానికి కృఎషి చేయండి. దేశాన్ని ఆశ్చర్యపరిచే విధంగా పథకాలు అమలవుతున్నాయి. కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యం పంపిణీ, భూ భారతి పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు.

## తెలంగాణలో హ్యుందాయ్ భారీ పెట్టుబడి

- రాష్ట్రంలో 675 ఎకరాల్లో రూ.8,528 కోట్లతో ప్రాజెక్టు
- సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు
- ఈ నెలలోనే రాష్ట్రానికి కంపెనీ ప్రతినిధుల రాక




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్ కంపెనీ.. దాని భారతీయ విభాగమైన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (హెచ్ఎంఐఈ) ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలంగాణలో కార్ల మెగా టెస్ట్ సెంటర్ను స్థాపించనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు.. అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం(విద్యుత్ వాహనాలు సహా) ఉంటుంది. జహీరాబాద్లోని నిమ్జ్లో 675 ఎకరాల్లో సుమారు రూ.8,528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఇక్కడ తొలుత గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్(ఆర్ అండ్ డీ) సెంటర్ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ మోటార్స్ భావించినా తాజాగా నిమ్జ్లో టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. దీని ద్వారా సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రనికి రానున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఆ సందర్భంగానే ప్రభుత్వంతో కలిసి తమ కంపెనీ తెలంగాణలో ప్రారంభించనున్న ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. అలాగే హైదరాబాద్లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, ఆధునికీకరణ, విస్తరణ ద్వారా హెచ్ఎంఐ ఈ భారత్ సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరింత మందికి ఉపాధిని కల్పించనుంది.

**ముఖ్యమంత్రి చొరవతో :** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంతడ్డి నేతృఎత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు సహా ఉన్నతాధికారుల బృఎందం గత ఏడాది ఆగస్టులో దక్షిణ కొరియాలో పర్యటించింది. ఆ సందర్భంగా సియోల్లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో సమావేశమయ్యారు. గతంలోనే నిమ్జ్లో సుమారు రూ.3వేల కోట్ల పెట్టుబడులకు హ్యుందాయ్ ముందుకు రాగా.. ముఖ్యమంత్రి రేవంతడ్డి చొరవతో మరో రూ.5,528 కోట్ల పెట్టుబడులను పెట్టడానికి ఆ సంస్థ ప్రతినిధులు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పెట్టుబడుల ప్రచార మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల సమావేశమై.. కంపెనీ స్థాపనకు అనుకూలంగా పచ్చజెండా ఊపింది. ఈ పరిశ్రమలో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ టెస్ట్ ట్రాక్, ప్రొటోటైపింగ్ సిస్టమ్లు ఉంటాయి.

# దేశవ్యాప్త కులగణనకు అంత టైం ఎందుకు?



- 2027 కాదు, 2025లో ప్రారంభించి 2026 లోనే కులగనన పూర్తి చేయాలి
- దేశవ్యాప్త కులగణన కోసం కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలి
- సమగ్ర కులగణన కోసం ఈనెల రెండో వారంలో హైదరాబాద్లో మేధావుల సమావేశం నిర్వహిస్తాం
- కులగణన పై జూలై మొదటి వారంలో ఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం
- కులగణన మొదలుపెట్టి సంపూర్ణంగా పూర్తయ్యే వరకు జనాభా దామాషా
- ప్రకారం రిజర్వేషన్లు పెంచే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు
- బీసీ సంక్షేమ సంఘం నేత జాజుల శ్రీనివాస్ గౌడ్
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దశాబ్దాలుగా బీసీలు చేస్తున్న పోరాటానికి తలొగ్గి కేంద్రం దేశవ్యాప్తంగా జనగణనతో పాటే కులగణణ చేస్తామని ప్రకటించినది కానీ నిన్న కేంద్ర ప్రభుత్వం వచ్చే 2027 సంవత్సరంలో మొదలు పెడతామని షెడ్యూలు విడుదల చేయడానీ బీసీలు ఒప్పుకోరని, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పునర ఆలోచన చేసి ఈ సంవత్సరం 2025 లో కుటుంబ లను గుర్తించి 2026లో కులగలను పూర్తి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలిక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాజుల శ్రీనివాస్ గౌడ్, టీ చిరంజీవులు మాట్లాడుతూ 2027 అంటే ఇంకా రెండు సంవత్సరాలు కులగన చేసేదైతే ఇప్పుడే కేంద్రం ఎందుకు ప్రకటించిందని, కులగలను చేసి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాష ప్రకారం పెంచాలని తాము దశాబ్దాలుగా పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి కులదరణ చేస్తామని చెప్పినందుకు దేశవ్యాప్తంగా బీసీలు ఎంతో సంతోషపడ్డారని కానీ కేంద్ర ప్రభుత్వం కేంద్ర సెక్రటేరియట్ లో ఉన్న అగ్రకుల అధికారుల తప్పుడు సలహాలతో రెండు సంవత్సరాల గడువుతో షెడ్యూలు విడుదల చేసిందని వారు ఆరోపించారు.

అత్యంత కమ్యూనికేషన్, టెక్నాలజీ కలిగి ఉన్న భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుకుంటే ఆరు నెలల్లోనే దేశవ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్ర కులగలను పూర్తిచేసే అవకాశం ఉందని కానీ 2027 లో ప్రారంభిస్తాం అని చెప్పడంలో దేశంలోని బీసీలు కొంత అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం అతి తొందరగా కులగనన చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంపు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా దామాషా ప్రకారం కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచితేనే న్యాయం జరుగుతుందని లేదంటే కులగణన తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకుందామంటే బీసీలు సహించలేదని ఈ విషయాన్ని కేంద్రం గుర్తించాలని వారు హెచ్చరించారు

కులగనన పై కేంద్రం అనుసరించాల్సిన విధివిధానాలు, ప్రశ్నావళి, కులాల సామాజిక స్థితిగతులపై పూర్తిగా అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి బీసీ సమాజం తరఫున ఒక నివేదిక ఇవ్వడానికి ఈనెల రెండో వారంలో హైదరాబాదులో బీసీ మేధావులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, జులై మొదటి వారంలో ఢిల్లీలో కులఘనణ పై అఖిలపక్ష రాజకీయ పార్టీల ఓబీసీ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. దేశంలో కులగనాన ప్రారంభమై ముగిసే వరకు, అలాగే కులగనన వివరాలు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉపరి శేఖర్ సగర, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలి వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ గంగపుత్ర , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, రామరాజు, శ్రీకాంత్ నేత, బండి గారీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే బాలికా రక్షక టీం : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని మంత్రి సీతక్క చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్నగర్లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.07/EE-7(4B)/CRZ/GHMC/2025-26, తేది: 05-06-2025
పని పేరు: మెయింటెనెన్స్ వర్క్స్ S1 నెం. 1 నుండి 11. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 189.60 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 06-06-2025 మ॥ 2.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 13-06-2025 మ॥ 2.15 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ జి ఏకాంబరం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఎఫ్ఎసి), సంతోష్ నగర్ జోన్, మస్కటి గ్రౌండ్, దరబ్‌జంగ్ కాలనీ, సంతోష్ నగర్, హైదరాబాద్, ఫోన్: 7673951166. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్‌నగర్ సర్కిల్-7, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.3197-PP/CL/Advt/1/2025-26 , Dt: 05-06-2025

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ, (R&B) డివిజన్, నల్గొండ
టెండరు ప్రకటన
నిట్ నెం. 13 To 15/Pa to EE/R&B/NLG/2025-26, తేది: 04-06-2025
ఈ క్రింది పనుల కోసం ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా టెండర్లు ఆహ్వానించబడ్డాయి: (1) నల్గొండ జిల్లాలోని అమ్మనబోలు - రామాంజాపూర్ రోడ్డులోని కి.మీ 1/0-2 వద్ద HMP ద్వారా ER (2) నల్గొండ జిల్లాలోని అమ్మనబోలు - రామాంజాపూర్ రోడ్డులోని కి.మీ 2/2-4 వద్ద HMP ద్వారా ER. 3) నల్గొండ జిల్లాలోని కి.మీ 0/4 నుండి 3/750 వరకు చండూర్ నుండి తస్కానిగూడెం రోడ్డును వెడల్పు చేయడం మరియు బలోపేతం చేయడం (ఉప పని: స్థలాకృతి సర్వే నిర్వహించడం మరియు ప్రణాళిక మరియు ప్రొఫైల్ తయారీ కోసం కన్సల్టెన్సీ సేవలను అందించడం) ఇతర వివరాలను https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చును. ఫోన్ నెం. 9440818097, ఇమెయిల్: eerbngd@yahoo.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, నల్గొండ
DIPR.RO.No.3200-DP/CL/Advt/1/2025-26 , Dt: 05-06-2025

CORRIGENDUM
Muthoot Finance
Muthoot Finance Ltd.
Gold Auction Notice
GST : 36AABCT0343B1ZZ
Registered Office: 2nd Floor,Muthoot Chambers, Banerji Road, Kochi - 682 018, Kerala, India,.
CIN:L65910KL1997PLC011300. Ph: +91484 2396478.2394712, Fax:+91 4842396506,
mails@muthootgroup.com, www.muthootfinance.com
ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క కింది వేలం కేంద్రాల బంగారం వేలం తేదీలు కొన్ని సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడ్డాయి. సంబంధిత వేలం కేంద్రాలతో వేలం యొక్క కొత్త తేదీ క్రింద చూపబడింది:

| | |
|---|---|
| పాత 1వ తేదీ | : 08.06.2025, 05:00 PM |
| కొత్త 1వ తేదీ | : 09.06.2025, 05:00 PM |
| వేలం కేంద్రం | : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No: 1-7, R. V - కాంప్లెక్స్, వైరా రోడ్, మధిర 08749-273055 (మధిర తాలూక్) |
| 2వ తేదీ | : 14.06.2025,02:00 PM |
| వేలం కేంద్రం | : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162 మొదటి అంతస్తు, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్ ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా) |

మధిర-(AP)(2311)- WBP- 141,

| | |
|---|---|
| పాత 1వ తేదీ | : 08.06.2025, 09:30 AM |
| కొత్త 1వ తేదీ | : 09.06.2025, 09:30 AM |
| వేలం కేంద్రం | : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, HNo: 2-90/9, రాఘువుల నగర్, బస్టాండ్ దగ్గర (మంథని తాలూక్) |
| 2వ తేదీ | : 14.06.2025, 09:30 AM |
| వేలం కేంద్రం | : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చౌరస్తా, పెద్దపల్లి, 505172 (పెద్దపల్లి జిల్లా) |

మంథాని - (TE)(4837)- MSL- 2792,
For Muthoot Finance Ltd
M/s. SSR & Co., Law Associates,
1-19-72/1/2, Rukminipuri Colony, Behind
Spencers, ECIL Post, Hyderabad - 62
Place : వరంగల్
Date : 06.06.2025

# హసీనాకి తాటాకు చప్పుళ్ళా?

బంగ్లాదేశ్ రాజకీయ పరిణామాలు ఇప్పటి పరిస్థితులలో చాలా ఆసక్తికరంగా మారిపోతున్నాయి. ఇటీవల షేక్ హసీనాపై జారీ అయిన వారెంట్ రాజకీయ దృష్ట్యా పెద్దగా కీలకత కలిగిన దృశ్యం కాదు. ఇది కేవలం ఒక అధికారిక ప్రక్రియ మాత్రమే, ఆమెకు వ్యతిరేకంగా ప్రాథమిక ఆపరేషన్లలో భాగం మాత్రమే అని అనేక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో కూడా షేక్ హసీనా అనేక సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి, బంగ్లాదేశ్ ప్రజల్లో తన ప్రబలమైన స్థానం సుస్థిరం చేసుకుంది. ఆమె పాలనలో సాధించిన సామాజిక, ఆర్థిక, విద్యారంగ అభివృద్ధి ప్రజల మదిలో మిగిలిపోయింది. అందుకే ఈ చిన్న న్యాయ ప్రక్రియ షేక్ హసీనాపై భారీ ప్రభావం చూపడం కష్టమని భావిస్తున్నారు.ఇదే సమయంలో యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం తీవ్రంగా ప్రజాస్వామిక నిరసనలు, ఆర్థిక కష్టాలతో కుంగిపోయింది. నిరుద్యోగం, ముడి సరుకుల ధరలు పెరగడం, రాజకీయ అవిశ్వాసం వంటి సమస్యలు యూనస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని సడలిస్తున్నాయి. ప్రభుత్వం కూలిపోతుందని అనేక రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. యూనస్ నేతృత్వంలోని పార్టీ లోపల కూడా విభేదాలు, ఇష్టం పొందని పరిస్థితులు గలిగి, ఇది ఇంకా ప్రభుత్వం పటిష్టంగా నిలబడటానికి అంతరాయం అవుతోంది.

ఈ నేపథ్యంలో, షేక్ హసీనా మళ్లీ అధికారానికి రావడం చాలా వరకూ సాధ్యమే. ఆమెకు ఉన్న ప్రజా ఆదరణ, నాయకత్వ నైపుణ్యం, పేదల పట్ల తాను చూపిన పరిరక్షణ గుణాలు ప్రజలను మళ్లీ తన వైపు తిప్పుతాయని ఆశించవచ్చు. గతంలో తన పాలనలో తీసుకున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, విద్యా రంగంలో రాబట్టిన మార్పులు ఇంకా ప్రజల మతిమరుపునకు వదిలివేయలేదు. అందువల్ల, రాజకీయ వాతావరణం మారిన తర్వాత షేక్ హసీనా తిరిగి అధికారానికి రావడమే మనం చూడగలమని అనిపిస్తుంది. షేక్ హసీనా తిరిగి అధికారంలోకి రాకపోతే కూడా, ఈ వారెంట్ కారణంగా రాజకీయ పరిస్థితులు మరింత గందరగోళానికి లోనవుతాయి. యూనస్ ప్రభుత్వ పతనం తర్వాత వచ్చే రాజకీయ ఛాయల మధ్య గందరగోళం, నూతన నాయకత్వం కోసం పోరు తీవ్రంగా ఉంటుంది. కానీ, సాంఘికంగా మరియు ఆర్థికంగా బంగ్లాదేశ్ అభివృద్ధి కొనసాగాలి. ఇది అటు ప్రజల సంక్షేమానికి, ఇటు ప్రాంతీయ స్థిరత్వానికి ముఖ్యమైన విషయం.

భారతదేశం కూడా బంగ్లాదేశ్ రాజకీయ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తోంది. బంగ్లాదేశ్ అనేక విధాలుగా భారతదేశానికి ముఖ్యమైన పొటెన్షియల్ భాగస్వామి. ఇరు దేశాల మధ్య సరిహద్దు భద్రత, వాణిజ్య సంబంధాలు, సాంస్కృతిక, సామాజిక పరస్పరసంబంధాలు బలంగా ఉన్నాయని చెప్పాలి. ఇటువంటి సందర్భాల్లో బంగ్లాదేశ్ లో సుస్థిర ప్రభుత్వం కావడం అత్యంత అవసరం. షేక్ హసీనా నాయకత్వం, అనుభవం వల్ల, రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశలు ఉన్నాయి. చైనా పెరుగుతున్న ప్రభావంతో, బంగ్లాదేశ్ ఒక వ్యూహాత్మక కేంద్రమై నందున, భారత్ దీనిపై తన ప్రభావాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోం ది. షేక్ హసీనా తిరిగి అధికారంలోకి రావడం ద్వారా భారత–బంగ్లాదేశ్ మైత్రి మరింత గాఢంగా మారి, ఇరురాష్ట్రాల భద్రతా వ్యూహాల్లో కొత్త మైలురాయిలు ఏర్పడే అవకాశం ఉంది.

భారతదేశం మరియు బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు సాంప్రదాయంగా చాలా పాతవి. 1947లో భారత విభజన తర్వాత భారతదేశంలో ఉన్న బెంగాలీ ప్రజల ఆవేదన, 1971లో బంగ్లాదేశ్ స్వతంత్ర్య సంగ్రామం భారతదేశం మద్దతుతో విజయవంతమైంది. అప్పుడు భారతదేశం బంగ్లాదేశ్ ప్రజల ఆజాదీ కోసం కీలక మద్దతుదారుగా నిలిచింది. ఇది రెండు దేశాల మధ్య ప్రత్యేక బంధానికి నేటి పునాది వేసింది. భారతదేశ ప్రజలు బంగ్లాదేశ్ ప్రజల బాధను హృదయపూర్వకంగా అర్థం చేసుకున్నారు. ఈ సామాజిక సంబంధాలు రెండు దేశాల మధ్య అనురాగాన్ని పెంచాయి.

1971లో అర్థరక్తంతో కూడిన స్వతంత్ర సంగ్రామం తర్వాత, రెండు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక సంబంధాలు ప్రగాఢమయ్యాయి. వాణిజ్యం, విద్య, సాంస్కృతిక మార్పిడి, సరిహద్దు భద్రత రంగాలలో పలు ఒప్పందాలు రెండు దేశాలు కలసి చేసుకున్నాయి. ముఖ్యంగా, బంగ్లాదేశ్ లోని బంకిమ్ భాషా, సంస్కృతి భారతదేశం లోని బంగాల్ రాష్ట్రాలతో దగ్గరగా ఉండటం ఆ సంబంధాలకు సహకారాన్ని కల్పించింది.ఆరంభ దశల్లో కొన్ని రాజకీయ అవిశ్వాసాలు, సరిహద్దు విభేదాలు కొన్ని సార్లు రెండు దేశాల మధ్య సంబంధాలకు అడ్డంకులు వేసినప్పటికీ, అంతరరాష్ట్ర సహకారం, మైత్రి భావన ఎప్పుడూ మించి నిలిచింది. ఈ నేపథ్యంలో, భారతదేశం బంగ్లాదేశ్ లో మానవ అభివృద్ధి కార్యక్రమాలు, పర్యావరణ సంరక్షణ, విద్యా సహాయం వంటి రంగాలలో సహకారం అందించింది.

భవిష్యత్తులో భారతదేశం మరియు బంగ్లాదేశ్ సంబంధాలు మరింత బలపడతాయని ఆశించవచ్చు. ప్రాదేశిక శాంతి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక సంక్షేమ రంగాలలో కలసి పని చేయడం ఇరు దేశాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. బంగ్లాదేశ్‌లో సుస్థిర రాజకీయ పరిస్థితులు, ప్రజాస్వామ్య విలువల మెరుగుదల సాధ్యమైతే, భారతదేశంతో ఉన్న బంధాలు మరింత బలవుతాయి. సరిహద్దు భద్రత, మల్టీలేటరల్ వాణిజ్యం, సాంకేతిక మార్పిడి, విద్యా పరిశోధనలలో భాగస్వామ్యం పెరిగితే, రెండు దేశాలు దక్షిణాసియాలో కీలక పాత్రలు పోషించగలవు.

మొత్తానికి, ఇరు దేశాల మధ్య ఈ సంబంధాలు శాంతి, ప్రగతి, సుస్థిరతకు దోహదపడతాయి. షేక్ హసీనాపై వచ్చిన వారెంట్ వంటి చిన్న రాజకీయ ఉద్రిక్తతలు సుదీర్ఘ సమయానికి సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపవు. బంగ్లాదేశ్ లో సుస్థిర పాలన ఏర్పడటం, భారత–బంగ్లాదేశ్ మైత్రి మరింత అభివృద్ధి చెందటం భారతదేశం కోసం ఒక గొప్ప అవకాశంగా మారుతుంది. ఏదేమైనా షేక్ హసీనానే అధికారంలోకి వచ్చే అనుకూలత కనబడుతూ ఉంది. హసీనాతో భారత్ మైత్రి బలంగా ఉండటం వల్ల ఇప్పుడు తాత్కాలికంగా ఏం జరిగినా త్వరలో హసీనా వల్లే భారత్–బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు మరలా పూర్వస్థితికి వస్తాయని ఆశించవచ్చు.

# సంబరాల నడుమ విషాదాన్ని చూడొద్దు!




■ ఆర్ సి బి అభిమానులు విజయోత్సవం విషాదం ■ అతివాద వైఖరి, అకారణ ఉల్లాసం తో పలు జీవితాల బలి ■ అభిమానుల తాఇకిడికి చేతులెత్తేసిన పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ■ ప్రమాదంలో అక్కడికక్కడే మరణించిన 11 మంది ■ రియల్ టైం వీడియో మానిటరింగ్, ఫేస్ రికగ్నిషన్, డ్రోన్ పర్యవేక్షణ ఎక్కడ?

**తేజస్వి**
**హైదరాబాద్**

2025 జూన్ 4న బెంగళూరులోని ఎం.చినస్వామి స్టేడియంలో జరిగిన విషాదకర ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఐపీఎల్ విజయం తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్ సి బి ) అభిమానులు విజయోత్సవంలో మునిగిపోయారు. కానీ అదే ఆనందం ఒక విషాద ఘట్టంగా మారింది. ఐపీఎల్‌లో ఆర్‌సి బి మొదటిసారిగా టైటిల్ గెలుచుకోవడం వారి అభిమానులకు గొప్ప విజయంగా అనిపించింది. అయితే ఈ విజయం కోసం అభిమానులు చూపించిన అతివాద వైఖరి, అకారణ ఉల్లాసం ఎన్నో జీవితాలను బలిగొంది. స్టేడియానికి ముందు గేట్ 7 వద్ద ఉచిత పాస్లు ఇవ్వడం జరుగుతుందనే వదంతి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారంలోకి వచ్చింది. దాంతో లక్షలాది మంది ఒక్కసారిగా ఆ గేటుకు పరుగులు తీశారు. ఆ సమయంలో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఏమీ చేయలేని స్థితిలోకి వెళ్లిపోయారు. ముందుగా కొద్దిమందికి మాత్రమే ప్రవేశం ఇవ్వాలన్న ఉద్దేశం అనర్థంగా మారింది. భారీ జనసమూహం గేటు వైపు నెట్టడం మొదలుపెట్టింది. కొంతమంది కిందపడిపోవడం, పైనున్నవాళ్లు వారిని తొక్కడం వంటి దారుణమైన దృశ్యాలు అక్కడ చోటుచేసుకున్నాయి.

ఈ ప్రమాదంలో 11 మంది అక్కడికక్కడే మరణించగా, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొంతమంది చిన్నారులు, యువకులు ఉన్నారు. వీరిలో కొందరు ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషాదానికి కారణం ఒక్కటే కాదు. ఇది అభిమానుల ఉన్మాదానికి, అధికారుల నిర్లక్ష్యానికి, వదంతుల ధ్వంసానికి, వ్యవస్థాపిత భద్రతా వ్యవస్థ వైఫల్యానికి సంక్లిష్ట సమ్మేళనంగా చెప్పాలి. అభిమానులు తమ అభిమాన క్రికెట్ జట్టుపై చూపించే ప్రేమ మితిమీరినప్పుడు అది ప్రమాదానికి దారి తీస్తుందని ఈ ఘటన మరోసారి తేల్చిచెప్పింది. క్రికెట్ అంటే గౌరవం, క్రీడా భావనగా ఉండాలి కానీ, ఉన్మాదంగా మారితే ఇది వంటివి జరుగుతాయి.

ఈ సంఘటన భారత క్రికెట్ చరిత్రలో ఒక గొప్ప విజయానికీ, ఒక విషాదానికీ ప్రతీకగా నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకోవడం కేవలం ఆ జట్టుకు మాత్రమే కాదు, కోట్లాది మంది అభిమానులకు మానసికంగా గర్వంగా అనిపించింది. 17 ఏళ్ల పాటు నిరంతర పోరాటం తర్వాత వచ్చిన ఈ గెలుపు క్రికెట్ను ప్రేమించే ప్రతి ఒక్కరినీ ఉత్సాహపరిచింది. అయితే అదే సమయంలో, ఈ ఆనందాన్ని వ్యక్తపరచే సమయంలో అభిమానులు ప్రదర్శించిన ఉన్మాదం, భద్రతా చర్యల లోపం కలిసిపడి ఒక దారుణమైన ఘటనకు కారణమయ్యాయి. ఇది మనం తక్షణంగా, సమగ్రంగా స్పందించాల్సిన సంఘటనగా భావించాలి.

ఆర్ సి బి గెలుపు కేవలం ఓ క్రీడా విజయమే కాదు, ఇది ఆ జట్టుతో పాటు, బెంగళూరు నగరాన్ని, దక్షిణ భారతదేశాన్ని మొత్తం ఉత్సాహంలో ముంచెత్తింది. కానీ ఈ విజయాన్ని జరుపుకోవడంలో, మితిమీరిన అభి మానుల సంబరాలు ఎంతో విలువైన ప్రాణాలను బలిగొన్నాయి. ఇది మనం ఈ ఉత్సాహాన్ని భద్రంగా, శాస్త్రీయంగా ఎలా నిర్వహించాలో పునఃపరిశీలించాల్సిన అవసరం ఉన్నదని చెబుతోంది. అయితే ఇదే సమయంలో మనం ఈ విజయాన్ని పాజిటివ్ కోణంలో కూడా చూడాలి. ఎందుకంటే మనం ఈ సంఘటన నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్య త్తులో మరింత మెరుగైన భద్రతా విధానాలను రూపొందించ గలమని నమ్మకం కలుగుతోంది.

ఈ సంఘటన ఒక ముఖ్య ఘట్టంగా కూడా మారింది. పెద్ద సంఘటనల సందర్భాల్లో మనం భద్రతా పద్ధతులను ఎంతటి నిర్లక్ష్యంగా చూస్తున్నామో, టెక్నాలజీని ఎంతగా విస్మరిస్తున్నామో ఇది స్పష్టం చేసింది. ఈ ప్రమాదంలో వందలాది మంది గాయపడటం, పదుల సంఖ్యలో ప్రాణాలు పోవడం మన పాలక వ్యవస్థ, పోలీసు విభాగం, నిర్వాహకులపై అనేక ప్రశ్నలు వేసింది. కానీ ఇదే సందర్భాన్ని మనం ఒక అవకాశంగానే చూసుకోవాలి. ఈ విధమైన దుర్ఘటనలు జరగకుండా చూడడం మన చేతిలో ఉంది. కృత్రిమ మేధస్సు, రియల్ టైం వీడియో మానిటరింగ్, ఫేస్ రికగ్నిషన్, డ్రోన్ పర్యవేక్షణ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు అవకాశం ఇవ్వకుండా ఉండవచ్చు.

ఈ విషాద ఘటన తర్వాత చాలా మంది అభిమానుల ప్రవర్తనపై విమర్శలు వచ్చాయి. కొంతమంది తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలను తీసుకువచ్చి ఆ గేటు వద్ద వేచి ఉన్నారు. కొన్ని వీడియోల్లో తల్లులు పిల్లలను మోస్తూ అరుస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇది చూస్తే మన మనసు తట్టుకోలేరు. అభిమానులు తాము చేస్తున్న పని భద్రతా పరంగా ఎంత ప్రమాదకరమో ఆలోచించకుండానే వ్యవహరించడం వల్లే ఈ ఘటన జరిగింది. వాస్తవానికి ఏ విజయోత్సవం ప్రాణాలు తీయకూడదు. ఆనందాన్ని సంబరంగా మార్చుకోవాలి కానీ, ఉన్మాదంగా తిప్పి వేయకూడదు.

ఆర్ సి బి గెలుపుతో ఏర్పడిన భావోద్వేగాల ఉధృతి అభిమానులను నియంత్రణకు మించిన స్థాయికి తీసుకెళ్లింది. ఇది సాంఘిక పట్ల నిగ్రహాన్ని కోల్పోవడానికి ఒక ఉదాహరణగా నిలిచింది. కానీ మనం భారతీయులుగా, క్రికెట్ ప్రేమికులుగా భావోద్వేగాన్ని గౌరవించడంతో పాటు భద్రతా మార్గదర్శకాలను గౌరవించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. ఈ సంఘటనను మనం ఒక శిక్షణగా, అవగాహనగా తీసుకుంటే తప్ప వృథా చేయకూడదు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే సమగ్రమైన భద్రతా చర్యలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముందస్తు హెచ్చరికలు ఇచ్చే విధంగా వ్యవస్థలు పనిచేయాలి. డిజిటల్ టికెట్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అనుసరించాలి. ఎలాంటి ఉచిత ప్రవేశాలు లేవని స్పష్టంగా ప్రకటించాలి. జనసమూహం ఏ ప్రాంతంలో అధికంగా చేరుతుందో ముందుగానే గుర్తించే కెమెరాలు, డ్రోన్ల సహాయంతో పర్యవేక్షణ కొనసాగించాలి. అలాంటి సందర్భాల్లో కృత్రిమ మేధ ఆధారిత వీడియో అనలిటిక్స్ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ఇది జనసమూహం తీరును విశ్లేషించి భద్రతా సిబ్బందికి ముందస్తుగా హెచ్చరిస్తుంది. అలాగే క్రౌడ్ మానేజ్మెంట్ కోసం ప్రత్యేక యాప్లను రూపొందించాలి. ప్రజలు ఎక్కడ ఎన్ని మంది ఉన్నారు, ఎక్కడికి వెళ్లాలి వంటి సమాచారం అందించే విధంగా వీటిని తయారుచేయాలి.

ఇంకా, ప్రతి భారీ కార్యక్రమానికి ముందు డిజిటల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి. ఒక్కో వ్యక్తికి ఒకే టికెట్, ఓటీపీ ఆధారిత వెరిఫికేషన్ విధానం ఉండాలి. ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీతో కూడిన స్కానింగ్ గేట్లు ఏర్పాటు చేయాలి. దీనివల్ల అనధికారిక ప్రవేశాలు, నకిలీ టికెట్ల బహుళ ప్రవేశం అడ్డుకుంటారు. పైగా, జనసమూహం నియంత్రణలో పోలీసులు తగిన శిక్షణ పొందాలి. వాళ్లకు కృత్రిమ మేధ ఆధారిత పరికరాలు, మొబైల్ కమ్యూనికేషన్ టూల్స్ ఇవ్వాలి. ఎవరైనా విపత్కరంగా ప్రవర్తిస్తున్నట్లుగా గుర్తించిన వెంటనే చర్యలు తీసుకునేలా వ్యవస్థ ఉండాలి.

ఇంకొంత ముఖ్యమైన అంశం సామాజిక బాధ్యత. అభిమానులు తమ ప్రవర్తనపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక్కో క్రికెట్ మ్యాచ్ ఓ ఆట మాత్రమే. అది జీవితం కాదు. అభిమానంతో పాటే బాధ్యత ఉండాలి. అప్పుడే సమాజం కూడా బాధ్యతాయుతంగా ముందుకు సాగుతుంది. ఈ విషాద ఘటనల్ని గుర్తుంచుకుని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు తిరిగి రాకుండా మానవీయతతో కూడిన అభివృద్ధిని చేరుకోవాలి. ప్రభుత్వాలు, క్రీడా సంఘాలు, అభిమానులు, భద్రతా అధికారులు అన్నీ కలసి పనిచేస్తే తప్ప ఇలాంటి విషాదాలు దూరమవ్వవు. ఈ ఘటన మరువలేని పాఠం. ఇది ప్రాణాల పుణ్యంగా మనకు మేలుకొలుపు అందించింది. ఇప్పుడు సమయం మారాల్సింది. వ్యవస్థ మారాలి. మనం మారాలి. అప్పుడు మాత్రమే క్రీడలు నిజమైన ఉత్సవాలుగా నిలుస్తాయి.

# ఐపీఎల్‌లో విజేతలెవరు? పరాజితులెవరు?

**డా. ముచ్చుకోట సురేష్ బాబు,**
**9989988912**

■ ఆట మీద అభిమానం శవపేటిక అయ్యింది ■ చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట హృదయ విచారకరం
■ విపరీతమైన ట్రాఫిక్ జాం కల్గించే వారిది అభిమానమా లేక దేశ భక్తా?
■ క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం ప్రోత్సహించడం పాలకులకు తప్పని సరి
■ కానీ విద్యార్థుల ఏకాగ్రతకు భంగం కలిగేట్లు షెడ్యూల్ ఉంటే మార్పులు చేయరా?

బెంగళూరు జట్టు ఐపీఎల్ విజేత అయినందుకు కర్ణాటకలో సెలవు ప్రకటించిన ప్రభుత్వం సాయంత్రానికి వారిని ఘనంగా సత్కరించింది. క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్ టాప్ మల్టీ ఆక్సిల్ బస్సు లో హెచ్ఏయల్ నుంచి విధానసభ వరకు ఊరేగించింది. విధానసభ దగ్గర సన్మానం జరుగుతున్న సమయంలో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలో పదుకొండు మంది చనిపోయారు వందలాది మంది గాయపడ్డారు. అక్కడ గెలిచింది ప్రపంచ కప్పు కాదు, కనీసం ఒక దేశం పై గెలిచిన సిరీస్ కాదు. నానాజాతి సమితి లాగా ఒక జట్టు మరొక జట్టు మీద గెలిచింది. జట్టు స్పాన్సరర్ల కర్ణాటక వారు కాదు, అందులో ఆటగాళ్లు కర్ణాటక వారు కాదు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో, ఆర్సీబీ జట్టులో కర్ణాటక చెందిన వారు అంతే ఉన్నారు. జట్టులో కెప్టెన్ మొదలుకొని ఉన్నవారందరూ ఇతర రాష్ట్రాలు ఇతర దేశాల ఆటగాళ్లే. ఆర్సీబీ గెలిచింది పంజాబ్ కింగ్స్ మీద. పంజాబ్ కింగ్స్ లో కూడా ఇలాంటి నానా జాతి సమితి. ఒకప్పుడు గతంలో భారత జట్టు పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్ట్ ఇండీస్, ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా జట్టుపై గెలిచింది అంటే దానికొక అర్థం ఉండేది. ఉదయం నుంచి బెంగళూరు విధుల్లో ఆర్సీబీ జట్టు టీ షర్ట్ ధరించి విచిత్రమైన జెండా పట్టుకొని బండి సైలెన్సర్ తీసి ట్యాటోస్ ధరించి విన్యాసాలు చేసుకుంటూ పది రూపాయల పాప్ కార్న్ రెండువందలు, పది రూపాయల టీ వంద రూపాయలు పెట్టి కొని దారిన వచ్చి పోయే వారికి ఇబ్బంది కలుగజేస్తూ నిత్యం ట్రాఫిక్ జాం కల్గించే వారిది అభిమానమా లేక దేశ భక్తా? ఎందుకింత అత్యుత్సాహం, పాకిస్తాన్ లో శత్రు స్థావరాలను నేలమట్టం చేసిన సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ కు ఇంతటి ఆదరణ లేదు. వారిని ట్రోలింగ్ చేయడం దూషించడం, లేదా దూషించిన మౌనంగా ఉండటం వీరి దేశభక్తి. ఐపీఎల్ అనేది భారతదేశంలో ఒక ప్రొఫెషనల్ ట్వంటీ 20 క్రికెట్ లీగ్. ఇది 2008లో బిసిసిఐ స్థాపించబడింది. ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన లాభదాయకమైన క్రికెట్ లీగ్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ప్రతి సంవత్సరం ఉష్ణోగ్రత నలభై దాటినప్పుడు, విద్యార్థులకు టర్మ్ ఎండ్ పరీక్షలు ఉన్నప్పుడు, నీట్, ఎంసెట్, తదితర పోటీ పరీక్షలు ఉన్నప్పుడు టోర్నమెంట్ జరుగుతుంది. ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ వరకు జరుగుతుంది. ఐపీఎల్ యొక్క ఉద్దేశ్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదిక అందించడం, భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం. విద్యార్థుల ఏకాగ్రతకు భంగం కలిగేట్లు షెడ్యూల్ ఉంది. అలాగే ప్రతికూల వాతావరణంలో పోటీలు పెడుతున్నారు. నిరంతర విమర్శలు ఉన్నప్పటికీ, ఇది గరిష్ట సంఖ్యలో వీక్షకులను సంపాదించుకో కలిగింది. భారతదేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్ అనేది గుర్రపు పందెం లాంటిది, బెట్టింగ్ చాలా వరకు చట్టవిరుద్ధం. క్రీడలు బెట్టింగ్ అనేది రాష్ట్రాల చట్టాలపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం క్రికెట్తో మరే ఇతర దేశంతో పోల్చలేని ప్రేమను కలిగి ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్పై బెట్టింగ్ అన్నింటినీ మించి పోయింది. ఐపీఎల్ ఇప్పుడు ఎవరి నోట విన్నా ఇదే మాట . చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ చర్చించుకుంటున్న ఆట క్రికెట్.




క్రికెట్ పిచ్చి ఉన్న ఆటగాళ్లు, ఐపీఎల్ మ్యాచ్ల నేపథ్యంలో టీవీలకే అతుక్కుపోతున్నారు. మరోవైపు పందెం రాయుళ్లు సందట్లో సడేమియా అనే చందంగా ఒకవైపు క్రికెట్ను ఆస్వాదిస్తూనే మరోవైపు తమదైన శైలిలో బెట్టింగ్ కాస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న ఈ బెట్టింగ్లో కోట్లాది రూపాయలు చేతులు మారుతు న్నట్లు తెలుస్తోంది. చాలా మంది యువకులు ఈ బెట్టింగ్ బారిన పడి నష్టపోయి ఆర్థికంగా చితికిపోయి చివరికి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇరవై శాతం కాలేజీ పిల్లలు, యువత బెట్టింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకుని బెట్టింగ్ పాల్పడుతున్నారు. గత పది పదిహేనేళ్ల క్రితం మొదలైన ఈ క్రికెట్ బెట్టింగ్ వ్యసనం, మొదట్లో కేవలం ఇండియా టీమ్ ఆడే మ్యాచ్ లకు మాత్రమే ఉండేది. రాను రాను ఇది మరింత ముదిరి పాకాన పడింది. ముఖ్యంగా టి–20 మ్యాచ్ లు ప్రారంభమైనప్పటి నుంచి బెట్టింగ్ జాఢ్యం ఊపందుకుంది. దీనికి తోడు అగ్నికి ఆజ్యం పోసినట్లు ఐపిఎల్ యువతను మరింత కట్టి పడేసింది. ఒకే సీజన్ లో వరసగా సుమారు 80 కి పైగా మ్యాచ్ లు జరుగుతుండటంతో బెట్టింగ్ ల జోరుకు అడ్డుకట్ట అనేది లేకుండా పోయింది. బెట్టింగ్లకు బానిసలుగా మారిన చాలా మంది అమా యకు లు ఆర్థికంగా నష్టపోవడం కాకుండా, తమ కుటుంబాలు చిన్నా భిన్నం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీతో క్రికెట్లో గెలుపోటములపై వారు పందాలు కాస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో యువతకు అధునాతన సెల్ఫోన్లు, ల్యాప్టాప్లు అందుబాటులో ఉండడంతో గుట్టచప్పుడు కాకుండా యువత ఆన్లైన్ ద్వారా బెట్టింగులకు పాల్పడు తున్నారు. క్రికెట్ బుకీలను పరిచయం చేసుకుంటున్న యువత వారి ప్రోత్సాహంతో బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. డబ్బు దొరకనప్పుడు దొంగతనాలకు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్లో భాగంగా పందేలు కాసేవారు బుకీల వద్ద కోడ్ భాష వినియోగిస్తూ అనుమానం రాకుండా కొనసాగిస్తున్నారు. బుకీల దగ్గర రిజిస్టర్ అయిన నెంబర్ నుంచి ఫోన్ రాగానే స్పందిస్తున్న యువత బెట్టింగుకు మొగ్గు చూపుతున్నారు. బెట్టింగ్ రాయుళ్లు వాడే భాషలో 'లెగ్ 'అనే పదం కీలకమైంది. ఎన్ని లెగ్గులు తీసుకుంటే లెక్క ప్రకారం అంత మొత్తం చెల్లించాలనేది దాని అంతరార్థం. అలాగే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్న జట్టుపై పందెం కాసేందుకు 'ప్లేయింగ్ ' అని, తక్కువ అవకాశాలున్న జట్టుపై పందెం కాసేందుకు 'ఈటింగ్ ' అనే పదాలను ఉపయోగిస్తారని సమాచారం. మ్యాచ్ జరిగే రోజున అప్పటికప్పుడే ఆన్లైన్ ద్వారా లావాదేవీలు జరుపుతూ యువత బెట్టింగ్ లో పాల్గొంటున్నారు. క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తూ ఉన్నారు. అయినా కొంతమంది మాత్రం బెట్టింగ్లనే వృత్తిగా సాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెట్టి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాల. దేశంలో పందెం వేయడానికి ఇతర ప్రసిద్ధ క్రీడలు బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్బాల్ ఫుట్బాల్ వంటి అంతర్జాతీయ క్రీడలు. ఫలితం యొక్క అనిశ్చితి క్రీడ యొక్క ఆకర్షణలో ముఖ్యమైన భాగం. ఫలితం ముందుగా నిర్ణయించబడితే, క్రీడల సమగ్రత పోతుంది, దానితో ఎక్కువ భాగం అర్థం అభిమానులను ఆకర్షిస్తుంది. మ్యాచ్ ఫిక్సింగ్ అనేది క్రీడకు పెద్ద ముప్పుగా ఉంది. ఆన్లైన్ జూదం యొక్క ఆగమనం ఆర్థిక లాభం కోసం మ్యాచ్ ఫిక్సింగ్ ప్రమాదాన్ని పెంచింది. ప్రపంచ జూదం పరిశ్రమ యొక్క భారీ స్థాయి వ్యవస్థీకృత నేరాలకు ఆకర్షణీయంగా ఉంది అలాగే పందెం రకాల పరిధి పెరిగింది. లోపల తప్పుడు సమాచారం. అటువంటి జూదం ఫిక్సింగ్ కారణంగా అవినీతి కూడా పెరిగింది, ఇది వృత్తిపరమైన క్రీడ భవిష్యత్తుకు ప్రాథమిక ప్రపంచవ్యాప్త ముప్పు. స్పోర్ట్స్ బెట్టింగ్ చట్టం అనేది గందరగోళంగా సంక్లిష్టమైన అంశం ఎందుకంటే ప్రతి దేశానికి స్పోర్ట్స్ బెట్టింగ్కు సంబంధించి దాని స్వంత చట్టాలు ఉన్నాయి. ఈ చట్టంలో ఎక్కువ భాగం కచ్చితంగా ఏది చట్టబద్ధమైనది, ఏదికాదో స్పష్టం చేయడంలో విఫలమైంది. గుర్రపు పందాలపై బెట్టింగ్లు మినహా భారతదేశంలో క్రీడలు బెట్టింగ్లు ప్రధానంగా చట్టవిరుద్ధం. ఇతర క్రీడలు వ్యక్తిగత రాష్ట్రాల చట్టాలు లేదా భారతదేశం సాధారణ చట్టాల పై ఆధారపడి ఉంటాయి. భారతదేశంలో ఎక్కువ భాగం పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ 1867, టెక్నాలజీ యాక్ట్ 2000 కి లోబడి ఉంది. ఆ చట్టాల ప్రకారం స్పోర్ట్స్ బెట్టింగ్ అనుమతించబడదు కానీ ఒక్కో రాష్ట్రానికి వారి స్వంత చట్టాలు రూపొందించుకునే హక్కు ఉంటుంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ (1867) ప్రకారం, భారతదేశంలో అన్ని రకాల జూదాలు చట్టవిరుద్ధం. ఇప్పుడు బెట్టింగ్ అనేది సర్వాంతర్యామి గా మారింది. ఐపీఎల్ మ్యాచ్ల సందర్భంగా దేశంలో క్రికెట్ బెట్టింగులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇది చాలదన్నట్లు పలు నిషేధ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ అగ్రతారల ప్రచారం మరోవైపు. జిల్లా కేంద్రాలతో పాటు మండల గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ దందా ఊపందుకుంది. ఐపీఎల్ బెట్టింగ్ ఇంతకు ముందు నగరాలకే పరిమితం కాగా ప్రస్తుతం పల్లెలకు కూడా పాకింది. జిల్లా కేంద్రంలో లాడ్జ్ లో అద్దెకు తీసుకుని బెట్టింగ్ ఆడుతున్నారు. గూగుల్ టేక్ ద్వారా ఎక్కువగా డబ్బు మార్పిడి జరుగుతున్న ప్రాంతాలను గుర్తిస్తే ప్రధాన విద్యా సంస్థలు, అసంఘటితంగా ఉన్న డ్రైవర్లు, కూలి పనులు చేసుకునేవారు, కార్మికులు డబ్బు సులభంగా సంపాదించాలని కోరిక బెట్టింగ్ బారిన పడుతున్నారు.

# రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆగదు

ఇద్దరు దేశాధి నేతలు యుద్ధం వైపే మక్కువ చూపుతున్నట్లు ఉన్నారు. ఒకరి అంగీకారం మరొకరికి సమ్మతం కావడం లేదు. ఒకరు నెల రోజులు కాల్పుల విరమణ అంటే, మరొకరు కేవలం రెండు, మూడు రోజులే అంటుంది. ఇలా పరస్పర బేషాజాలు పోతే ఎవరికైనా విసుగు వస్తుంది. అందుకే నేమో ఉక్రెన్ మునుపెన్నడు లేని దాడులు చేసింది. ఆ దాడిలో రష్యా నష్టపోయినా సరైన వివరణ ఇవ్వడం లేదు.రష్యాను కోలుకోలేని దెబ్బ తీశామని జెలెన్ స్కి వ్యాఖ్యానించాడు. ఈ దిశలో ఆ దేశ సెక్యూరిటీ సర్వీస్ చీఫ్ మాలిక్ ను అభినందించాడు. రష్యా పై అతి పెద్ద దాడి చేసిన ఉక్రెన్ ఇది తమ అతి పెద్ద విజయం అని పేర్కొంది. ఇలా ఒకరి భూభాగాల నుంచి మరొకరు దాడి చేసుకుంటున్న తరుణంలో ఇస్తాంబుల్ లో శాంతి చర్చలు ఫలితాలు ఇవ్వలేదు. ఉక్రెన్ ముప్పై రోజులు కాల్పుల విరమణ అంటే రష్యా ససేమిరా అంటోంది.అయితే ఒక అంగీకారం కుదరడం యుద్ధం ఆగిపోతుందనే ఆశ మిణుకు, మిణుకు మంటోంది. అదేమంటే యుద్ధ ఖైదీల మార్పిడి, యుద్ధంలో మరణించిన వారి మృత శరీరాలను అప్పగింత లో ఒక్కటే అంగీకారం కుదిరింది.ఈ విషయం ఉక్రెన్ రక్షణ మంత్రి ఉమెరోవ్ చెప్పడం ముదావహం. కాని ఆదివారం ( జూన్ 1) నాటి దాడులలోఆపరేషన్ స్పైడర్ వెబ్ కు ప్రతిగా రష్యా భీకర దాడులు చేస్తోంది. అందుకు ఉక్రెన్ మేము ఆదివారం చేసిన దాడులలో దాదాపు ఒక వెయ్యి మంది కి పైగా రష్యా సైనికులు మరణించారని చెప్పటం గమనార్హం. దీనిపై రష్యా పెదవి విప్పక పోవటం అనుమానాలకు తావిస్తోంది. ఇలా కాల్పులు, ప్రతి కాల్పుల తో ఇక శాంతి చర్చలకు అవకాశం ఎక్కడ ఉంటుంది? రెండు దేశాల మధ్య యుద్ధం ఆగిపోతుంది అనేది ఇప్పట్లో జరిగేది కాదు. ఏదయినా అద్భుతం జరిగితే తప్పా. అటు ఉక్రెన్ కు ఇటు రష్యాకు ఎవరు శాంతి చర్చలు జరిపిన ఫలితం శూన్యం. ఒక వేళ భారత్ మాత్రం నడుం బిగిస్తే యుద్ధం ఆగిపోయే అవకాశం ఉండొచ్చు. కాని భారత్, పాక్ మధ్య పోరా పొచ్చలు రావడంతో భారత్ మిన్న కుండి పోయింది. భారత్ చెబితే రష్యా వినాల్సిందే. ఎందుకంటే ఇరు దేశాల మధ్య మైత్రి అటువంటిది. నేను అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆపుతానని చెప్పిన అమెరికా అధ్యక్షుడి మాటలు నీటి మూటలే అయ్యాయ్. ఇక భారత్ అలస్యం చేయకుండా రంగం లోకి దిగాలి. రష్యా, ఉక్రెన్ శాంతి చర్చలలో ప్రధాన భూమిక పోషించాలి. అంతర్జాతీయ పరంగా భారత్ పేరు మర్మోగుతుంది. పాక్ పై నిఘా పెట్టే భారత్,రష్యా, ఉక్రెన్ యుద్ధం తీవ్రం కాకుండ నిరోధించవలసిన ఆవశ్యకత ఉంది. యుద్ధం త్వరలోనే ఆగుతుందని భారత్ విజయం సాధిస్తుందని ఆశీద్దాం.లేకపోతే దేవుడే యుద్ధం ఆపాలి.

**...... కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.**

# బిజినెస్

## క్లీన్ ఎయిర్ మిషన్కు పేటీఎం ఫౌండేషన్ మద్దతు

భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు మొబైల్ చెల్లింపులు, క్యూఆర్ కోడ్లు మరియు సౌండ్బాక్స్ యొక్క మార్గదర్శకుడు, పేటీఎం (వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), నేడు పేటీఎం ఫౌండేషన్ మద్దతుతో యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్ సహకారంతో ఎయిర్ క్వాలిటీ యాక్షన్ ఫోరం యొక్క రెండవ దశను ప్రారంభించినట్లు ప్రకటించింది. సహకారాన్ని పెంపొందించడం, అవగాహనను పెంచడం మరియు స్కేలబుల్, టెక్నాలజీ-నేతృత్వంలోని పరిష్కారాలను ప్రారంభించడం ద్వారా భారతదేశం యొక్క క్లీన్ ఎయిర్ మిషన్కు మద్దతు ఇవ్వడం ఈ చొరవ లక్ష్యం.

గాలి నాణ్యతను మెరుగుపరచడానికి వినూత్నమైన మరియు స్కేలబుల్ జోక్యాల అమలును ప్రారంభించడానికి ఈ దశ సాంకేతికత, రియల్-టైమ్ డేటా మరియు బహుళ-రంగ భాగస్వామ్యాలను ఉపయోగిస్తుంది. ఇది భారతదేశ జాతీయ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ అమలును బలోపేతం చేసే విస్తృత లక్ష్యంతో సమలేఖనం చేయబడింది, ఇది విధాన-స్థాయి ప్రణాళిక మరియు ఆన్-గ్రౌండ్ అమలు రెండింటికీ మద్దతు ఇస్తుంది.




"వాయు కాలుష్యం మనలో ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తుంది - మన ఇళ్లలో, మన వీధుల్లో మరియు మన పిల్లల జీవితాల్లో. ఈ చొరవ పరిశుభ్రమైన గాలిని ఉమ్మడి ప్రాధాన్యతగా మార్చడానికి సైన్స్, టెక్నాలజీ మరియు అవగాహన కలిసి వచ్చే సమాచారంతో కూడిన చర్యను ప్రారంభించే దిశగా ఒక అడుగు. గాలి నాణ్యతను మెరుగుపరచడానికి పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను మేము విలువైనవిగా భావిస్తున్నాము మరియు ఈ వేదిక క్రియాశీల సహకారం మరియు పౌరుల నిశ్చితార్థాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆ ప్రయత్నాలను బలోపేతం చేయగలదని మరియు మద్దతు ఇవ్వగలదని ఆశిస్తున్నాము" అని పేటీఎం వ్యవస్థాపకుడు %ఁ% సీఈఓ విజయ్ శేఖర్ శర్మ అన్నారు.

## బీమాను మరింత అందుబాటులోకి తెచ్చిన ఎస్బీఐ లైఫ్




ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, తెలంగాణలో కొత్త బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలోని వినియోగదారులకు బీమాను మరింత అందుబాటులోకి తెచ్చింది. కేవలం జీవితాలకే కాకుండా జీవనోపాధులకు కూడా భద్రత కల్పించే అవసర-ఆధారిత బీమా పథకాలతో అందరికీ సాధికారత కల్పించాలన్న కంపెనీ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. సికింద్రాబాద్ లో ఏర్పాటైన కొత్త శాఖను ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ రీజనల్ డైరెక్టర్ అభిషేక్ కర్ మజుందార్ ప్రారంభించారు. ఆర్ఎం ఏజెన్సీ పి. వంశీధర్ రెడ్డిబీ డిఆర్ ఎం బి. సాయి బాబా మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాక్స్ ఫ్యాషన్ ట్రాపికల్ కలెక్షన్ విడుదల

**ముంబయి** - అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగిన సంస్థ డిస్నీ. అలాంటి డిస్నీ యొక్క లిలో స్టిచ్ యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రేక్షకులు. అలాంటి షో రిలీజ్ కు ముందు, మాక్స్ ఫ్యాషన్ యొక్క లేటెస్ట్ కలెక్షన్ ను పిల్లలు, టీన్స్ యువత కోసం ఆవిష్కరించింది. ఈ ఉత్తేజకరమైన కొత్త కలెక్షన్ ట్రాపికల్ ఛార్మ్ ని మరియు ఐల్యాండ్ స్పిరిట్ ను ఆవిష్కరిస్తుంది. ఇది అభిమానులకు లేటెస్ట్ మరియు ఉల్లాసభరితమైన స్టైల్స్ ని అందిస్తుంది.




"మేము దాదాపు ఒక దశాబ్దం క్రితం మా మొదటి డిస్నీ-థీమ్ డ్ కలెక్షన్ ను ప్రారంభించాము. మేము ఎల్లప్పుడూ డిస్నీ యొక్క టైంలెస్ కథల నుండి ప్రేరణ పొందుతాము" అని అన్నారు మాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా. ఆయన మాట్లాడుతూ... "క్లాసిక్ నుండి ప్రేరణ పొందడం ఎల్లప్పుడూ మా యువ వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది. మా తాజా 'లిలో స్టిచ్-థీమ్డ్ కలెక్షన్ డిస్నీతో మా బలమైన సృజనాత్మక సహకారానికి నిదర్శనంగా నిలుస్తుంది." అని అన్నారు ఆయన.

"సేలర్ నేతృత్వంలోని లైసెన్సింగ్ ఎన్నో ఏళ్లుగా మాక్స్ ఫ్యాషన్ నుండి అత్యుత్తమ కలెక్షన్ లను ప్రేరేపించింది. వారు ప్రజాదరణ పొందిన పాత్రలను ఫ్యాషన్ లోకి చొప్పించడం, ఆ సృజనాత్మకత నైపుణ్యాన్ని వినియోగదారుల కోసం తీసుకురావడం వల్ల పెరుగుతున్న అభిరుచిని నిజంగా అందరూ ఇష్టపడతారు. ఇది జట్టుకట్టడానికి మరియు ప్రేక్షకులను పెద్ద, సృజనాత్మక మరియు ధైర్యమైన మార్గాల్లో నిమగ్నం చేయడానికి మాకు ఉత్తేజకరమైన అవకాశాలను అందిస్తుంది" అని అన్నారు డిస్నీ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ ఇండియా డైరెక్టర్ ప్రియా నిజారా.

## యూనివర్సిటీలకు ఎన్ ఐ ఏటి చేయూత



నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మార్గదర్శకత్వంలో భారతదేశ విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ మార్పులో యూజీసీ, ఎన్ ఐ సిటిఈ సంస్థలు విద్యను నైపుణ్యానికి పెద్దపీట వేసేలా మార్చేందుకు ఎంతగానో కృషి చేస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈ ఆశయాన్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి నెక్స్ట్‌వ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీస్ (ఎన్ ఐ ఏటి ) ప్రారంభించిన యూనివర్సిటీ భాగస్వామ్య మోడల్ ని భారతదేశంలోని పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నాయి. నైపుణ్య ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా అనుకరించదగినదిగా ఈ మోడల్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

"విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం" అని నెక్స్ట్‌వ్ ఎన్ ఐ ఏటి కో ఫౌండర్ మరియు సీఈవో రాహుల్ అత్తులూరి అన్నారు. "ఒకవైపు యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ను తమదైన విధంగా కొనసాగిస్తుంది. మరోవైపు విద్యార్థులు ఇండస్ట్రీకి సిద్ధమవ్వడానికి అవసరమైన ప్రతిదీ హ్యాండ్స్-ఆన్ స్కిల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్రాక్టీషనర్ల నుండి సెషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్ ఇలా కావలసిన అన్నింటిలో ఎన్ ఐ ఏటి తోడ్పాటునందిస్తుంది." అని తెలిపారు.

## లక్ష యూనిట్ల రిటైల్ అమ్మకాల మార్కును దాటిన ఏథర్ రిజ్టా



**బెంగళూరు** : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు అయిన ఏథర్ ఎనర్జీ లిమిటెడ్, దాని ఫ్యామిలీ స్కూటర్, రిజ్టా, ను విడుదల చేసిన సంవత్సరంలోనే ఒక లక్ష యూనిట్ల రిటైల్ అమ్మకాల మైలురాయిని అధిగమించినట్లు వెల్లడించింది. ఏప్రిల్ 2024లో విడుదల చేసినప్పటి నుండి, రిజ్టాకు భారతదేశ వ్యాప్తంగా ఫ్యామిలీ స్కూటర్ కొనుగోలుదారుల నుండి అపూర్వమైన స్పందన లభించింది, ఇది ఏథర్ మార్కెట్ వాటాలో గణనీయమైన వృద్ధికి దోహదపడింది.

ఈ మైలురాయి గురించి ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్నీత్ ఫోకెలా మాట్లాడుతూ, "రిజ్టాకి ఒక లక్ష యూనిట్ల మైలురాయిని చేరుకోవడానికి మాకు సంతోషం గా ఉంది. భారతీయ కుటుంబాల అవసరాలను తీర్చడంపై దృష్టి సారించి ప్రాథమిక స్థాయి నుండి నిర్మించబడిన రిజ్టా, మా పరిధిని విస్తరించడంలో , విస్తృతశ్రేణిలో కస్టమర్లతో కనెక్ట్ అవ్వడంలో కీలక పాత్ర పోషించింది. ఇది కుటుంబ స్కూటర్కు అవసరమైన ప్రతిదాన్ని అంటే , ఏథర్ యొక్క ప్రసిద్ధ చెందిన గొప్ప డిజైన్తో స్మార్ట్ చేయబడిన విశాలమైన , సౌకర్యవంతమైన సీటు, తగినంత నిల్వ, భద్రతా అంశాలు మరియు రోజువారీ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి విశ్వసనీయతను ఆచరణాత్మకంగా మిళితం చేస్తుంది. విడుదల చేసినప్పటి నుండి ఒక సంవత్సరం కంటే తక్కువ సమయంలోనే పలు రాష్ట్రాలలో మా మార్కెట్ వాటాను గణనీయంగా పెంచుకోవడానికి, మా వినియోగదారుల ప్రొఫైల్ను విస్తరించడానికి మరియు గతంలో మా కార్యకలాపాలు పరిమితంగా ఉన్న రాష్ట్రాలలో మా వాహనాల స్వీకరణను వేగవంతం చేయడానికి రిజ్టా మాకు సహాయపడింది. జూన్ 2024 నుండి దేశవ్యాప్తంగా వాణిజ్య విక్రయాలు ప్రారంభమయ్యాయి.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ ఐటీ, ఫార్మా షేర్లలో కొనుగోళ్లతో సూచీలు దూసుకెళ్తున్నాయి. ఆర్బీఐ కీలక వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనాలు, విదేశీ సంస్థాగత మదుపర్లు తిరిగి కొనుగోలు దారులుగా నిలవడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు పరుగులు పెడుతున్నాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ మొదలు పెట్టినప్పటికీ ప్రస్తుతం భారీ లాభాల్లో కొనసాగాయి.



ఇంట్రాడేలో సెన్సెక్స్ 800 పాయింట్లు పైగా లాభపడగా.. నిఫ్టీ 24,850పైన ట్రేడయింది. మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో సెన్సెక్స్ 614 పాయింట్ల లాభంతో 81,612 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 195 పాయింట్ల లాభంతో 24,819 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. ఎటర్నల్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, సన్ఫార్మా, ఎల్అండ్టీ, హెచ్సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ మాత్రమే నష్టాల్లో కొనసాగుతున్నాయి.

అమెరికా మార్కెట్లు బుధవారం ఫ్లాట్గా ముగిశాయి. నాస్డాక్ 0.32 శాతం, ఎస్ అండ్ పీ 500.. 0.01 శాతం లాభపడగా.. డోజోన్స్ 0.22 శాతం నష్టపోయింది. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.24 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్ 0.09 శాతం నష్టపోగా.. హాంగ్కాంగ్ 0.84 శాతం, షాంఘై 0.08 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు (FIIs) మూడు రోజుల అమ్మకాల తర్వాత బుధవారం కొనుగోలుదారులుగా నిలిచారు. నికరంగా రూ.1,076 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు (DIIs) నికరంగా రూ.2,567 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా నటి స్నేహ

భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ 'పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటిమణి స్నేహను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.




ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్ఠతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్ఠత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

# గ్రావ్టన్ మోటార్స్ తో హైపర్ ఎలక్ట్రిక్ ఒప్పందం

**హైదరాబాద్** : హైపర్ ఎలక్ట్రిక్ వచ్చే 24 నెలల్లో 10,000 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి హైపర్ ఎలక్ట్రిక్ గ్రావ్టన్ మోటార్స్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం, భారతదేశం అంతటా స్థిరమైన చివరి మైలు డెలివరీ ఫ్లీట్లను విస్తరించాలనే హైపర్ యొక్క దీర్ఘకాలిక లక్ష్యానికి బలమైన మద్దతును ఇస్తుంది. గ్రావ్టన్ మోటార్స్ భారతదేశంలో తొలి పూర్తి స్థాయి ఈవీ టెక్నాలజీ కంపెనీగా గుర్తింపు పొందింది. ఇది అన్ని భాగాల తయారీని స్వయంగా నిర్వహిస్తూ మంచి నాణ్యతను కలిగి ఉంది. వారి ఎలక్ట్రిక్ వాహనాలు అధిక పనితీరుతో, అగ్ని నిరోధకంగా మరియు దృఢంగా ఉంటాయి . ఇవి ప్రత్యేకంగా భారతీయ రహదారులకు మరియు గిగ్ వర్కర్ల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. హైపర్ అవసరాలకు ఇవి బాగా సరిపోవడంతో గ్రావ్టన్ ఉత్తమ భాగస్వామిగా మారింది. హైపర్ ఇప్పటికే స్విగ్గీ, జోమాటో, పోర్టర్ మరియు రాపిడో వంటి ప్రముఖ లాజిస్టిక్స్ మరియు డెలివరీ ప్లాట్ఫామ్లతో స్థిరమైన ఆర్డర్ ఒప్పందాలను కలిగి ఉంది.




గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు, పరశు రామ్ పాకా మాట్లాడుతూ "గ్రావ్టన్ మేము కేవలం ఈవీ లు తయారు చేయడం కంటే ఎక్కువ చేస్తాము - భద్రత, విశ్వసనీయత మరియు నిజమైన భారతీయ అవసరాలను ద్వారా నమ్మకాన్ని నిర్మిస్తాము. హైపర్తో మా భాగస్వామ్యం పూర్తిగా భారత్లో తయారైన, మన్నికైన మరియు అధిక పనితీరు గల ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా చివరి మైలు రైడర్లను శక్తివంతం చేయాలనే మా భాగస్వామ్య లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది." అన్నారు.

తల్లూరి సాయి రాహుల్, సీఈఓ, హైపర్ ఎలక్ట్రిక్ ఇలా అన్నారు, "గ్రావ్టన్ మోటార్స్తో మా భాగస్వామ్యం నాణ్యతతో కూడిన స్కేలింగ్కు మాకు విశ్వాసాన్ని అందిస్తోంది. వారి బైకులు ఫీల్డ్-టెస్ట్ చేయబడ్డాయి, పూర్తిగా భారత్లో తయారయ్యాయి, మరియు గిగ్ కార్మికుల దైనందిన అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా డిజైన్ చేయబడ్డాయి. పట్టణ చలనశీలతను డీకార్బనైజ్ చేయడంలో ఇది ఒక కీలకమైన ముందడుగు."

ఈ ఒప్పందం భారతదేశ %ఁ% ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశ. ఇది విస్తృతంగా అభివృద్ధి చెందే సమయంలో నిజమైన విలువను అందిస్తుంది, మరియు కొత్త అవిష్కరణలతో ప్రభావాన్ని సృష్టిస్తుంది.

# ఫార్చ్యూన్ ఇన్ ఫ్లుయెన్సర్ మాస్టర్ క్లాస్' టాప్ 25 విజేతలు

**నేషనల్:** ఏ డబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్ (గతంలో అదానీ విల్మర్ లిమిటెడ్) ప్రధాన బ్రాండ్ అయిన ఫార్చ్యూన్ ఫుడ్స్ తమ 25 ఏళ్ల విజయయాత్ర సందర్భంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఫిబ్రవరి 10న ప్రారంభించిన 'ఫార్చ్యూన్ ఇన్ఫ్లుయెన్సర్ మాస్టర్క్లాస్' డిజిటల్ క్యాంపెయిన్లో టాప్ 25 విజేతల కోసం దీన్ని నిర్వహించింది. భారతదేశవ్యాప్తంగా ఈ క్యాంపెయిన్కు విశేష స్పందన లభించింది. 50,000 మంది పైగా వర్ధమాన కలినరీ కంటెంట్ క్రియేటర్లు ఇందులో నమోదు చేసుకున్నారు. అహ్మదాబాద్లో జరిగిన సన్మాన కార్యక్రమంలో టాప్ 25 విజేతలకు సత్కారంతో పాటు, ఒక్కొక్కరికి ఫార్చ్యూన్ ఫుడ్స్ రూ. 2 లక్షల విలువ చేసే కంటెంట్ కొలాబొరేషన్ అవకాశాలు అందించబడ్డాయి.



'ఫార్చ్యూన్ ఇన్ఫ్లుయెన్సర్ మాస్టర్క్లాస్' క్యాంపెయిన్లో పాల్గొన్నవారికి నిపుణులతో శిక్షణ, అవకాశమైన సాధనాలు మొదలైనవి లభించడంతో పాటు, వారు తమ పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని ప్రదర్శించేందుకు వేదిక కూడా లభించింది. అలాగే, ప్రముఖ ఫుడ్ ఇన్ఫ్లుయెన్సర్ల నుంచి విలువైన సూచనలు పొందే అవకాశం కూడా దక్కింది. వీరిలో ఫుడ్ మ్యాజిక్ను చెందిన మేఘనా కామదార్ ఉన్నారు. దాదాపు నాలుగు నెలల పాటు సాగిన పలు దశల ఎంపిక ప్రక్రియలో మొదటి అసైన్మెంట్ అనంతరం టాప్ 250 వంటకాల కంటెంట్ క్రియేటర్లను బ్రాండ్ షార్ట్లిస్ట్ చేసింది. ఈ అస్సైన్మెంట్లను మాస్టర్చెఫ్ విజేతలు మరియు పోటీదారులు సహా ప్రఖ్యాత నిపుణుల బృందం పరిశీలించింది. వంటకంలో సృజనాత్మకత, కథారూపంలో వివరించే నైపుణ్యం నుంచి అధునాతన నైపుణ్యాలైన వీడియో ఎడిటింగ్, ఫ్రేమింగ్ స్టైల్, యానిమేషన్ వాడకం వరకు వివిధ అంశాల ఆధారంగా వారి ప్రతిభను అంచనా వేసింది. చివరికి, తుదిపరి దశల్లో టాప్ 25 మంది ఎంపికై, అహ్మదాబాద్లో జరిగిన మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్లో సన్మానించబడ్డారు.

# న్యూయార్క్ లో ఇండియన్ మెడ్ టెక్ స్టార్టప్ అరంగేట్ర వేడుకలు

**న్యూఢిల్లీ :** ప్రపంచ వేదికపై భారతీయ వైద్య సాంకేతిక పరిజ్ఞానం కోసం ఒక నిర్వచించదగిన ముందడుగులో, స్వదేశీ ఎస్ ఎస్ ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ సృష్టికర్తలు అయిన ఎస్ ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ - ఈరోజు న్యూయార్క్ నగరంలోని నాస్డాక్ మార్కెట్ సైట్లో ప్రారంభ గంట మోగించింది. కంపెనీ షేర్లు 'ఎస్ ఎస్ ఐఐ' అనే టిక్కర్ చిహ్నం కింద జాబితా చేయబడ్డాయి.




ఈ వేడుకకు ఎస్ ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ మరియు సీఈఓ, డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ నాయకత్వం వహించారు, కంపెనీ నిర్వహణ బృందం సభ్యులు, డైరెక్టర్ల బోర్డు, ముఖ్య సలహాదారులు మరియు ప్రత్యేక అతిథులు కూడా పాల్గొన్నారు. ఈ మైలురాయి భారతదేశానికి గర్వకారణం, అధునాతన వైద్య సాంకేతిక పరిజ్ఞానంలో దేశం పెరుగుతున్న నాయకత్వాన్ని నొక్కి చెబుతుంది మరియు భారతీయ సంతతికి చెందిన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలకు అపూర్వమైన కొత్త శకానికి మరియు అంతర్జాతీయ గుర్తింపుకు నాంది పలుకుతుంది.

## సోరియాసిస్ పై సన్ ఫార్మా టాప్-లైన్ ఫలితాలు

**ముంబై** - సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (దాని అనుబంధ సంస్థలు మరియు/లేదా అనుబంధ కంపెనీలతో కలిసి, "సన్ ఫార్మా")) ఈరోజు మోడరేట్ నుండి తీవ్రమైన సోరియాసిస్ కోసం ఎస్ సిడి 044 ( స్ఫింగోసిన్-1- ఫాస్ఫేట్ రిసెప్టర్ 1 అగోనిస్ట్) యొక్క భద్రత మరియు సామర్థ్యాన్ని అంచనా వేసే దశ 2 క్లినికల్ ట్రయల్ నుండి టాప్-లైన్ ఫలితాలను ప్రకటించింది.




16వ వారంలో ఫేజ్ 2 క్లినికల్ ట్రయల్ నుండి టాప్-లైన్ ఫలితాలు ఎగ్జిమా ఏరియా మరియు తీవ్రత సూచిక స్కోరు లో 75% మెరుగుదల యొక్క ప్రాథమిక లక్ష్యాన్ని చేరుకోకపోవడంతో, సన్ ఫార్మా అటోపిక్ డెర్మటైటిస్ కోసం ఎస్ సిడి -044 అధ్యయనాలను కూడా నిలిపివేస్తోంది. ఎస్ సిడి -044 దశ 2 అటోపిక్ డెర్మటైటిస్ అధ్యయనంలో 250 మంది ఉన్నారు మరియు ప్లేసిబోతో ఎస్ సిడి -044 యొక్క మూడు వేర్వేరు మోతాదులను పోల్చారు.

"క్లినికల్ ట్రయల్ యొక్క అగ్రశ్రేణి ఫలితాలతో మేము నిరాశ చెందినప్పటికీ, ఈ కీలకమైన క్లినికల్ ట్రయల్స్లో పాల్గొన్న సోరియాసిస్ మరియు అటోపిక్ డెర్మటైటిస్ రోగులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు మరియు నిర్వాహకులందరికీ మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము" అని సన్ ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్లోబల్ స్పెషాలిటీ డెవలప్మెంట్ హెడ్, మారెక్ హొంజారెంకో అన్నారు. స్తుంది.

## టాటా టీ చక్ర గోల్డ్ జెమిని టీ నాణ్యత అవగాహన




తెలంగాణలో ఎక్కువమంది అభిమానించే టీ బ్రాండ్ అయిన టాటా టీ చక్ర గోల్డ్ జెమిని, టీ నాణ్యత యొక్క ప్రాముఖ్యత మరియు కల్తీ లేదా రంగులు, టీ ఆకు వాసనలు వచ్చే రసాయనాలు కలిపి విడిగా విక్రయించే టీ వల్ల కలిగే సంభావ్య ప్రమాదాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడానికి ఒక కార్యక్రమాను ప్రారంభించుకుంది. విదేశవ్యాప్తంగా అనేక మార్కెట్లలో రసాయనిక రంగులు కలిపిన టీలు అందించటం సర్వసాధారణంగా మారింది. "టీ (తుది ఉత్పత్తి/తయారు చేసిన టీ) అప్పుడప్పుడు అనుమతించబడని అదనపు రంగు పదార్థాలను కలిగి ఉంటుంది, దీనిని కల్తీ టీ అని పిలుస్తారు. కృత్రిమ రంగులు కలిపిన టీ ఆకు ఉపయోగించి చేసిన టీ కారణంగా కలిగే సంభావ్య ఆరోగ్య ప్రమాదాల గురించి మరియు కల్తీ , కల్తీ లేని టీ మధ్య తేడాను ఎలా గుర్తించాలో తెలంగాణ వినియోగదారులలో అవగాహన కల్పించడానికి టాటా టీ చక్ర గోల్డ్ జెమిని ప్రయత్నిస్తోంది

టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ - ప్యాకేజ్డ్ బేవరేజెస్ (ఇండియా - దక్షిణాసియా) అధ్యక్షుడు పునీత్ దాస్ మాట్లాడుతూ, టాటా టీ చక్ర గోల్డ్ జెమిని వద్ద , మా నిబద్ధత గొప్ప నాణ్యత గల కప్పు టీని అందించడం కంటే ఎక్కువగా ఉంటుందనీ ఇది మా వినియోగదారుల భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడం వరకు విస్తరించింది. కల్తీ టీ వల్ల కలిగే ప్రమాదాల గురించి వినియోగదారుల ప్రజలకు అవగాహన కల్పించడం, వారికి సమాచారం అందించడం, తగిన సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకోవడంలో వారికి సహాయపడటం మా అవగాహన కార్యక్రమ లక్ష్యం. విశ్వసనీయమైన, అధిక-నాణ్యత గల ప్యాకేజ్ టీని ఎంచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ మా మిషన్లో చేరాలని మేము ప్రోత్సహిస్తున్నాము..." అని అన్నారు.

## వేదాంతు విద్యార్థి కి కర్ణాటకా లో మొదటి ర్యాంకు




వేదాంతు అనేది భారత దేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్ లలో అగ్ర ప్లాట్ఫామ్. అది ఈరోజు జె ఈ ఈ ఎడ్వాన్స్ 2025 లో తమ విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ని గొప్పగా తెలియజేస్తుంది. పెద్ద ర్యాంకులతో మరియు సంవత్సరం తరువాత సంవత్సరం నిలకడైన ఫలితాలతో ఈ సంవత్సరం వేదాంతు తన విజయాన్ని అత్యధిక నాణ్యత తో, వ్యక్తిగత అనుభవం తో మరియు ఫలితాలకు తగ్గట్టు విద్య తో తన విజయాన్ని కనబరచడం కొనసాగిస్తూ ఉంది. బెంగుళూరు కి చెందిన దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ ని సాధించారు మరియు అతను గణితం లో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా టాపర్ గా మొదటి ర్యాంక్ తో నిలిచారు. వేదాంతు యొక్క 3- సంవత్సరాల ఎక్కువ వ్యవధి బ్యాచ్ యొక్క విద్యార్థి అయిన దక్ష్ యొక్క సాటిలేని క్రమశిక్షణ, నిబద్ధత మరియు నమ్మకం నిజంగా ప్రేరణ ని కలిగిస్తాయి అలాగే తన కుటుంబంనుండి వ్యక్తి అయిన గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రభ్ సింగ్ కూడా లాంగ్ టర్మ్ బ్యాచ్ లో చదివిన ఎయిర్ 92 ని సాధించడం గర్వంగా ఉంది. కేంద్రీకృత ప్రయత్నం, స్థిరమైన శిక్షణ మరియు నిపుణుల మార్గదర్శక మార్గదర్శకత్వం నుండి పుట్టిన అద్భుతమైన ఫలితం.

ఈ విజయాలు విడివిడిగా సాధించినవి కావు . వేదాంతు విద్యార్థులు బలమైన, స్థిరమైన పనితీరును ప్రదర్శించారు, 8 మంది విద్యార్థులు టాప్ 100లో, 20 మంది టాప్ 500లో మరియు 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారు - ఇది వేదాంతు యొక్క వ్యక్తిగతీకరించిన, ఫలిత-ఆధారిత అభ్యాస పద్ధతి విజయాన్ని మరలా తెలియజేస్తుంది.

## 2024 సస్టైనబిలిటీ నివేదికను విడుదల చేసిన ఒప్పో




ఒప్పో తన 2024 సస్టైనబిలిటీ నివేదికను 54వ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విడుదల చేసింది. ఇప్పుడు దాని ప్రచురణలో ఐదవ సంవత్సరంలో ఉన్న నివేదిక, కంపెనీ 2022లో దాని కార్యకలాపాలలో కార్బన్ ఉద్గారాలలో గరిష్ట స్థాయికి చేరుకుందని ప్రకటించింది, దాని కార్యకలాపాలు మరియు ఉత్పత్తులను గ్రీన్గా మార్చడం 2050 నాటికి కార్బన్ తటస్థతను సాధించాలనే దాని నిబద్ధతకు అనుగుణంగా, ఒప్పో ఉద్గార తీవ్రతను తగ్గించడానికి కొత్త నమూనాలను చురుకుగా అన్వేషిస్తోంది. ఇది 2024లో స్కోప్ 1 - 2 ఉద్గారాలలో సంవత్సరానికి 3.2% తగ్గింపును సాధించింది, దాని దాదాపు 5,14,320 పరిణతి చెందిన చెట్ల వార్షిక సీక్వెస్ట్రేషన్ సామర్థ్యానికి సమానం చేసింది.



# 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు: జైరాం రమేశ్

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదన్నారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్కు వెళ్లనున్న నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.

పహల్గాం దాడిలో పాల్గొన్న ఇదే ఉగ్రమూక.. 2023 డిసెంబర్లో పూంఛ్లో, 2024 అక్టోబర్లో గుల్మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనికి ప్రతీకారంగా ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే.

# మొక్క నాటిన ప్రధాని మోడీ

**● ఏక్ పెడ్ మా కే నామ్ చొరవను బలోపేతం చేస్తాం ● ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ కింద అడవులను పెంచాలని సంకల్పించాం**
**● భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్లో మొక్కనాటిన ప్రధాని ● మహిళా శౌర్యం, ప్రేరణకు బలమైన చిహ్నంగా సిందూర మొక్క**

న్యూఢిల్లీః ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ గురువారం తన నివాసంలో 'సిందూర' మొక్కను నాటారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మహిళా శౌర్యం, ప్రేరణకు బలమైన చిహ్నంగా సిందూర మొక్క నిలుస్తుందని మోడీ పేర్కొన్నారు.

1971 యుద్ధంలో అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించిన మహిళల బృందం.. ప్రధాని మోడీకి సిందూర మొక్కను బహుకరించారు. ఇటీవల గుజరాత్ పర్యటనలో ఉండగా ఈ మొక్కను మహిళల బృందం ఇచ్చింది. వారి చర్యకు ముగ్ధుడనై తన నివాసంలో నాటుతానని వారికి హామీ ఇచ్చినట్లు మోడీ గుర్తుచేశారు.తాజాగా ఆ మొక్కను గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసంలో నాటారు. ఇటీవల భారతదేశం.. పాకిస్థాన్పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. తాజాగా నాటిన మొక్క కూడా దానికి సూచనగానే భావిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతి చర్యగా పాకిస్థాన్పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పురుషులను చంపి స్త్రీల సిందూరాన్ని తుడిచేశారు. అందుకోసమే.. ఆపరేషన్కు సిందూర్ అని పేరు పెట్టారు.ఇక ప్రపంచ వాతావరణ పరిరక్షణ కోసం ప్రతి దేశం స్వార్థానికి అతీతంగా ఎదగాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క ఇతివృత్తమని, గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా భారతదేశం దీనిపై నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రు.

ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ కింద ఆరావళి శ్రేణిని తిరిగి అడవులను పెంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా మోదీ ఎత్తి చూపారు.గ్రహం మీద అత్యంత పురాతనమైన వాటిలో ఒకటైన ఆరావళి శ్రేణి గుజరాత్, రాజస్థాన్, హర్యానా మరియు ఢిల్లీ వరకు విస్తరించి ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.ఈ ప్రాంతం బహుళ పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటుందని, వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హైలైట్ చేశారు.ఆరావళి శ్రేణి మరియు అంతకు మించి, సాంప్రదాయ నాటడం పద్ధతులతో పాటు, ముఖ్యంగా స్థల పరిమితులు ఉన్న పట్టణ మరియు సెమీ-పట్టణ ప్రాంతాలలో కొత్త పద్ధతులను ప్రోత్సహిస్తామని శ్రీ మోదీ అన్నారు. మేరీ లైఫ్ పోర్టల్లో మొక్కల పెంపకం కార్యకలాపాలను జియో-ట్యాగ్ చేసి పర్యవేక్షించనున్నట్లు మోదీ తెలిపారు.దేశంలోని యువత ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, గ్రహం యొక్క పచ్చదనాన్ని పెంపొందించడానికి దోహదపడాలని ప్రధానమంత్రి కోరారు."నేడు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు, మేము ప్రత్యేక చెట్ల పెంపకం డ్రైవ్తో ఏక్ పద్మాకె నాం చొరవను బలోపేతం చేసాము. ఢిల్లీలోని భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్లో నేను ఒక మొక్కను నాటాను. ఆరావళి శ్రేణి - ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ను తిరిగి అడవులను పెంచే మా ప్రయత్నంలో ఇది కూడా ఒక భాగం." అని అన్నారు. "ఆరావళి శ్రేణి మన గ్రహం మీద అత్యంత పురాతనమైనదని అందరికీ తెలుసు, ఇది గుజరాత్, రాజస్థాన్, హర్యానా మరియు ఢిల్లీలను కలిగి ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ శ్రేణికి సంబంధించిన అనేక పర్యావరణ సవాళ్లను తెరపైకి తెచ్చింది, వీటిని తగ్గించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ శ్రేణితో అనుసంధానించబడిన ప్రాంతాలను పునరుజ్జీవింపజేయడం మా దృష్టి. మేము సంబంధిత స్థానిక పరిపాలనలతో కలిసి పని చేయబోతున్నాము మరియు నీటి వ్యవస్థలను మెరుగుపరచడం, దుమ్ము తుఫానులను అరికట్టడం, థార్ ఎడారి తూర్పు వైపు విస్తరణను ఆపడం వంటి అంశాలపై దృష్టి పెట్టబోతున్నాము." "ఆరావళి శ్రేణి మరియు అంతకు మించి, సాంప్రదాయ నాటడం పద్ధతులతో పాటు, ముఖ్యంగా స్థల పరిమితులు ఉన్న పట్టణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో కొత్త పద్ధతులను మేము ప్రోత్సహిస్తాము. మేరీ లైఫ్ పోర్టల్లో తోటల పెంపకం కార్యకలాపాలను జియో-ట్యాగ్ చేసి పర్యవేక్షించబడతాయి. ఈ ఉద్యమంలో పాల్గొని మన గ్రహం యొక్క పచ్చదనాన్ని పెంచుకోవాలని మన దేశంలోని యువతకు నేను పిలుపునిస్తున్నాను." అని అన్నారు మోడీ.






**ఈ-బస్సులను ప్రారంభించిన ప్రధాని మోదీ**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం (జూన్ 5) ఢిల్లీలో 200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.సుస్థిర అభివృద్ధి మరియు పరిశుభ్రమైన పట్టణ చలనశీలతను పెంచే లక్ష్యంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన చొరవ కింద ఈ-బస్సులను ప్రారంభించారు.ఈ చొరవ పరిశుభ్రమైన మరియు ఆకుపచ్చని ఢిల్లీని నిర్మించడానికి దోహదపడుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ చర్య ఢిల్లీ ప్రజలకు 'జీవన సౌలభ్యాన్ని' కూడా మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు.



# అమెరికాలో వలసదారుల వేట

**● ఒకే రోజు 2,200 మంది అరెస్ట్**
**● పత్రాలు లేకుండా అమెరికాలోకి వచ్చిన వారి గుర్తింపు**
**● ఇది ఐసీఈ డిపార్ట్మెంట్ చరిత్రలోనే ఓ రికార్డ్**



వాషింగ్టన్ : అమెరికా లో రికార్డు స్థాయిలో అరెస్టులు చోటుచేసుకొన్నాయి. ఒకేరోజు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ) అధికారులు 2,000 మందికి పైగా అరెస్టు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ట్రంప్ సహాయకులు స్టీఫెన్ మిల్లర్, హెూమ్ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నియోమ్ ఇటీవలే ఐసీఈ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రోజుకు 3,000 మంది వలసదారులను అరెస్టు చేయాలని చెప్పారు. మంగళవారం ఒక్కరోజే 2,200 మందిని అదుపులోకి తీసుకొన్నారని ఎన్బీసీ న్యూస్ పేర్కొంది. ఇది ఐసీఈ డిపార్ట్మెంట్ చరిత్రలోనే ఓ రికార్డ్. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు ఐసీఈ అధికారులు ఆల్టర్నేటివ్ టు డిటెన్షన్ (ఏటీడీ) ప్రోగ్రామ్ కింద నమోదు చేసుకొన్న వారిని లక్ష్యంగా చేసుకొన్నట్లు తెలుస్తోంది. పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించిన వ్యక్తుల కారణంగా సమాజానికి ఎలాంటి ముప్పు లేకపోతే.. వారిని యాంకిల్ మానిటర్లు, స్మార్ట్ఫోన్ యాప్లు, ఇతర జియోలొకేషన్ పరికరాలతో గమనిస్తుంటారు. వారు తరచూ ఐసీఈ కేంద్రాల్లో హాజరు కావాల్సిఉంటుంది.ప్రస్తుతం అధికారులు ఏటీడీలో నమోదైన వలసదారులను ఐసీఈ ఆఫీస్లో హాజరుకావాలని పెద్దఎత్తున సందేశాలు పంపిస్తున్నారు. వారు రాగానే అరెస్టు చేస్తున్నారు. వీరికి బేడీలు వేసి కార్లలో తరలిస్తున్నారు. ఇలా హాజరయ్యేవారిలో చాలామంది అధికారులు నిర్దేశించినప్పుడల్లా గడువు తప్పకుండా ఐసీఈ కేంద్రాల్లో హాజరైన వారున్నారు. ఇక గతంలో ఐసీఈ పిలుపు వచ్చినా హాజరుకాని వారుంటే మాత్రం.. అలాంటివారు డిపోర్టేషన్ ముప్పును ఎదుర్కొంటున్నారు. దీనిపై ఐసీఈ ప్రతినిధి మాట్లాడుతూ "తాజాగా తాము అరెస్టు చేసిన వారిని ఈ ప్రోగ్రామ్ నుంచి తొలగించాలని ఇమిగ్రేషన్ జడ్జి గతంలో ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు వాటిని అమలుచేస్తున్నాం" అని పేర్కొన్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మిలియన్ల కొద్దీ వలసదారులను వెనక్కి పంపిచేస్తానని హామీ ఇచ్చారు. కానీ, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం ఐసీఈకి సాధ్యం కాదని ఆ సంస్థ మాజీ అధికారి పేర్కొన్నారు. గణాంకాల ప్రకారం ఈ సంస్థ ప్రస్తుతం 20,000 యాంకిల్ మానిటర్లను వినియోగిస్తోంది. వీటిని ధరించిన వారందరూ అధికారుల ఎదుట హాజరైనప్పుడు అరెస్టులు చేస్తున్నారు. ఈ చర్యలతో పత్రాలు లేకుండా వచ్చిన చాలామంది వలసదారుల్లో భయం రేకెత్తుతోంది.



**● కర్ణాటక క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్మెంట్పై కేసు ● మెజిస్టీరియల్ విచారణలో భాగంగా నోటీసులు జారీ**
**● ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశం**

# తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు

బెంగళూరు : ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులో సంభవించిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు విచారణ జరిపింది. ఈ ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో తొక్కిసలాట ఘటనపై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్సీబీ యాజమాన్యం, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ నిందితులుగా చేర్చారు. మరోవైపు మెజిస్టీరియల్ విచారణలో భాగంగా ఇప్పటికే వారికి అధికారులు నోటీసులను జారీ చేశారు.తాజాగా ఈ తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు విచారణ జరిపింది.

తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానానికి వివరించింది. ఘటన సమయంలో చిన్నస్వామి స్టేడియం పరిసర ప్రాంతాల్లో 1000 మందికి పైగా పోలీసులు మాత్రమే విధుల్లో ఉన్నట్లు తెలిపింది. అయితే, అంతకుముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. ఆర్సీబీ ఈవెంట్కు 5వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పడం గమనార్హం. "వేడుక కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం విషాదంగా మారింది. ఈ దుర్ఘటన వెనుక కారణాలను తేల్చాల్సిన అవసరం ఉంది. ఇలాంటి ఘటనలను మనం నివారించగలమా? భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే ఏం చేయగలం? అన్నవి ఆలోచించాలి" అని కోర్టు అభిప్రాయపడింది.

18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్ సి బి తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్ సొంతం చేసుకుంది. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసుకోసుకునే క్రమంలో జూన్ 4 బుధవారం మధ్యాహ్నం తొక్కిసలాట జరిగింది. అయితే, ఈ ఈవెంట్ నిర్వహించుకోడానికి జూన్ 3వ తేదీన ఆర్సీబీ యాజమాన్యం కేఎస్సీఏ ద్వారా అధికారులకు ఒక లేఖ పంపింది. విధానసౌధలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలనేది ఈ లేఖ సారాంశం. అయితే, చివరి నిమిషంలో ఈ ఈవెంట్కు అనుమతి వచ్చిందని కర్నాటక ప్రభుత్వం చెబుతుండగా, ప్రోపర్ ప్లానింగ్ దృష్ట్యా ఈ వేడుకను కనీసం రెండు రోజులు వాయిదా వేయాలని కోరామని బెంగళూరు పోలీసులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చూడాలి.

# మానవత్వం చాటుకున్న ఆర్సీబీ

**మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా!**



బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ వేడుకల్లో మరణించిన మృతుల కుటుంబాలకు యాజమాన్యం ఆర్థిక సహకారం ప్రకటించింది. తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు అధికారికంగా ఓ పోస్ట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఘటన జరగడం దురదృష్టకరం అని తెలిపింది.'బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన కుటుంబానికి తీవ్ర వేదన, బాధను కలిగించింది. ఇది దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. ఈ ఘటనలో మరణించిన పదకొండు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించాం. అలాగే గాయపడిన అభిమానులను, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కేర్స్ ఫండ్ ద్వారా ఆదుకుంటాం. ఆ జర్నీలో అభిమానులే మా బలం. వారు మాకు అన్ని పరిస్థితుల్లో మద్దతుగా నిలబడ్డారు. ఈ విషాద సమయంలో మేం వారికి అండగా నిలుస్తాం' అని ఆర్సీబీ ఎక్స్లో పోస్ట్ షేర్ చేసింది. కాగా, బుధవారం కర్ణాటక ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించింది.17 ఏళ్ల తర్వాత ఐపీఎల్లో ఆర్సీబీ ఛాంపియన్గా నిలవడం వల్ల ఈ విక్టరీని పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేయాలని ఫ్రాంచైజీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే బెంగళూరు నగరంలో బస్ పరేడ్ ఆ తర్వాత చిన్నస్వామి స్టేడియంలో కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటగాళ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్కి ఫ్రీ పాసులు అందించనున్నట్లు మేనేజ్మెంట్ సోషల్ మీడియాలో పేర్కొంది.

# మావోలకు మరో ఎదురుదెబ్బ

**● ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి**
**● మృతులలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం**

చర్ల: మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు.

ఇంద్రావతి టైగర్ రిజర్వ్లో మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్జీ, ఎస్టీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్లు సమాచారం.

బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్కౌంటర్ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్కౌంటర్ చేయడం గమనార్హం.

**మరికొందరు సీనియర్లు కూడా అక్కడే..!**

ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్చార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.



ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్వాంటెడ్గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో మావోయిస్టులకు మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. వారి సీనియర్ నాయకత్వాన్ని భద్రతా దళాలు చుట్టుముట్టి.. కేంద్ర కమిటీ సభ్యుడిని ఎన్కౌంటర్ చేశాయి.

# న్యూజిలాండ్ పార్లమెంటులో హాకా నిరసన

**ముగ్గురు ఎంపీలు సస్పెండ్.**



న్యూజిలాండ్ :న్యూజిలాండ్లో మావోరి పార్టీకి చెందిన ముగ్గురిని ఎంపీలను హాకా నిరసనల నేపథ్యంలో పార్లమెంటు నుంచి సస్పెండ్ చేశారు. గత సంవత్సరం నవంబరులో జరిగిన ఓ కీలక బిల్లుపై ఓటింగ్ సమయంలో ఈ ఎంపీలు హాకా అనే సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకుంది. మావోరి పార్టీ సహ అధ్యక్షులు రావిరి వైతితి, డెబ్బీ న్గారెవా పాకర్కు 21 రోజులపాటు, న్యూజిలాండ్లో ప్రస్తుతానికి అత్యంత పిన్న వయసు ఎంపీ అయిన హనా-రావితి మైపీ-క్లార్క్కు 7 రోజులపాటు నిషేధం విధించారు. ఇది న్యూజిలాండ్ పార్లమెంటు చరిత్రలో ఎంపీలను నిషేదినచడం అతి పెద్ద నిషేధ కాలంగా నిలిచింది. ఈ నిషేధాలు 2023 నవంబర్లో ప్రవేశపెట్టిన ట్రీటీ ప్రిన్సిపుల్స్ బిల్ పై జరిగిన నిరసనల కారణంగా విధించబడ్డాయి. ఈ బిల్ న్యూజిలాండ్కు ఆదిపత్య గుర్తుగా ఉన్న 1840 ట్రీటీ ఆఫ్ వైటంగీకి సంబంధించిన మౌలిక సిద్ధాంతాలను మళ్లీ మాట్లాడేలా చేసింది. ఈ బిల్లుపై మావోరి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. పార్లమెంట్లో ఈ బిల్ పై ఓటింగ్ సమయంలో హనా రావితి మైపీ-క్లార్క్ బిల్లును చింపి హాకా పాట పాడడం ప్రారంభించారు. వెంటనే వైతితి, పాకర్ హాకా నృత్యంతో ఆమెకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా మైపీ-క్లార్క్ మాట్లాడుతూ.. ఒక ఎంపీ శాసనసభలో తప్పు మాట్లాడినా, స్టాఫ్ పై చెయ్యి వేసినా, పార్లమెంట్ మెట్లు కారుతో ఎక్కినా వారిని కేవలం హెచ్చరికతో వదిలేస్తారు. కానీ, మేము దేశానికి ఆదారంగా ఉన్న ఒప్పందాన్ని సమర్థించామంటే మమ్మల్ని తీవ్రమైన శిక్షలకు గురి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ బిల్లును ఏప్రిల్లో న్యూజిలాండ్ పార్లమెంట్ ఖండిస్తూ తిరస్కరించింది. అయినా కూడా ఈ ఘటన మావోరి హక్కులపై ప్రభుత్వ వైఖరిని ప్రదర్శించిందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.



**● ఇప్పటికే హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ ప్రభుత్వం కొరడా**
**● యూదులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ మరో వర్సిటీకి వార్నింగ్**

# కొలంబియా యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేస్తా

వాషింగ్టన్ : అమెరికాలో మరొక యూనివర్సిటీకి ట్రంప్ సర్కార్తో ముప్పు వచ్చి పడింది. ఇప్పటికే హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. యూదులకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయం పని చేస్తుందంటూ పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. విదేశీ విద్యార్థులను చేర్చుకోకుండా సర్టిఫికేషన్ను రద్దు చేసింది. అంతేకాకుండా విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. తాజాగా కొలంబియా యూనివర్సిటీ వంతు వచ్చింది. యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేస్తామని ట్రంప్ సర్కార్ బెదిరించింది. విశ్వవిద్యాలయంలో యూదులకు తగినంత రక్షణ కల్పించలేకపోయిందని ట్రంప్ పరిపాలన ఆరోపించింది. కొలంబియా విశ్వవిద్యాలయం ప్రమాణాలను అందుకోలేకపోయిందని.. గుర్తింపును రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు హెచ్చరించింది.

2023, అక్టోబర్ 7 హమాస్.. ఇజ్రాయెల్పై దాడి చేసి 250 మందిని బందీలుగా తీసుకెళ్లిపోయారు. అనంతరం హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. అలా గాజాను పూర్తిగా ధ్వంసం చేసింది. అనంతరం అమెరికాలో యూదులకు వ్యతిరేకంగా.. పాలస్తీనాకు మద్దతుగా పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసనలు, ఆందోళనలు చేపట్టారు. ఆ సమయంలో యూనివర్సిటీలు యూదులకు వ్యతిరేకంగా పని చేశాయని.. పాలస్తీనాకు మద్దతుగా నిలిచాయని ట్రంప్ పరిపాలన అధికారులు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే హార్వర్డ్ యూనివర్సిటీపై ఆంక్షలు విధించారు.తాజాగా కొలంబియా విశ్వవిద్యాలయానికి షాకిచ్చేందుకు రెడీ అయింది. యూదులపై వేధింపులను పరిష్కరించడంలో కొలంబియా యూనివర్సిటీ విఫలమైందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ మేరకు యూనివర్సిటీకి అమెరికా విద్యా కార్యదర్శి లిండా మెక్మహాన్ రాసిన లేఖలో పేర్కొన్నారు. కొలంబియా యాజమాన్యం అనైతికంగా ప్రవర్తించిందని.. అంతేకాకుండా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడినట్లు లేఖలో పేర్కొన్నారు. అందుకోసమే యూనివర్సిటీ అక్రిడిటేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ అక్రిడిటేషన్ ఉంటేనే ఏ విశ్వవిద్యాలయానికైనా బిలియన్ల డాలర్ల నిధులు పొందేందుకు అనుమతి ఉంటుంది.ఇటీవల ట్రంప్ కూడా యూనివర్సిటీలు వ్యవహరించిన తీరును ఖండించారు. ఇజ్రాయెల్-గాజా యుద్ధం సమయంలో అమెరికన్ విశ్వవిద్యాలయాల క్యాంపస్లో విద్యార్థులు చేపట్టిన నిరసనల మధ్య యూదు విద్యార్థులను రక్షించడంలో కొలంబియా మరియు ఇతర అమెరికన్ విశ్వవిద్యాలయాలు విఫలమయ్యాయని ట్రంప్ ఆరోపించారు. కొలంబియా యూనివర్సిటీ యూదు వ్యతిరేకం అని పేర్కొన్నారు. దీంతో ఫిబ్రవరిలోనే 400 మిలియన్ డాలర్ల సమాఖ్య నిధులను నిలిపేశారు.

**యూనివర్సిటీ వివరణ**

మా క్యాంపస్లో యూదు వ్యతిరేకతను ఎదుర్కోవడానికి కొలంబియా తీవ్రంగా కట్టుబడి ఉందని ఒక ప్రకటనలో పేర్కొంది. "మేము ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తాము మరియు దీనిని పరిష్కరించడానికి సమాఖ్య ప్రభుత్వంతో కలిసి పని చేస్తూనే ఉన్నాము." అని విశ్వవిద్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అయితే కొలంబియా యూనివర్సిటీ ఇచ్చిన వివరణపై ట్రంప్ సర్కార్ సంతృప్తి చెందలేదు. దీంతో చర్యలు తీసుకునేందుకే సిద్ధపడుతోంది.

# రష్యాకే మా మద్దతు

**● ఎలాంటి షరతులుండవన్న ఉత్తర కొరియా అధినేత కిమ్**
**● రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు భేటీ**
**● ఉక్రెయిన్తో యుద్ధం పై తమ వైఖరి సుస్పష్టమని ప్రకటన**

మాస్కో : ఉక్రెయిన్తో యుద్ధం నేపథ్యంలో ఉత్తరకొరియా నుంచి రష్యాకు తిరుగులేని మద్దతు అందింది. బుధవారం పాంగ్యాంగ్లో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తో రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు భేటీ అయ్యారు. ఈసందర్భంగా కీవ్తో యుద్ధానికి రష్యా కు తాము భేషరతుగా మద్దతిస్తున్నట్లు కిమ్ వ్యాఖ్యానించారు. ఈమేరకు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది 'ఉక్రెయిన్తో యుద్ధం విషయంతో సహా అన్ని కీలకమైన అంతర్జాతీయ రాజకీయ సమస్యలలో రష్యా వైఖరినీ, ఆ దేశ విదేశాంగ విధానాలకు ఉ.కొరియా భేషరతుగా మద్దతిస్తోంది' అని కిమ్ పేర్కొన్నారు.

ఈ భేటీలో ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం వంటి పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. కుర్స్క్ ప్రాంతం పునర్నిర్మించే అంశంపై కూడా మాట్లాడుకున్నారు. షోయిగు ఉ.కొరియాలో పర్యటించడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి.

ఆయన మార్చిలోనే ఈ దేశంలో పర్యటించి కిమ్తో భేటీ అయ్యారు. అప్పుడు కూడా రష్యా తన సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతను కాపాడుకునేందుకు చేస్తోన్న పోరాటంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కిమ్ స్పష్టంచేశారు. రష్యా తరఫున తమ బలగాలు ఉక్రెయిన్ సైన్యంతో పోరాడుతున్నాయన్న విషయాన్ని ఏడాది ఏప్రిల్లో ఉ.కొరియా ధ్రువీకరించిన సంగతి తెలిసిందే. దీనికి కొన్నిరోజుల ముందే రష్యా కూడా ఈ విషయాన్ని వెల్లడించింది. రష్యా-ఉత్తర కొరియాల మధ్య జరిగిన పరస్పర రక్షణ ఒప్పందంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. ఎంతమంది సైన్యం ఉన్నారనే విషయం మాత్రం బయటపెట్టలేదు. అయితే, 10-12వేల మందికిపైగా బలగాలు ఉండవచ్చని ఉక్రెయిన్ నిఘా సంస్థ, దక్షిణ కొరియా అధికారులు గతంలో పేర్కొన్నారు.

# ట్రంప్-మస్క్ మధ్య పెరుగుతున్న దూరం

**ట్యాక్స్ బిల్లుపై పోరాటం చేయాలని అమెరికన్లకు పిలుపు**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్-ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఎక్స్ ట్విట్టర్ వేదికగా ట్రంప్ పరిపాలన నిర్ణయాలను మస్క్ ఎండగడుతున్నారు. దీంతో ఇద్దరి మధ్య గ్యాప్ పెరిగినట్లుగా కనిపిస్తోంది. తాజాగా ట్రంప్ సర్కార్ తీసుకొచ్చిన ట్యాక్స్ బిల్లును మస్క్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది చాలా అసహ్యమైనది అని.. దీంతో అమెరికా దివాళా తీయడం ఖాయమని మస్క్ హెచ్చరించారు. అంతేకాకుండా పన్ను బిల్లుకు ఆమోదముద్ర వేసి అమెరికన్ ప్రజలకు ద్రోహం చేసిన రాజకీయ నాయకులందరినీ వచ్చే ఏడాది నవంబరు మధ్యంతర ఎన్నికల్లో ఓటర్లు మట్టికరిపించనున్నారని మస్క్ వార్నింగ్ ఇచ్చారు. కానీ ట్రంప్ ప్రభుత్వం మాత్రం బిల్లును సమర్థించింది. ఈ చట్టం "అపూర్వమైన ఆర్థిక వృద్ధి యుగాన్ని ఆవిష్కరిస్తుంది" అని పేర్కొంది.తాజాగా మస్క్ మరొక ట్వీట్ చేశారు. ట్రంప్ తీసుకొచ్చిన ట్యాక్స్ బిల్లుపై అమెరికన్లు చర్య తీసుకోవాలని కోరారు. "మీ సెనేటర్కి కాల్ చేయండి.. లేదంటే మీ కాంగ్రెస్ సభ్యుడికి కాల్ చేయండి." అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. " అమెరికా దివాలా తీయడం సరికాదు" అని మస్క్ రాసుకొచ్చారు.ట్రంప్ ప్రభుత్వం తీసుకొస్తున్న ట్యాక్ బిల్లు.. విద్యుత్ వాహనాలకు, హరిత ఇంధనాలకూ నిధులను తగ్గించేస్తుంది. ఇది అమెరికాలో అతిపెద్ద విద్యుత్ వాహన ఉత్పత్తిదారైన టెస్లా కంపెనీకీ, దాని యజమాని మస్క్కు తీరని నష్టం కలిగిస్తుంది. ఇప్పటికే 36 లక్షల కోట్ల డాలర్లకు చేరిన అమెరికా ప్రభుత్వ రుణభారాన్ని తగ్గించడానికి ఈ బిల్లు పేదల ఆరోగ్య బీమా మెడికెయిడ్కూ, ఆహార టోకెన్లకూ కోత పెడుతోంది. అయితే బిల్లుపై మస్క్ పోరాడినట్లు తెలుస్తోంది.



# ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమై ఉండాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జూన్:రాష్ట్రంలో నైరుతి రుతుపవన కాలంలో సంభవించే తుఫానులు,వరదలు వంటి ఎటువంటి విపత్తులనైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖలు తగిన కార్యాచరణ ప్రణాళికలతో సర్వ సన్నద్ధమై ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.మాన్సూన్ సన్నద్ధతపై గురు వారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వివిధ ప్రభుత్వ శాఖలతో పాటు ఇండియన్ ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్సు,కోస్టు గార్డు,ఎన్డిఆర్ఎఫ్ తదితర కేంద్ర ప్రభుత్వ విభాగాలతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నైరుతి రుతుపవన కాలం ఇప్పటికే మొదలైనందున రాబోవు రోజుల్లో అధిక వర్షాలు లేదా తుఫానులు కారణంగా ఎదురవ్వబోయే విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు శాఖల వారీ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సర్వసన్నద్ధమై ఉండాలని స్పష్టం చేశారు.ఎక్కడైనా అధికర్షాలు పడి ఆప్రాంతాల్లోని నదులు,వాగులు,వంకలు పొంగి వరదలు పడే పరిస్థితులు తలత్తే అవకాశాలు ఉండే అవకాశాలను ముందుగానే అంచనా వేయాలని ఇందుకు సంబంధించి వాసర్ ల్యాబ్స్ తో సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ,తదితర శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ,ఆర్టీజిఎస్ లు ఇస్రోతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సిఎస్ విజయానంద్ చెప్పారు. తుఫానులు,భారీ వర్షాలు,వరదలు వంటివి సంభవించినపుడు ఆస్తి,ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించే ప్రయత్నంతో పాటు సకాలంలో సాధారణ పరిస్థితులను నెలకొల్పే విధంగా ఆయా శాఖల వారీ కార్యాచర ప్రణాళికలతో సన్నద్ధమై ఉండాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ముఖ్యంగా జలవనరుల శాఖ అన్ని వరదకట్టలను పటిష్టవంతం చేయడం తోపాటు అవసరమైన ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవడం వరదగట్లపై పెట్రోలింగ్ ముమ్మరం చేయడం వంటి ఫ్లడ్ మానిటరింగ్ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# చెట్లే మనిషి ఆనవాళ్లు

● వచ్చే ఏడాదికి అయిదు కోట్ల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యం ● నల్లమల కోసం మూడు దశాబ్దాలుగా పని చేస్తున్న అంకారావు జీవితం స్ఫూర్తిదాయకం ● అడవుల పెంపకమే కాదు... కార్చిచ్చుల నివారణకు సదస్సులు ● పర్యావరణంపై అవగాహన కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : మా చిన్ననాటి కాలంలో మిత్రులకు ఇంటి చిరునామా చెప్పేటవుడు గుర్తులుగా చెట్ల పేర్లు చెప్పేవాళ్లం. మా ఇంటి ముందు ఫలానా చెట్టు ఉంటుందనో, వారి ఇంటి ముందు గోరింటాకు చెట్టు అంటూ ఆనవాళ్లు చెప్పేవాళ్లం. మనిషికి ఆనవాళ్లు చెట్లు, వృాఎక్షాలే. వాటితో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. నా వ్యక్తిగత జీవితంలో ఇప్పటి వరకు పర్యావరణాన్ని పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు చేశానని, ఇక మీదట దాన్ని సమాజం మొత్తానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాడికొండ నియోజకవర్గం, అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి శ్నారా చంద్రబాబు నాయుడు గారితోపాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు



హాజరై మొక్కలను నాటి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటడం. వచ్చే ఏడాదికల్లా అయిదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఃపవన్ కళ్యాణ్ మాట్లాడుతూ చెట్టు మనకు ఆధారం. చెట్లు లేని భూమిని ఊహించలేము. నల్లమల అటవీ పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పని చేస్తున్న శ్రీ కొమ్మిర అంకారావు గారి లాంటి వ్యక్తి జీవితం భావితరాలకు స్ఫూర్తివంతం. శ్రీ అంకారావు గారి గురించి తెలుసుకున్న కొద్దీ మరింత ఆసక్తిని కలిగిస్తుంది. పర్యావరణం, మొక్కల పెంపకం, అడవుల్ని సంరక్షించుకోవడం అనేది మనిషి ప్రాథమిక బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. నేను ప్రతిసారి వ్యక్తిగతంగా పర్యావరణం గురించి చాలా పనులు చేశాను. ఇక వచ్చే ఏడాది ఇదే సమయానికి అయిదు కోట్ల మొక్కల పెంపకం అనేది లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తాను. ఆ అనుభవాలను వచ్చే ఏడాది మీ అందరి ముందు పంచుకుంటాను. కార్చిచ్చులు ఆపేందుకు గొర్రెల కాపర్లకు తగిన అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. వాటిని నివారించేలా ప్రణాళికతో ముందుకు వెళతాం.

**50% పచ్చదనం లక్ష్యం నిర్దేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

రాష్ట్రంలో పచ్చదనం మీద మేమంతా రకరకాల లెక్కలు చెబుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం కచ్చితంగా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపొందాలని బలంగా చెప్పారు. లక్ష్యాలను మాకు నిర్దేశించారు. ప్రకృాఎతి పరిరక్షణ మీద, పర్యావరణం మీద అవగాహన కలిగిన గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికి అనుగుణంగా మేం కూడా నగర వనాలు, అడవుల సంరక్షణ, కార్చిచ్చుల నిరోధం, మొక్కల పెంపకం మీద ఓ ప్రణాళికను నిర్దేశించుకొని ముందుకు వెళతాం. చంద్రబాబు హయాంలో నీరు చెట్టు వంటి పనులు విజయవంతంగా నిలిచాయి.

ఆయన విజన్ లో పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది. చంద్రబాబు మార్గదర్శకంలో అద్భుతమైన పచ్చటి ప్రగతిని సాధించి, తగిన విధంగా బాధ్యతను నిర్వర్తిస్తాం అన్నారు. అంకారావును అటవీ శాఖ సలహాదారుగా నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వేదిక నుంచి ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి శ్రీ పొంగూరు నారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్, తాడికొండ ఎమ్మెల్యే శ్రీ తెనాలి శ్రవణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృాఎష్ణయ్య, అమరావతి డవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ లక్ష్మి పార్థసారధి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఎ.కె.నాయక్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకృాఎతిని పరిరక్షించేందుకు ఒక్కరోజే, ఒక పెద్ద హరిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర గృాఎహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల. శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతీ పౌరుడూ ఈ రోజు ఒక మొక్కను నాటి, దేశ పరిరక్షణలో భాగం కావాలన్నారు. ఏలూరు జిల్లాలో ప్రకృాఎతి పరిరక్షణకు కట్టుబడి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక్కరోజే నాలుగు లక్షల మొక్కలు నాటే బృాఎహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు, నూజివీడు అటవీ శాఖ పరిధిలో 5 వేల మొక్కలు నాటుతున్నట్లు మంత్రి తెలిపారు,ఈ రోజు ఆయన నగర వనంలో ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణం గురించి అవగాహన కల్పించే వివిధ , మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటిని ఆదా చేయడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే, పర్యావరణ మార్పులు చూడచ్చున్నారు. ప్లాస్టిక్ వద్దు, పర్యావరణానికి గుడ్డ సంచులు ముద్దని, గుడ్డ సంచులను వాడకం గురుంచి అందరికీ తెలియజేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు,అనంతరం ప్రతిజ్ఞ చేయించిన మంత్రి, అనంతరం వివిధ ప్రభుత్వ అధికారులను సన్మానించిన మంత్రి, ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శుభమ్, నూజివీడు సబ్ కలెక్టర్ బి, స్మరణ్ రాజ్, మాజీ శాసన సభ్యులు జి, మురళీ,మండల అభివృాఎద్ధి అధికారి, అటవీ శాఖ అధికారులు, పంచాయతీ సర్పంచ్ ఎమ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవాళి మనుగడ

● హరితాంధ్ర ప్రదేశ్ కోసం కోటి మొక్కలు నాటుతున్నాం ● ఏపీలో 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం ● నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ ● చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చెట్లతోనే మానవాళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం వన మహోత్సవం సందర్భంగా గురువారం పోరంకిలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ స్థానికులతో మంత్రి సవిత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చదనం 30.5 శాతం ఉందన్నారు. ప్రతి ఏటా రాష్ట్రంలో పచ్చదనం 1.50 శాతం పెంచేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. 2033 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతానికి పచ్చదనం పెంచేలా లక్ష్యంగా నిర్ణయించారన్నారు. నాటే ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు వెల్లడించారరు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృా ఎద్ధి పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. అదే సమయంలో పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు :** రోడ్డుకిరువైపులా, కాలువ గట్లపై ఉన్న చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుదలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.



పర్యావరణానికి నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టంచేశారు. చెట్ల పెంపకం బాధ్యత అందరిదన్నారు. ప్రతి ఇంటి ముందు, శుభ కార్యానికీ మొక్కలు నాటేలా అందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. మనిషికి ప్రాణావాయువు అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడే చెట్ల పెంపకం కోసం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్య మిస్తున్నారి మంత్రి సవిత వెల్లడించారు. 2014-19 సమయంలోనూ సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ప్యాలెస్ దాటి పర్యటనకు వచ్చినప్పుడు గాల్లో తిరిగిన జగన్... రోడ్డుపై ఉండే చెట్లు తొలగించారని మంత్రి సవిత మండిపడ్డారు. అంతకుముందు వనమహోత్సవంలో పాల్గొనడానికి పోరంకి వచ్చిన మంత్రి సవితకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్లు వీరంకి గురమూర్తి, ఈశ్వర్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దగా డీఎస్సీ- షర్మిలా రెడ్డి

### అభ్యర్థులకు ప్రిపరేషన్ గడువు పెంచాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డిఎస్సీ విషయంలో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా అన్నారు. వారంతా మానసిక వేదనకు గురవుతున్నారు. రేపటి నుంచి పరీక్షలు నిర్వహించడం కరెక్ట్ కాదని,. నోటిఫికేషన్, పరీక్ష సమయానికి మధ్య 45 రోజులు మాత్రమే గడువు ఇవ్వడం సబబేనా అని ప్రశ్నించు.ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని ఆరోపణ చేశారు. కనీసం 90 రోజులు ప్రిపరేషన్ గడువు ఉండాలని, 45 రోజుల్లో సిలబస్ మొత్తం చదవలేమంటున్నారని తెలిపారు. మూడున్నర లక్షల మంది డీఎస్సీ అభ్యర్థుల పట్ల కనికరం చూపాలని, లేఖల మీద లేఖలు రాస్తుంటే, కనికరించకపోవడం, నిరుద్యోగుల మొరను పెడచెవిన పెడుతున్నారని చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనమని చెప్పారు. డీఎస్సీ నిర్వహణలో పరీక్ష రాసే అభ్యర్థుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. 90 పాఠ్య పుస్తకాలను 45 రోజుల్లో ఎలా చదవగలరో అర్థం చేసుకోవాలన్నారు, ప్రిపరేషన్ గడువును మరో 45 రోజులు పెంచే అంశంపై వెంటనే పరిశీలన చేయాలని కోరారు. నార్మలైజేషన్ పద్ధతిలో కాకుండా డిఎస్సీ పరీక్షలు ఒకటే జిల్లా.. ఒకటే పేపర్ విధానంలో ఉంటే బాగుంటుందనే అభ్యర్థుల వాదనపై పునరాలోచన చేయాలని ఆమె కోరారు.

## విజయవాడలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నగరంలో పోలీసులు గురువారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేయడంతో పాటు రూ. 2 లక్షల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాకు విజయవాడ డీసీపీ సరిత వివరాలు వెల్లడించారు. మాదక ద్రవ్యాల రవాణాపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోవుతోందని విజయవాడ డీసీపీ సరిత వ్యాఖ్యానించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడంతో పాటు డ్రగ్స్ అక్రమ రవాణా నిరోధించే చర్యలు చేపట్టామని అన్నారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎండిఎంఏ డ్రగ్స్ దొరికాయని చెప్పారు. ఈ డ్రగ్స్ తీసుకోవడంతో అతిగా ప్రవర్తిస్తారని అన్నారు. వాహనాల తనిఖీ సమయంలో ముగ్గురు వ్యక్తులు డ్రగ్స్ తీసుకెళ్తున్నట్లు గుర్తించామని తెలిపారు విజయవాడ డీసీపీ సరిత. ఏసీపీ దామోదర్, సీఐ పవన్ కిషోర్‌లు నిందితులను విచారణ చేసి అరెస్టు చేశారని విజయవాడ డీసీపీ సరిత వెల్లడించారు. తిరుమలశెట్టి జీవన్ కుమార్, నితీష్ కుమార్, ప్రసాద్‌లను అరెస్టు చేశామని వివరించారు. 33 గ్రాముల డ్రగ్స్‌ను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. యూనివర్శిటీలో విద్యార్థులకు ఈ డ్రగ్స్ అమ్ముతున్నట్లు విచారణలో తేలిందని అన్నారు.

ఈ తరహా డ్రగ్స్, గంజాయి ఎక్కడ నుంచి తెస్తున్నారు, ఎక్కడకు చేర్చుతున్నారనే అంశాల్పై దృాఎష్టి పెట్టామని చెప్పారు. ఈరోజు దొరికిన ఎండిఎంఏ డ్రగ్స్ కొరియర్‌లో ప్యాక్ చేసి పంపారని అన్నారు. అది పైకి ప్యాకెట్ లాగానే ఉంటుందని.. లోపల చూస్తే డ్రగ్స్ ఉన్నట్లు అర్థం అవుతోందని తెలిపారు.

## పాత్రికేయ వృత్తిలో ప్రమాణాలు మెరుగు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సి. రాఘవాచారి మీడియా అకాడమి, ఆంధ్రప్రదేశ్, ఛైర్మన్ గా తనను నియమించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుకు ఆలపాటి సురేశ్ కుమార్ సభా ముఖంగా ధన్య వాదాలు తెలిపారు. స్థానిక రెవిన్యూ కాలనీలో సి. రాఘవాచారి మీడియా అకాడమి కార్యాలయం లో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాత్రికేయ వృాఎత్తిలో ప్రమాణాలు మెరుగు పరచేందుకు తాను అత్యంత ప్రాధాన్యత యివ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. మీడియా విస్తృా ఎతి, సంక్లిష్టత కారణంగా యీ నిర్ణయం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా అకాడమి ప్రాథమిక విధుల్లో ఇది ఒకటని ఆయన యీ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా, సోషల్ మీడియా ను దృాఎష్టిలో వుంచుకుని అవసరమైన సందర్భాల్లో నియంత్రణ చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. సరియైన సమాచారాన్ని పొందడం లో యిది ఒక భాగమే కనుక మీడియా అకాడమి పరిధిలో లేకపోయినా, యీ విషయం పై దృాఎష్టి సారించాల్సివుంటుందన్నారు. అంత కుముందు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమానికి కృాఎషి చేయాలని ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సురేశ్ కుమార్ కు సూచించారు. సి. రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆలపాటి సురేశ్ కుమార్ కు జర్నలిస్టు సంఘాల నాయకులు ఐ జె యు జాతీయ కార్యదర్శి డి. సోమ సుందర్, హిందూ రెసిడెంట్ ఎడిటర్ రెడ్డప్ప, సమాచార శాఖ మంత్రి అదనపు పి.ఎస్. డా. అనిత, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఎల్. స్వర్ణ లత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, విశ్రాంత అడిషనల్ డైరక్టర్ దాసరి శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఆలపాటి సురేశ్ కుమార్, సి. రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ నాలుగు దశాబ్ధాలుగా పాత్రికేయ రంగం లో ఉన్నతమైన సేవలందించారన్నారు.

# జగన్ ప్రభుత్వంలో డీసీసీబిల్లో అవినీతి- మంత్రి కింజరాపు

● అవినీతిపై హౌస్ కమిటీ ఏర్పాటు ● అక్రమాలు జరగకుండా కంప్యూటరీకరణ ● త్వరలో సహకార సభ్యుల నియామకం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత జగన్ ప్రభుత్వంలోని ఐదేళ్లు డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గుంటూరు, విజయవాడ డీసీసీబీల్లో భారీగా అవినీతికి పాల్పడ్డారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నామని చెప్పారు. నకిలీ పాస్ వుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారని మండిపడ్డారు. వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి అచ్చెన్నాయుడు. గురువారం గుంటూరు జిల్లా సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రైతులకు మేలు చేయాలని సహకార వ్యవస్థ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు సహకార వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై చర్చించారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలోని ఐదేళ్లు ఎన్నిక లేదు.. ఆడిట్ లేకపోవడంతో పెద్దఎత్తులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సహకార వ్యవస్థను గాడిలో పెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. బ్యాంక్ ఛైర్మన్‌ను నియమిస్తున్నామని.. త్వరలో సంఘాల సభ్యులను కూడా నియమిస్తామని ప్రకటించారు. గత జగన్ ప్రభుత్వంలో సభ్యత్వ నమోదులోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డీసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే 98 శాతం కంప్యూటరీకరణ పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని చెప్పారు. రైతులకు ఖరీఫ్‌లో రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కౌలు రైతులకు నూరు శాతం రుణాలు ఇస్తామని మాటిచ్చారు. డీసీసీబీకి ఉన్న చెడ్డ పేరు తొలగిపోయేలా రైతులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నల్లబర్లి పొగాకుపై సీఎం చంద్రబాబు సమీక్షించారని అన్నారు. గత ఏడాది కంటే మూడు రెట్లు అధికంగా దిగుమతి వచ్చిందని చెప్పారు. రైతులు నల్లబర్లి పొగాకుని భవిష్యత్తులో వేయొద్దని కంపెనీలు కోరుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత

● ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటిగా అన్నీ పరిష్కరిస్తాం ● ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో మంత్రి ● ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూటికి నూరు శాతం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన మంత్రి దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం, డిప్యూటీ సీఎంల దృాఎష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గురువారం విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు తాము చేసిన పనికి ఏరోజు జీతమొస్తుందో తెలియని పరిస్థితి నుండి కూటమి ప్రభుత్వంలో ఒకటో తేదీనే జీతాలు అందించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఉద్యోగస్తులు కోరుకున్నట్లుగా ప్రతి నెలా మొదటి తేదీనే జీతం అందేలా చట్టబద్ధమైన ప్రక్రియకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల సమస్యపై స్పష్టమైన కార్యాచరణ ఏర్పాటు చేసి అమలు చేసే విషయంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ప్రభుత్వంతో చర్చించి ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. పరిపాలనలో ఉద్యోగుల పాత్ర అమోఘం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించిన ఉద్యోగ సంఘ నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటే అరెస్ట్ ల భయం ఉండేదని గుర్తుచేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూటికి నూరు శాతం సమస్యల పరిష్కారానికి కృాఎషి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో గానీ లేదా విశ్రాంత జడ్జితో గానీ సమస్యలపై అవగాహన తీసుకురావాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లేవనెత్తిన డిమాండ్ ను ఏకీభవిస్తున్నానన్నారు.ఉద్యోగులు, ప్రభుత్వం పరస్పర సహకారంతో పని చేసి పాలనను మరింత ప్రజామోదంగా తీర్చిదిద్దుదామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు మేలు చేయాలన్న తపనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య సమస్యల సమన్వయం కోసం ఎన్టీఆర్ హయాంలో ట్రిబ్యూనల్ ఉండేదని, గత ప్రభుత్వం దీన్ని రద్దు చేసిందన్నారు. ట్రిబ్యూనల్ ఏర్పాటు అంశంపై సీఎం చంద్రబాబునాయుడుతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల విషయంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర మరవలేనిదని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. ఉద్యోగుల సమస్యలపై సంఘ ప్రతినిధులు డిప్యూటీ సీఎంతో చర్చించేందుకు చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమం అనంతరం ఉద్యోగ సంఘాలు మంత్రి కందుల దుర్గేష్ కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, అసోసియేషన్ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందిస్తాం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్యాభివృాఎద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో వారు ముందుకు సాగేలా చేయడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృాఎద్ధి సంస్థ లక్ష్యమని రాష్ట్ర నైపుణ్యాభివృాఎద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు తెలిపారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృాఎద్ధి సంస్థ ఛైర్మన్ గా బూరుగుపల్లి శేషారావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఛైర్మన్ శేషారావు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ కు అనుగుణంగా, ప్రభుత్వ, పరిశ్రమ మరియు విద్యా రంగాలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలు, గ్రామీణ యువత కోసం డిజిటల్ ఇంటర్న్ షిప్ మొదలైన కార్యక్రమాలను అమలు చేయనున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృాఎష్టి, మానవ వనరుల అభివృాఎద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రజాహిత పాలన విధానం, ఈ సంస్థ పనితీరుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. సమానత్వాన్ని కల్పించే లక్ష్యంతో మహిళలు, గ్రామీణ యువత మరి యు టెక్నాలజీకి దూరంగా ఉన్నవారందరికి ఇంటింటికీ నైపుణ్యం తీసుకెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్ శేషారావును వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృాఎద్ధి సంస్థ ఎండీ మరియు సీఈవో జీ. గణేష్ కుమార్, కార్యనిర్వాహక సంచాలకులు సలహాదారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల భాగస్వాములు మరియు విద్యా రంగానికి చెందిన ప్రముఖులు అభినందించారు.



# త్యాగాల పండుగ బక్రీద్

మహమ్మదీయుల పండుగల్లో బక్రీద్ పండుగ ఒకటి. ఈ పండుగకు ఈదుల్.. అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్‌హేజ్‌లో బక్రీద్ పండుగను ముస్లింలు నేడు ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలచే బక్రీద్ సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రాలలో అన్ని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి. అయితే తాజా కరోనా పరిస్థితుల నేపథ్యంలో బక్రీద్ పండుగను సాదా సీదాగా జరుపుకోవాలని అటు వక్ఫ్ బోర్డులు, న్యాయస్థానాలు, ప్రభుత్వాలు, మత పెద్దలు ప్రజలకు సూచించాయి. జంతు వధ పెట్రేగితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో పేద ముస్లింలకు మాంసం, బట్టలు పంచి సోదరభావాన్ని చాటుకుని పండుగను జరుపుకోవాలని భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకొనే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ ఒకటి. ఈ పండుగనే ఈద్ ఉల్ అద్హా అని కూడా పిలుస్తారు. ఈదుల్ జుహా అనేది మనిషి యొక్క త్యాగ నిరతిని చాటిచెప్పే పండుగ. ఈ పండుగనే బక్రీద్ అంటారు. బక్రీద్ అనే పేరు ఈ పండుగను ఎలా జరుపుకుంటారనేందుకు ఓ కథ ప్రచారంలో ఉంది. మహమ్మదీయుడు హజ్రత్ ఇబ్రహీం నిద్రిస్తున్న సమయంలో ఆయన కలలో అల్లా కనిపించి నీ కుమారుని నాకు బలి ఇవ్వమని కోరుతాడు. అల్లాహ్ ఆదేశంతో ఇబ్రహీం అనే ప్రవక్త తన ఏకైక కుమారుడిని సైతం బలి ఇవ్వడానికి సిద్ధపడతారు. నిద్ర నుంచి మేల్కొన్న ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌కు ఈ సంగతి తెలియజేయడంతో, దైవ భక్తుడైన ఇస్మాయిల్ తాను బలవడానికి సిద్ధమేనని చెబుతాడు. ఇక బలి ఇవ్వబోయే ముందు దేవుడు అతని త్యాగ నిరతికి సంతోషించిన అల్లాహ్.., ఆయన స్థానంలో ఒక గొర్రెను సృష్టించాడు. ఆనాడు ఇబ్రహీం దేవునికి గొర్రెను సమర్పించినందుకు గుర్తుగా ముస్లిం సోదరులు బక్రీద్ (బక్రా అనగా గొర్రె) పండుగను జరుపుకుంటున్నారు.

బక్రీద్ పండుగను పురస్కరించుకుని పండుగకు ముందరోజున మరణించిన వారి గోరీల వద్ద వారికి ఇష్టమైన దుస్తులు, ఆహార పదార్థాలను ఉంచుతారు. ఇలా ఉంచితే వారు స్వర్గం నుంచి వాటిని స్వీకరిస్తారని విశ్వసిస్తారు. ఈ పండుగ సందర్భంగా ధనికులు పొట్టేలు మాంసాన్ని పేదలందరికీ కుర్బానీ అనే పేరుతో పంచటం ఆనవాయితీ. బక్రీద్ సందర్భంగా గొర్రెను బలిచ్చి.. దాని మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. ఒక భాగం బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగువారికి ఇస్తారు. మరో భాగాన్ని పేదలకు, మిగిలిన భాగాలను తమ కుటుంబానికి కేటాయిస్తారు. మరీ ధనవంతులు బక్రీద్ సందర్భంగా ముస్లింలకు అతి పవిత్రమైన మక్కాను సందర్శిస్తారు.

## కరోనా సంక్షోభం నేపథ్యంలో

కరోనా సంక్షోభం నేపథ్యంలో ఈదుల్ అదా (బక్రీద్) పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని మసీదుల్లో రెండు విడతలుగా కేవలం 50 మందితో సామాజిక దూరం పాటిస్తూ నమాజ్ చేసేందుకు తెలంగాణ వక్ఫ్ బోర్డు అనుమతించింది. ఈ మేర తెలంగాణ వక్ఫ్ బోర్డు బక్రీద్ నిబంధనలను జారీ చేసింది. కరోనా ప్రబలకుండా నివారించేందుకు వీలుగా పండుగ సందర్భంగా ఈద్గాలలో నమాజ్ ను అనుమతించమని వక్ఫ్ బోర్డు ప్రకటించింది. ఎక్కువ మంది భక్తులు ఇళ్లలోనే ప్రార్థనలు చేసుకోవాలని బోర్డు సూచించింది. కాగా బక్రీద్ పండుగ సందర్భంగా మక్కా మసీదు, పబ్లిక్ గార్డెన్ లోని షాహి మసీదులను మూసివేయాలని వక్ఫ్ బోర్డు నిర్ణయించింది.

## వెలవెల బోతున్న మండీలు

బక్రీద్ పండుగ వచ్చిందంటే పొట్టేళ్ల వ్యా పారం కోట్లల్లో నడుస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి అమ్ముతుంటారు. ఈసారి మాత్రంకరోనా కారణంగా బిజినెస్ డల్ అయింది. మేకలు మండీల్లో వెలవెలబోతున్నాయి. ఓ వైపు హడావిడి లేకుండా బక్రీద్ జరుపుకోవాలని మత పెద్దలు పిలుపునివ్వగా, మరోవైపు ఖుర్బానీ ఇచ్చే వాళ్లు కూడా పెద్దగా ఇంట్రస్ట్ చూపడం లేదని వ్యాపారులు చెప్తున్నారు. బక్రీద్‌కు నెల ముందు నుంచే బీదర్, విదర్భ, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మేకలు, గొర్రెలను భారీగా తీసుకొస్తుంటారు. సిటీవ్యాప్తంగా 6 లక్షలకు పైగా పొట్టేళ్లుఅమ్ముడవుతాయని ఓ అంచనా. కానీ ఈ సారి ఆ స్థాయిలో అమ్మకాలు జరగటం లేదని ఒక్కో వ్యాపారి కనీసం 200 పొట్టేళ్లుఅమ్మాల్సి ఉండగా 30 నుంచి 50 వరకు కూడా అమ్మడం కూడా గగనమేనని చెప్పారు.

### ఖస్సీ మేకలు

బక్రీద్‌కు గొర్రె పొట్టేళ్లు, మేకపోతుల కంటే ఖస్సీ మేకల కు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఒక్కో ఖస్సీ మేక లేదా గొర్రె బరువును బట్టిరూ.25వేల నుంచి 50 వేల వరకు ఉంటుంది. 34 ఖస్సీలను అమ్మి నాలక్ష వరకు అదనంగా ఆదాయంవస్తుందని వ్యాపా రులు తెలిపారు. వాటిని బీదర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించి అమ్ముతామని చెప్పారు.

ఒక్కో ముస్లీం ఫ్యామిలీ కనీసం 3 కుటుంబాలకు ఖుర్బానీ పంచే సంప్రదాయం ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో బయటకు వెళ్లాంటే నే భయపడుతున్నారు. తప్పనిసరిగా ఖుర్బానీ ఇవ్వాలనుకునే వారు మాత్రమే పొట్టేళ్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఈసారి 30శాతం మంది ఖుర్బానీ పంపడం కష్టమేనని పలు ప్రాంతాలలో శరవేగంగా విస్తరిస్తున్న కరోనా కేసులతో ఖుర్బానీ ఇచ్చినా.. తీసుకుంటారా అనే డౌట్ కూడా స్థానికులు వ్యక్తంచేస్తుండటం గమనార్హం.

## పోలీసుల నిఘా

నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించే వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెడుతారు. ఇది ప్రతి యేడు బక్రీద్ సందర్భంగా జరుగు తుంది.

ఇందుకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్లలో పనిచేస్తున్న పోలీసులు సమన్వ యంతో పనిచేస్తూ.. సమస్యలు రాకుండా చూస్తారు. హైదరాబాద్ సీపీ అంజనీకుమార్ ట్రై పోలీస్ కమిషనరేట్ల అధికారులతో వీడియో కన్ఫరెన్స్లో మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన భద్రతాచర్యలు చేపట్టాలని సూచించారు.

## ఖుర్బానీకి బదులుగా

ఈసారి బక్రీద్‌ను సాదాసీదాగా జరుపుకోవాలని మత పెద్దలు సూచిస్తున్నారు. ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఖుర్బానీకి బదులుగా పేదలకు ఆర్థిక సాయం చేయాలని చెప్తున్నారు. ఇక ఓల్డ్సిటీలో మటన్ వ్యాపారులకు ఇప్పటికే కరోనా పరీక్షలు నిర్వహించగా, కేసుల తీవ్రతను బట్టి ఆయా ప్రాంతాల్లోని క్రయవిక్రయాలపై ప్రభావం ఉండనుంది.

## రెండవ దఫా ప్రార్థనలో...

అవసరాన్ని బట్టి రెండవ దఫా ప్రార్థనలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రార్థన కొరకు మసీదుకు వచ్చే ముస్లింలు ఎవరి ప్రార్థనా గ్రంధాన్ని (జానీ మాజ్) వారు వెంట తెచ్చుకోవాలని, వజు ఇంటివద్దనే నిర్వహిం చు కొని మసీదుకు రావాలని తెలంగాణ ప్రభుత్వం ఇమామ్లని కోరింది. మసీదు వద్ద అవసరమైన సానిటెజర్లు ఏర్పాటు చేయాల ని, ప్రార్థనకు వచ్చే వారు భౌతిక దూరం పాటిస్తూ ఎప్పటికప్పుడు సానిటెజర్ లేదా సబ్బుతో చేతులు శుభ్రపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇమాంలు ప్రార్థనలు వీలైనంత త్వరగా ముగించాలని, చిన్న పిల్లలు, వయోధికులు, అనారోగ్యంతో బాధపడు తున్న వారు ఇళ్ల వద్దనే ప్రార్థనలు చేసుకోవాలని, మసీదు ముందు కోవిడ్ జాగ్రత్తలు, మసీదులో ప్రార్థనలు చేయగలిగే గరిష్ట సంఖ్య తదితర విషయాలు ప్రదర్శిం చాలని, నమాజుకు ముందు లౌడ్ స్పీకర్ల ద్వారా తెలియ చేయాలని, కెపాసిటీకి మించి భక్తులను అను మతిం చరాదని సూచించింది. మండీవద్ద మేకలు / గొర్రెలు కొనటానికి గుమి కూడ రాద ని, యంత్రాంగం సూచించిన స్థలంలో నే మండీ లు ఏర్పాటు చేయాలని, జంతు వధ బహిరంగ ప్రదేశాలు, రోడ్లు, రహదారులపై నిషేధింప బడిందని, కబేళాలను నిర్ణిత సమయాలలో తెరి చేలా, ఆగస్టు ఒకటి, రెండు, మూడవ తేదీలో తెరిచి ఉంచాలని, జంతువులను కబేళాలలో మాత్రమే వధించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. బక్రీద్ సందర్భంగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ, చేతులను శుభ్రపరుచుకుంటూ, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని, మసీదువద్ద, కబేళాలవద్ద ముందు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది

### ఎపిలో బక్రీద్ నిబంధనలు

ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా జరుపుకోనున్న ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. ఈద్ ఉల్ –అదా (బక్రీద్ పండుగ) ప్రార్థనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన సూచనల వివరాలు ఇలా ఉన్నాయి. బక్రీద్ పండుగ నమాజ్ చేసుకునేందుకు ఈద్గాహ్ మైదానంలో అనుమతి లేదు.

★ కోవిడ్ జాగ్రత్తలు నియమాలు మాస్క్ సానిటైజర్ వంటి వాటిని తప్పక అనుసరిస్తూ తమ తమ మస్జిద్ లలో 50 మంది జమాత్ కి మాత్రమే ఈద్ నమాజ్ చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

★ ఒక వేళ మస్జిద్ యొక్క ముసల్లి లు ఎక్కువగా ఉన్నచో రెండవ సారి మిగిలిన వారితో మస్జిద్ లో ఈద్ నమాజ్ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

★ నమాజ్ కి అవసరమైన వజూ తమ ఇళ్ళల్లోనే చేసుకోవాలి, జానీమాజ్ వంటివి ఎవరికి వారు తెచ్చుకోవాలి. మనిషికి మనిషికి తప్పనిసరిగా 2 మీటర్లు (6 ఫీట్) డిస్టెన్స్ తప్పనిసరిగా పాటించాలి.

★ ఇమామ్ ఈద్ ఖుత్బా(ప్రసంగాన్ని) వీలైనంత త్వరగా ముగించాలి.

★ చిన్న పిల్లలు, 60 ఏళ్ళు దాటిన వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నమాజ్ ను తమ ఇళ్ళల్లోనే చేసుకోవాలి

## జంతు వధపై హైకోర్టు ఆదేశాలు



బక్రీద్ నేపథ్యంలో ఎవరైనా జంతువుల అక్రమవధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒంటెల అక్రమ రవాణా, జంతు వధ నిరోధించాలన్న డాక్టర్ శశికళ పిల్పై ధర్మాసనం విచారణ జరిపింది. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతు వధ కేంద్రాలను తనిఖీ చేసినట్టు తెలిపిన ప్రభుత్వం... అక్రమ జంతు వధపై రెండు కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేసింది. జంతు వధ నిబంధనల ప్రకారమే జరగాలని హైకోర్టు సూచించింది. అంతేకాదు, జంతుమాంసం ద్వారా కూడా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, చైనాలో గబ్బిలాలు తినడం వల్లే కరోనా వచ్చిందన్న ప్రచారం కూడా ఉందని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. వి విచారణ సందర్భంగా ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతువధ కేంద్రాలను తనిఖీ చేశామని చెప్పింది. మాంసం షాపులను తనిఖీ చేస్తున్నారా, లేదా అని హైకోర్టు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నించింది. ఈ వివరాలన్నింటితో రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది కోర్టు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జంతువధ కేంద్రాలను తనిఖీ చేశామని వెల్లడించింది. దాంతో, మాంసం దుకాణాలను తనిఖీ చేస్తున్నారా అని హైకోర్టు జీహెచ్ఎంసీ అధికారులను ప్రశ్నించింది. ఈ వివరాలన్నింటితో రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.



# అంత హడావుడిగా ఆర్సీబీ విజయోత్సవాలు ఎందుకు ?

## భారత మాజీ క్రికెటర్ మదన్ లాల్

చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సరైన ప్రణాళిక లేకుండా అంత హడావుడిగా ఈ కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని భారత మాజీ క్రికెటర్ మదన్లాల్ ప్రశ్నించాడు. ఐపీఎల్ 18వ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది. ఇదే వారికి తొలి టైటిల్. ఈ నేపథ్యంలో బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ యాజమాన్యం ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. అయితే మైదానం వెలుపల తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతి చెందారు. పలువురు గాయాలపాలయ్యారు. ఈ దుర్ఘటనపై 1983 వరల్డ్ కప్ గెలిచిన నాటి భారతజట్టులో (%ఱఋఎ ×అఎఋ%) సభ్యుడైన మదన్లాల్ స్పందించాడు. విజయోత్సవ ఏర్పాట్లు అస్తవ్యస్తంగా ఉన్నాయంటూ ఆర్సీబీని తప్పు బట్టాడు. అంత హడావుడిగా ఈ కార్యక్రమాన్ని ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించాడు.
'మీరు గత రాత్రి అహ్మదాబాద్లో సంబరాలు చేసుకున్నారు. మరుసటి రోజే బెంగళూరులో గ్రాండ్ ఈవెంట్ను నిర్వహించడానికి ఇంత తొందరపాటు ఎందుకు? సరైన ప్రణాళిక లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల అనవసరంగా పదకొండు మంది తమ ప్రాణాలు కోల్పోయారు' అని మదన్ లాల్ ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్నస్వామి స్టేడియంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడంతో తమ అభిమాన క్రికెటర్లను చూడటానికి లక్షల సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. కానీ స్టేడియం సామర్థ్యం కేవలం 35 వేలు. దీంతో మైదానం వెలుపల తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 11 మంది మృతి చెందగా, దాదాపు




50 మంది గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలియడంతో నిర్వాహకులు వేడుకను 20 నిమిషాలకు కుదించి, ముగించారు.
ఇది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివరణ ఇచ్చారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ విజయోత్సవం జరిగిందని తెలిపారు. బెంగళూరు జట్టు కాబట్టి తాము కార్యక్రమంలో పాల్గొన్నామని ఆయన విలేకరులతో అన్నారు.

# చిన్నస్వామి నుంచి ఈడెన్ గార్డన్ వరకు

## స్పోర్ట్స్ ఈవెంట్లలో విషాద ఘటనలు- గతంలోనూ తొక్కిసలాటలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ సంబరాల్లో తీవ్ర విషాదం నెలకొంది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, మరో 33 మంది గాయపడ్డారు. దీంతో యావత్ క్రీడా లోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఫ్రాంచైజీ మేనేజ్మెంట్ సహా, పలువురు ఆటగాళ్లు మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.
గత పదిరోజుల్లోనే ఇలాంటి సంఘటన జరగడం ఇది మూడోది. 9 రోజుల క్రితం ఇంగ్లాండ్లో ఫుట్బాల్ జట్టు లివర్పూల్ గెలుపు సంబరాలు జరుపుకుంది. ఈ సమయంలో అదుపుతప్పిన ఓ కారు అభిమానులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 109 మంది గాయపడ్డారు.
ఇక జూన్ 1న ఛాంపియన్స్ లీగ్లో నెగ్గిన ఫుట్బాల్ జట్టు ఫ్రాన్స్లో విజయోత్సవ పరేడ్ నిర్వహించింది. ఇందులో ఇద్దరు మరణించగా, 100కుపైగా గాయపడ్డారు. అయితే స్పోర్ట్స్ ఈవెంట్లలో గతంలో కూడా పలుమార్లు ఇలాంటి విషాద సంఘటనలు జరిగాయి. తొక్కిసలాట, అభిమానుల మధ్య ఘర్షణ వల్ల తదితర ఈవెంట్లలో ఎందరో మంది మృత్యువాతపడ్డారు. మరి ఆ సంఘటలపై ఓలుక్కేద్దాం!
**1964 మే 24- పెరూ :** టోక్యో ఒలింపిక్స్ క్వాలిఫయర్స్లో అర్జెంటీనా- పెరూ మధ్య పెరూలోని లిమాలో ఫుట్బాల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో పెరువియన్ ఆటగాళ్లు చివరి నిమిషాల్లో గోల్ చేశారు. అయితే రిఫరీ ఈ గోల్ను ఫౌల్గా ప్రకటించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పెరూ అభిమానులు స్టేడియంలోనే హింసాకాండ సృష్టించారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులతో సహా 320 మందికి పైగా మరణించారని అధికారులు తెలిపారు. క్రీడా ప్రపంచంలో అత్యంత దారుణమైన సంఘటనల్లో ఇది అతి పెద్దది.
**1980 ఆగస్టు 16- కోల్కతాఅ :** 1980 ఆగస్టు 16న కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో 16 మంది అభిమానులు చనిపోవడం భారత క్రీడా చరిత్రలోనే అతి పెద్ద విషాదాల్లో ఒకటి. అప్పుడు మోహన్ బగాన్- ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ మ్యాచ్ సందర్భంగా ఇరు జట్ల అభిమానుల మధ్య ఘర్షణ జరిగి 16 మంది మృతి చెందారు. వందల మంది గాయపడ్డారు.
**1969 డిశెంబర్ 17- కోల్కతాఅ :** 1969లో మళ్లీ ఈడెన్ గార్డెన్స్ స్టేడియం బయట మరో విషాద ఘటన జరిగింది. భారత్- ఆస్ట్రేలియా టెస్టు మ్యాచ్ టికెట్ల కోసం పెద్ద ఎత్తున అభిమానులు రావడం వల్ల పరిస్థితి అదుపు తప్పింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారు. వందమందికి పైగా గాయపడ్డారు.
**2022 అక్టోబర్ 1- ఇండోనేషియా :** అరెమా క్లబ్ పెర్సెబయా- సురబయా మధ్య కంజురుహాన్ స్టేడియంలో ఫుట్బాల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో పెర్సెబయా 3-2తో నెగ్గింది. దీంతో మ్యాచ్ అనంతరం అరెమా అభిమానులు మైదానంలోకి ప్రవేశించారు. వాళ్లు పెర్సెబాయా ఆటగాళ్లు, అధికారులపై బాటిళ్లు విసరడం ప్రారంభించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అభిమానులు భయాందోళనకు గురై ఎగ్జిట్ గేట్ వైపు పరిగెత్తారు. ఇది తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 135 మంది మరణించారు.
**1989 ఏప్రిల్ 15- ఇంగ్లాండ్అ:** 1989 ఏప్రిల్ 15న ఇంగ్లాండ్ ఎఫ్ఏ కప్ సెమీ-ఫైనల్ మ్యాచ్లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 97 మంది మరణించారు:
**2022 ఫిబ్రవరి 1 ఈజిప్ట్ :** 2022 ఫిబ్రవరి 1న ఈజిప్ట్ పోర్ట్ సయీద్ స్టేడియంలో అల్ మాస్ట్రీ -అల్ అహ్లీ మధ్య ఈజిప్షియన్ ప్రీమియర్ లీగ్ ఫుట్బాల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో అభిమానుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు రాళ్ళు, కత్తులు, బాటిళ్లతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో 74 మంది ప్రాణాలు కోల్పోయారు.

# 14 ఏళ్ల వైభవ్పై ట్రోలింగ్

## డ్రైవింగ్ లైసెన్స్ లేదు కానీ కారు మాత్రం వచ్చేసింది..

ఐపీఎల్ 2025 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ గురించి దాదాపు అందరికీ తెలిసిందే. ఈ సీజన్ లో 14 ఏళ్ల భారత కుర్రాడు అద్భుతమైన సెంచరీ సాధించి అందరి మన్ననలు పొందాడు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన ఆటగాళ్లలో ఇతను ముందు వరుసలో ఉంటాడు. అలాగే అత్యంత తక్కువ వయస్సుల్లో ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్లలో అందరి కంటే కూడా సూర్యవంశీ ముందంజలో ఉంటాడు. ప్రస్తుతం ఇతని గురించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అది ఏంటంటే..? కారు గెలిచినా.. వైభవ్ సూర్యవంశీ మరో నాలుగేళ్ల పాటు దానిని డ్రైవ్ చేయలేడు. ఎందుకు అంటే..? భారతదేశంలో ఆర్టీఏ రూల్స్ ప్రకారం.. డ్రైవింగ్ వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలి. ఇప్పుడు వైభవ్ నడపడానికి ఇంకా నాలుగేళ్ల పాటు వేచి ఉండాల్సిందే మరీ. ఈ విషయం పై సోషల్ మీడియాలో తెగ ట్రోలింగ్స్ చేయడం విశేషం.
అయినప్పటికీ.. అతి చిన్న వయస్సులోనే ఐపీఎల్ లో అతను ఆడిన ఆటతీరు.. సాధించిన రివార్డు అతని భవిష్యత్ పై భారీ ఆశలను పెంచుతున్నాయి. వైభవ్ కి ఇది ప్రారంభమే.. అంటూ అతని క్రికెట్ ప్రయాణంలో ముందు ముందు మరెన్నో మైలురాళ్లను దాటుతాడని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు . ముఖ్యంగా ఐపీఎల్ 2025 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఆడిన ఈ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆటకట్టుకున్నాడు. 14 ఏళ్ల వయస్సులోనే తన మొదటి ఐపీఎల్ సీజన్ లో తనదైన ముద్ర వేస్తూ.,. గుర్తింపు పొందాడు. అతను ఆడిన మ్యాచ్ ల్లో 252 పరుగులు చేసి.. స్ట్రైక్ రేట్ 206.55 తో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కి గుర్తింపు గా ఐపీఎల్ నిర్వాహకులు అతన్ని సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్ గా పేర్కొంటూ బహుమతిగా కారుని అందజేసారు.
అక్కడే ఇక అసలు ట్విస్ట్ చేసుకోవడం విశేషం. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లను ఊచకోత కోసి, ఐపీఎల్ చరిత్రలో రెండవ వేగవంతమైన



సెంచరీని నమోదు చేశాడు వైభవ్ సూర్యవంశీ. తన మూడో ఐపీఎల్ మ్యాచ్లో వైభవ్ ఈ ఘనత సాధించడం గమనార్హం. అతను కేవలం 35 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. తన ఇన్నింగ్స్లో, ఈ బ్యాటర్ 7 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ తన సెంచరీతో ఎన్నో రికార్డులను సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా, అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాట్స్మన్గా అతను నిలిచాడు. అదే సమయంలో టీ20 క్రికెట్లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. "ఐపీఎల్లో సెంచరీ సాధించడం ఒక కల లాంటిది. ఈరోజు నేను దానిని సాధించాను. నాకు భయం లేదు. నేను పెద్దగా ఆలోచించను. నా దృష్టి అంతా ఆడటం మీదే ఉంది" అంటూ చెప్పుకొచ్చాడు.

# భారత్తో తొలి టెస్ట్ కోసం ఇంగ్లండ్ జట్టు ప్రకటన

జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా టీమిండియాతో జరుగబోయే తొలి టెస్ట్ కోసం 14 మంది సభ్యుల ఇంగ్లండ్ జట్టును ఇవాళ (జూన్ 5) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్గా బెన్ స్టోక్స్ ఎంపిక కాగా.. పేసర్ జేమీ ఓవర్టన్ దాదాపు మూడేళ్ల తర్వాత టెస్ట్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఈ జట్టులో కీలక ఆటగాడు గస్ అట్కిన్సన్కు చోటు దక్కలేదు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అతను గాయపడ్డాడు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న అట్కిన్సన్కు మూడు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. దీంతో అతను తదుపరి టెస్టు ఆడేది కూడా అనుమానంగా మారింది.
అట్కిన్సన్ స్థానాన్ని ఇంగ్లండ్ సెలెక్టర్లు ఓవర్టన్తో భర్తీ చేశారు. ఓవర్టన్ 2022 జూన్లో ఇంగ్లండ్ తరఫున తన చివరి టెస్ట్ మ్యాచ్ (న్యూజిలాండ్) ఆడాడు. గాయాల కారణంగా ఇటీవల జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్కు దూరంగా ఉన్న పేసర్లు క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్ ఈ జటుటకు ఎంపికయ్యారు. తాజాగా ముగిసిన ఐపీఎల్ సీజన్లో ఆర్సీబీ తరఫున రాణించిన జేకబ్ బేతెల్ కూడా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు.
**ఇంగ్లండ్అజట్టు:** బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జేకబ్ బేతెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్కాగా, భారత క్రికెట్ జట్టు ఐదు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం జూన్ 20 నుంచి ఇంగ్లండ్లో పర్యటించనుంది. జూన్ 20, జులై 2, 10, 23, 31 తేదీల్లో ఐదు టెస్ట్ మ్యాచ్లు లీడ్స్, బర్మింగ్హామ్, లార్డ్స్, మాంచెస్టర్, కెన్నింగ్టన్ ఓవల్ వేదికలుగా




జరుగనున్నాయి. ఈ సిరీస్కు ముందు భారత్ జూన్ 13-16 మధ్యలో ఓ ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడనుంది. ఇంగ్లండ్ పర్యటనలో కోసం భారత జట్టును ఇదివరకే ఎంపిక చేశారు. ఇంగ్లండ్ పర్యటన భారత టెస్ట్ జట్టు: శుభ్మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యుఈశ్వరన్,కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల ఠాకూ ర్, జస్ప్రీత్బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

## ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 నుంచి

# పీవీ సింధు అవుట్




ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో రెండు ఒలంపిక్స్ పథకాల విజేత భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పోటీ నుంచి నిష్క్రమించింది. నేడు (మే 5) జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో థాయ్లాండ్ కు చెందిన వరల్డ్ నంబర్ 8 పోరన్ పావీ చోచువాంగ్ చేతిలో ఓటమి పాలైంది. మొత్తం 78 నిమిషాలు పాటు సాగిన ఆట.. మూడు గేమ్ల పాటు సాగిన ఈ ఉత్కంఠభరిత పోరులో సింధు 22-20, 10-21, 18-21తో ఓడిపోయింది. మూడో గేమ్లో 15-11తో ముందంజలో ఉన్న సింధు గేమ్ను గెలుస్తుందని అనిపించింది. కానీ నిర్ణయాత్మకమైన సమయంలో చేసిన వరుస తప్పిదాలతో విజయం చేజార్చుకుంది.
ఇక ఈ సంబంధించి సింధు మాట్లాడుతూ.. నిజంగా ఈ మ్యాచ్ను గెలిచివుండాల్సింది. మూడో గేమ్లో 16-13కి ముందున్నప్పుడు నన్నే విజేత అనుకున్నాను. కానీ, ఆ తర్వాత కొద్దిగా వేగంగా సాగడం వల్ల గేమ్ను కంట్రోల్ చేయడంలో కష్టపడ్డానని మ్యాచ్ అనంతరం తెలిపింది. మ్యాచ్ 18-18 సమాన స్థాయి ఉన్న సమయంలో ఎవరి గేమ్ అయినా కావచ్చు.. కానీ నేనే దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాను.. అయినా, కూడా నా ప్రదర్శన పట్ల సంతృప్తిగా ఉన్నానని తేలిపోయింది. ఈ మ్యాచ్, టోర్నమెంట్ నుండి చాలా విషయాలు నేర్చుకున్నానని, తర్వాతి టోర్నీల కోసం సిద్ధమవుతానని సింధు అన్నారు.
మొదటి గేమ్లో 10-16 తేడాతో వెనుకబడినప్పటికీ అద్భుతంగా పుంజుకుని గేమ్ను 22-20తో గెలిచిన సింధు, తదుపరి గేమ్లలో మాత్రం పూర్తిగా పేలవమైన తీరు కనబరిచింది. మూడో గేమ్లో తనదైన ఆట తీరు చూపించినప్పటికీ, చివరి దశలో ఆమె చేసిన నాలుగు తప్పుల కారణంగా ప్రత్యర్థి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి మ్యాచ్ను సొంతం చేసుకుంది

## ఆర్సీబీ నుంచి కప్పు

# రిటర్న్ తీసుకున్న బిసిసిఐ?




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు కల ఎట్టకేలకు 17ఏళ్లకు నెరవేరింది. ఫైనల్ విజయం తర్వాత టైటిల్ అందుకున్న ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ దానిని స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి అందించాడు. ఈ గౌరవానికి విరాట్ అర్హుడని చెప్పాడు. తన చిరకాల స్వప్నం నెరవేరడంతో విరాట్ ఆ ఐపీఎల్ కప్పును అపురూపంగా చూసుకున్నాడు.
ట్రోఫీని చేతిలో పట్టుకొని విరాట్ హుషారుగా స్టేడియం అంతా తిరిగాడు. ఇక ఆర్సీబీ ప్లేయర్లైతే కప్పుపై ఉన్న క్యాప్ తీసి లోపలో ఏముందో అని సరగాగా చూశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఆర్సీబీకి ఇచ్చిన కప్పు బీసీసీఐ రిటర్న్ తీసుకుందట! దీంతో అది ఒరిజినలేనా అని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అసలు ఈ టైటిల్ ఏడాదికి ఒకటి కొత్తగా తయారు చేస్తారా? అంటూ చర్చించుకుంటున్నారు. అసలు బీసీసీఐ కప్పును ఎందుకు రిటర్న్ తీసుకుందని అంటున్నారు. మరి ఈ ఐపీఎల్ టైటిల్ కథేంటంటే?
ఐపీఎల్లో ఏ ఫ్రాంచైజీ ఛాంపియన్గా నిలిచినా ట్రోఫీ ప్రజెంటేషన్ సమయంలో ఒరిజినల్ టైటిలే ఇస్తారు. విన్నింగ్ కెప్టెన్కు ఐపీఎల్ బోర్డు నిజమైన కప్పునే అందిస్తుంది. ఆ టైటిల్తోనే ఆటగాళ్లు ఫొటోలు దిగుతారు. అయితే బీసీసీఐ నిబంధనల ప్రకారం ప్రజెంటేషన్ తర్వాత ఆ ఒరిజినల్ కప్పును బోర్డు తిరిగి తీసుకుంటుంది.
అందుకు బదులుగా నిజమైన కప్పుకు ప్రతిరూపంగా ఉండే ఇంకోటి ఇస్తారు. ఆ టైటిల్నే ఫ్రాంచైజీ తీసుకెళ్తుంది. ఏ జట్టుకైనా ఇదే రూల్ వర్తిస్తుంది. ఈ క్రమంలోనే ఆర్సీబీ ప్లేయర్లకు ఫైనల్ తర్వాత స్టేడియంలో ఒరిజినల్ కప్పు అందించి, ఆ తర్వాత దాని ప్రతిరూపమైన టైటిల్ ఇచ్చారు.
కాగా, బుధవారం ఆర్సీబీ విజయోత్సవ సంబరాల్లో విషాదం నెలకొంది. చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 33 మంది గాయపడ్డాదరు. ఈ విషాద ఘటనపై ఆర్సీబీ మేనేజ్మెంట్, ప్లేయర్లు విచారం వ్యక్తం చేశారు.

# టింబర్ డిపోలో ప్రభాస్



ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేస్తున్నాడు. కానీ అభిమానుల టైం బాగా లేకపోవడంతో అవి ఏవో కారణాల వల్ల ఆలస్యం అవుతూ ఉన్నాయి. ప్రభాస్, మారుతి కాంబోలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమా మొన్న ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సి ఉన్న విషయం తెల్సిందే. కానీ సినిమా ఇప్పటి వరకు విడుదల కాలేదు. ఇటీవలే ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేశారు. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమాను పక్కన పెట్టి ఫౌజీ సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేయాలని ప్రారంభించే సమయంలో అనుకున్నారు. కానీ అది కూడా సాధ్యం అయ్యేలా లేదు. ప్రస్తుతం ప్రభాస్ రామోజీ ఫిల్మ్ సిటీలో ఫౌజీ సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన టింబర్ డిపో సెట్‌లో ప్రభాస్ భారీ యాక్షన్ సీన్స్‌లో నటిస్తున్నాడు. విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీగా ఈ సినిమాను హను రాఘవపూడి రూపొందిస్తున్నాడు. ఆయన గత చిత్రాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా సెన్సబుల్‌గా ఉంటుందని, అంతే కాకుండా మెచ్యూర్డ్ లవ్ స్టోరీని కలిగి ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెప్పుకొచ్చారు. ఆకట్టుకునే కథ, కథనంతో దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్న ఫౌజీ సినిమా షూటింగ్ దాదాపుగా సగం పూర్తి అయిందని తెలుస్తోంది. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి వర్కింగ్ టైటిల్‌గా ఫౌజీ కొనసాగుతూ వస్తుంది. అయితే ప్రధాన టైటిల్ మాత్రం ఇది కాకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. హను రాఘవపూడి సినిమాలన్నింటికి విభిన్నమైన టైటిల్‌ను పెడుతూ ఉంటాడు. కనుక ఈ సినిమాకు సైతం అదే తరహాలో విభిన్నమైన టైటిల్‌ను షూటింగ్ పూర్తి అయిన తర్వాత ఖరారు చేస్తాడేమో చూడాలి. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇన్‌స్టాగ్రామ్ స్టార్‌గా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ ఇమాన్వి నటిస్తోంది. ఆ మధ్య ఈమెను కొందరు పాకిస్తానీ అంటూ విమర్శించడంతో సినిమా విషయమై అనుమానాలు వ్యక్తం అయ్యాయి.



# అలాంటి పాత్రలు చేయకూడదు

సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే మామూలు విషయం కాదు. ఇండస్ట్రీలో చాలామంది నటులు, నటీమణులు టాలెంట్ ఉన్నా అదృష్టం లేక ఫేడ్ అవుట్ అవుతున్నారు. అందానికి అందం, టాలెంట్‌కు టాలెంట్ ఉండి కూడా ఏమాత్రం కెరీర్‌లో పెద్దగా హిట్లు లేని హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నిలిచారు. అయితే ఒకే ఒక సినిమాతో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది మీనాక్షి చౌదరి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ , మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కిన 'గుంటూరు కారం' సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. అంతకు ముందు కొన్ని సినిమాల్లో నటించినప్పటికీ పెద్దగా గుర్తింపు దక్కలేదు. గుంటూరు కారం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసిన కూడా ఈ సినిమా ఆమెకు ఫుల్ పాపులారిటీ తెచ్చి పెట్టింది. దీంతో అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. 'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది. మీనాక్షి చౌదరి తెలుగులో ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తోంది. అయితే ఓ సినిమాపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది ఈ బ్యూటీ. ఆ సినిమా చేసి తప్పు చేశానని చెప్పి షాకిచ్చింది ఈ అమ్మడు.ఆ సినిమా మరేదో కాదు తమిళ స్టార్ హీరో విజయ్‌తో నటించిన 'గోట్'.ఈ సినిమా ఫలితంపై మీనాక్షి చౌదరి తన అసంతృప్తి వ్యక్తం చేశారు. బాక్సాఫీస్ వద్ద 'గోట్' మూవీ నెగిటివ్ టాక్ సొంతం చేసుకుంది. విజయ్ కెరీర్‌లోనే ఈ సినిమా అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది.పైగా ఆ సమయంలో ఈ సినిమాపై దారుణమైన ట్రోల్స్ నడిచాయి. మహేష్ బాబు సినిమాలో పెద్దగా ప్రాధాన్యత లేని పాత్రలో నటించి తప్పు చేసిన మీనాక్షి చౌదరి , ఇలా విజయ్ సినిమాలో సైతం ఇలాంటి పాత్రే పోషించి తప్పు చేసిందనే అభిప్రాయం వ్యక్తం అయింది. ఈ తమిళ స్టార్ హీరో కూడా మీనాక్షి చౌదరికి హిట్ ఇవ్వలేక పోయారనే అభిప్రాయం వ్యక్తం అయింది. తాజాగా మీనాక్షి చౌదరి సైతం ఈ సినిమా చేసి తప్పు చేశానని చెప్పడం సంచలనంగా మారింది. ఇలా ఇద్దరి స్టార్ హీరోలతో నటించినా మీనాక్షి చౌదరికి హిట్ దక్కలేదు. ప్రస్తుతం మీనాక్షి చౌదరి చిరంజీవి సినిమాలో నటిస్తోంది. చిరంజీవి ప్రస్తుతం వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో మీనాక్షి దేవకన్యలా కనిపించనుందని సమాచారం.

# వాయిదాల సమ్మర్






టాలీవుడ్‌లో రిలీజ్ డేట్ల సమస్య బాగా పెరిగిపోయింది. తెలుగు సినిమా స్థాయి విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రతీ విషయంలో జాగ్రత్త పడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో మేకింగ్ కు చాలా టైమ్ పడుతుంది. ఫలితంగా సినిమా అనుకున్న టైమ్‌కు రిలీజ్ చేయలేకపోతున్నారు. ఆల్రెడీ లాక్ చేసుకున్న డేట్‌కు ఆ సినిమాలు రాకపోవడంతో మంచి డేట్‌ను మిస్ అవడంతో పాటూ ఆ సీజన్‌ను డ్రై సీజన్‌గా మార్చేస్తున్నారు. గత మూడేళ్లుగా టాలీవుడ్ సమ్మర్‌ను ఏ సినిమా వాడుకోలేకపోతుంది. 2025 సమ్మర్‌ను కూడా టాలీవుడ్ వేస్ట్ చేసుకుంది. ఈ ఇయర్ సమ్మర్ లో శ్రీవిష్ణు సింగిల్ తప్ప మిగిలిన ఏ సినిమా పెద్దగా ఆడియన్స్‌ను ఎట్రాక్ట్ చేయలేకపోయింది. సమ్మర్ రిలీజ్ కోసం ఎన్నో మీడియం బడ్జెట్ సినిమాలు ప్లాన్ చేసుకున్నప్పటికీ రేసులో పెద్ద సినిమాలు ఉండటంతో పోటీ ఎందుకని సైలెంటయ్యారు. కానీ ప్లాన్ చేసుకున్న పెద్ద సినిమాలు వాయిదా పడ్డాయి. సమ్మర్ లో రిలీజ్ చేయాలనుకుని చేయలేకపోయిన మూడు పెద్ద సినిమాల్లో మొదటిగా చిరంజీవి విశ్వంభర ఉంటుంది. వాస్తవానికి ఈ సోషియో ఫాంటసీ సినిమా 2025 సంక్రాంతికే రిలీజవాల్సింది కానీ గేమ్ ఛేంజర్ అప్పటికే లేటవడంతో ఆ సినిమా సంక్రాంతికి వస్తుందని విశ్వంభరను వాయిదా వేసి మే 9న రిలీజ్ చేస్తామన్నారు. దీంతో మే 9న రిలీజవాల్సిన చాలా సినిమాలు వాయిదా పడ్డాయి. కానీ వీఎఫ్ఎక్స్ కారణంగా విశ్వంభర మే 9న కూడా రిలీజ్ కాలేదు. విశ్వంభర సినిమా మే 9న రావడం లేదని తెలిసి, ఆ డేట్ లో ఎంతో కాలంగా ప్రొ డక్షన్‌లో ఉన్న పవన్ కళ్యాణ్ సినిమా హరి హర వీరమ ల్లును రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ పవన్ కళ్యాణ్ పోర్షన్ షూటింగ్ పెండింగ్ లో ఉండటం వల్ల మే 9న వీరమల్లు రాలేదు. రీసెంట్ గానే పవన్ ఈ సినిమా షూటింగ్‌ను పూర్తి చేయగా, వీరమల్లు జులైలో రిలీజ్ కానుంది. మే 9న వీరమల్లు రిలీజవు తుందనే కారణంతో కూడా చాలా సిని మాలు తమ సినిమా రిలీజులను వాయిదా వేసుకున్నారు. ఈ రెండిం టితో పాటూ విజయ్ దేవరకొండ- గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న కింగ్‌డమ్ సినిమా కూడా మే 31న రిలీజ్ కావాల్సి ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ఆలస్యం అవడంతో కింగ్‌డమ్ సినిమా కూడా వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమా జులై 4న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. దీంతో కింగ్‌డమ్ కూడా సమ్మర్ లో రిలీజవలేదు.






# 2026 సంక్రాంతికి రవితేజ, కిషోర్ తిరుమల కొత్త చిత్రం

ఎలక్ట్రిక్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎఫర్ట్ లెస్ యాక్టింగ్, అద్భుతమైన కామిక్ టైమింగ్ తో అలరించే మాస్ మహారాజా రవితేజ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ల మాస్టర్, దర్శకుడు కిషోర్ తిరుమలతో కలిసి రవితేజ76 ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. క్యాలిటీ, హై ఎంటర్‌టైన్మెంట్ వాల్యూస్ తో సినిమాలని అందించడంలో పాపులరైన ప్రతిష్టాత్మక ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం ముహూర్తపు వేడుకతో ఘనంగా ప్రారంభమైంది. దర్శకుడు కిషోర్ తిరుమల, రవితేజ సిగ్నేచర్ స్టయిల్, కామెడీతో కూడిన కంప్లీట్ ఫ్యామిలీ



ఎంటర్ టైనర్ ని రాశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ కథలో రవితేజ తనదైన ఎనర్జీతో అలరించనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ వెరీ స్టైలిష్ అవతార్‌లో, డిజైనర్ సూట్ ధరించి కనిపిస్తున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ సీటులో హాయిగా కూర్చున్న అతను, ముందు సీటుపై ఒక కాలు క్యాజువల్‌గా ఆనించి, ఒక చేతిలో వైన్ బాటిల్, మరో చేతిలో పుస్తకంతో కనిపించడం అదిరిపోయింది. ఇది ఇప్పటివరకు రవితేజ మోస్ట్ స్టైలిష్ లుక్‌ను సూచిస్తుంది. అతను పట్టుకున్న పుస్తకంలో "సీ ఇట్ %డ% సే ఇట్" స్పానిష్‌లో ఉంది, ఇది అతని పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ధమాకా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించిన తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి రవితేజతో మళ్ళీ వర్క్ చేస్తున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నభా ఎమోషనల్ పోస్ట్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్టును కౌగిలించుకున్న ఫోటోను షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ చేసింది హీరోయిన్ నభా నటేష్. ఆమె ఇన్ స్టా గ్రామ్ ద్వారా చేసిన ఈ పోస్ట్ నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పోస్ట్ తో నేచర్ గురించి నభా బ్యూటిఫుల్ మెసేజ్ ఇచ్చిందంటూ నెటిజన్స్ కామెంట్స్ రాస్తున్నారు. తన సోషల్ మీడియా పోస్ట్ లో నభా స్పందిస్తూ – ఈ రోజు ఒక చెట్టును కౌగిలించుకున్నాను...ఆ చెట్టు కూడా నన్ను తిరిగి కౌగిలించుకుందనే భావన కలిగింది. ఎంతో అందమైన ఈ ప్రపంచాన్ని చూసేందుకు వచ్చిన అతిథులం మనం. ఇక్కడ ప్రకృతి మనకెన్నో గొప్ప అనుభవాలు ఇస్తోంది. ఈ ప్రకృతిని, పర్యావరణాన్ని అనుభూతి చెందడం మాత్రమే మనకున్న హక్కు. ఈ సంతోషాలు ఇచ్చిన నేచర్ కి రుణపడి ఉంటాను. అని పేర్కొంది. ప్రస్తుతం పలు ఇంట్రెస్టింగ్ మూవీస్ లో నటిస్తోంది నభా నటేష్. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభుతో పాటు మరో ప్రెస్టీజియస్ మూవీ నాగాభరణంలో నటిస్తోంది. ఈ రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలుగా రూపొందుతున్నాయి.

# 'లక్ష్మీ నరసింహా' రీరిలీజ్ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది-నిర్మాత బెల్లంకొండ సురేష్



గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ 'లక్ష్మీ నరసింహా' మరోసారి థియేటర్స్ లో అలరించడానికి సిద్ధమైయింది. జయంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ నిర్మించిన ఈ చిత్రం 2004లో విడుదలైన ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రాన్ని 4కె వెర్షన్‌లో జూన్ 8న థియేటర్స్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రీ రిలీజ్ చేస్తున్నారు. రీరిలీజ్ వెర్షన్ లో కొత్త పాట యాడ్ చేశారు. 'మందేసినోడు' అంటూ సాగే పాటని భీమ్స్ సిసిరోలియో అన్‌స్టాపబుల్ వైబ్ తో కంపోజ్ చేశారు. స్వరాగ్ కీర్తన్ హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ కి ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ మాస్ ని కట్టిపడేసే లిరిక్స్ అందించారు. రీరిలీజ్ ప్రెస్ మీట్ లో ఈ సాంగ్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ.. ఈ సినిమా రీరిలీజ్ ని లైఫ్ లో మర్చిపోలేను. 21 ఏళ్ల తర్వాత 'లక్ష్మీ నరసింహా' సినిమాని రీరిలీజ్ చేస్తున్నానంటే నందమూరి అభిమానులకు ఏదో ఒక స్పెషల్, సర్ప్రైజ్ ఇవ్వాలి. ఎలాంటి సర్ ప్రైజ్ అని ఆలోచన వచ్చినప్పుడు.. ఈ సినిమా కోసం రెండు సాంగ్స్ చేశాం. ఒక సాంగ్ ని షూట్ చేసాంగాని సినిమాలో లేదు. ఆ సాంగ్ ని ఎలాగైనా రి రిలీజ్ లో యాడ్ చేయాలి అని ఆలోచన వచ్చింది. ప్రసాద్ ల్యాబ్స్ లో నెగిటివ్ దొరికింది. కానీ సౌండ్ దొరకలేదు సౌండ్ లేదు. ఓన్లీ పిక్చర్ ఉంది. పిక్చర్ ప్రింట్ చేసి ఫస్ట్ చంద్రబోస్ గారికి, తర్వాత డైరెక్టర్ గారికి, బీమ్స్ కి పంపించాను. వాయిస్, లిరిక్ రాసి రికార్డు చేయాలని చెప్పాను. బోస్ గారు ఇది ఎలా పాజిబుల్ అన్నారు. చేస్తేనే పాజిబుల్ అవుతుందని చెప్పాను. ఒకసారి ప్రయత్నించమని చెప్పాను. అయితే ఈ ప్రయత్నాన్ని అద్భుతంగా చేశారు. ఈ పాటని డిస్ట్రిబ్యూటర్స్ కి వినిపిస్తే పాట అద్భుతంగా ఉంది కొత్త సినిమాల్లో పెట్టండి బ్లాక్ బస్టర్ అవుతుంది అని చెప్పారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నందమూరి అభిమానులు ఈ సినిమాని ఈ సినిమాని మళ్లీ మళ్లీ పెద్ద హిట్ చేయాలని కోరుతున్నాను. బాలయ్య బాబు బర్త్ డే కి వస్తుంది. ఇందులో కొత్త సాంగ్ ఉంది. 4కె లో చాలా కష్టపడి మౌనిక రెడ్డి, అభిలాష్ రెడ్డి, వంశీ ఈ సినిమాని రెడీ చేశారు. నేనప్పుడు తీసిన దాని కంటే ఇప్పుడు స్క్రీన్ మీద బ్రహ్మాండంగా కనిపిస్తుంది. జయంతి అప్పుడు ఇప్పుడు ఒకేలా వున్నారు. మంచి కథ ఉంటే మళ్లీ సినిమా చేద్దామని చెప్పాను. రీ రిలీజ్ కు ఇంత అద్భుతమైన సాంగ్ ఇచ్చిన భీమ్స్ కి, చంద్రబోస్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044